నిరాశపరిచిన బ్యాటర్లు

- న్యూజిలాండ్ చేతిలో టీమిండియా అమ్మాయిల ఓటమి ...10లో
- సోఫీ డివైన్ అర్ధసెంచరీ

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 65 | విజయవాడ, శనివారం 5 అక్టోబర్ 2024 | 10 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 5 October 2024 | Rs

2

తిరుమలలో సాలకట్ల బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం చంద్రబాబు

లడ్డూపై స్వతంత్ర సిట్

ఐదుగురితో ఏర్పాటుకు సుప్రీం ఆదేశం

కోర్టును రాజకీయ యుద్ధ భూమిగా వాడుకోవడానికి అనుమతించబోమని వ్యాఖ్య

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వినియోగించారన్న ఆరోపణలపై ఐదుగురు సభ్యులతో స్వతంత్ర ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటుకు అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈ సిట్‌లో సిబిఐ నుంచి ఇద్దరు, ఏపి ప్రభుత్వం తరపున ఇద్దరు పోలీసు అధికారులు, ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్‌ఎస్‌ఎస్‌ఎఐ) నుంచి ఒకరు ఉండాలని సూచించింది. అలాగే సిబిఐ డైరెక్టర్‌కు పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ రద్దు అవుతుంది. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వినియోగించారన్న ముఖ్యమంత్రి ఆరోపణలపై దాఖలైన పిటిషన్లను శుక్రవారం సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ కెవి విశ్వనాథన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. ఈ అంశం రాజకీయ డ్రామాగా మారకూడదని, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది ప్రజల మనోభావాలకు సంబంధించినదని ధర్మాసనం పేర్కొంది.

తొలుత కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ "తిరుమల లడ్డూ వ్యవహారం మొత్తాన్ని పరిశీలించాను. ఆరోపణలలో ఏదైనా నిజం ఉంటే అది ఆమోదయోగ్యం కాదు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని సిట్ సభ్యులపై ఎలాంటి సందేహాలు లేవు. కావాలంటే కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి ఒకరిని సిట్‌లో చేర్చవచ్చు. తిరుమల శ్రీవారికి దేశవ్యాప్తంగా భక్తులున్నారు. సీనియర్ కేంద్ర అధికారి పర్యవేక్షణ ఉంటే మరింత విశ్వాసం పెరుగుతుంది. స్వతంత్ర దర్యాప్తు ఉంటేనే.. రాజకీయ జోక్యం ఉండదు" అని తుషార్ మెహతా అన్నారు.

పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ గురువారం కూడా మరొక ప్రకటన చేశారని, స్వతంత్ర దర్యాప్తు చేయాల్సిందేనని అన్నారు. "ముఖ్యమంత్రి బహిరంగ వ్యాఖ్యలు చేసిన తరువాత సిట్ వేశారు. దాని ప్రభావం సిట్‌పై ఉంటుంది. ఆయన వ్యాఖ్యలు చాలా ప్రభావం అవుతాయి. ఆయన వ్యాఖ్యలు చేయకుండా సిట్ వేస్తే, అది వేరే విషయం" అని అన్నారు.

రాష్ట్రప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిస్తూ సెప్టెంబరులో ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకున్న నేపథ్యంలో సిఎం మాట్లాడారని, ఈ కేసుకు సంబంధించిన నివేదిక జులైలో వచ్చిందని, రెండింటికి సంబంధం లేదని అన్నారు. టిటిడి తరపు సీనియర్ మిగతా 5లో

సుప్రీం తీర్పు పట్ల సిపిఎం హర్షం

టిటిడి లడ్డూలో కల్తీపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన 'సిట్'ను విస్తరించి ఉన్నతస్థాయి విచారణ కమిటీని సుప్రీంకోర్టు నియమించడం పట్ల సిపిఎం రాష్ట్ర కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. సిబిఐ అజమాయిషీలో కాకుండా సిట్ విచారణ నిష్పక్షపాతంగా జరిగేందుకు నేరుగా సుప్రీంకోర్టు పర్యవేక్షించాలని కోరారు. విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ న్యాయవాది కేంద్రం జోక్యాన్ని కోరడాన్ని బట్టి టిటిడిని తన పరిధిలోకి తీసుకొని పెత్తనం చేయాలనుకుంటున్నట్లు స్పష్టమవుతోందని తెలిపారు. టిటిడిని హైజాక్ చేయాలనుకునే బిజెపి, కేంద్రప్రభుత్వ కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలని, లడ్డూలో అవినీతిని బయటపెట్టేందుకు సిట్ విచారణలో ఎవరూ జోక్యం చేసుకోకుండా స్వతంత్రంగా పనిచేసే విధంగా కోర్టు చూడాలని కోరారు. గత వారం ఇదే కేసులో సుప్రీం బెంచ్ చేసిన వ్యాఖ్యలు పాలక కూటమికి ఎదురుదెబ్బని పేర్కొన్నారు. మతాన్ని రాజకీయాల్లోకి లాగడాన్ని సుప్రీంకోర్టు గట్టిగా వ్యతిరేకించిందని, ఇప్పటికైనా రాజకీయ పార్టీలు విచారణ పూర్తయ్యేంత వరకు సంయమనం పాటించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టి పనిచేయాలని సిపిఎం కోరింది.

తీర్పును స్వాగతిస్తున్నాం

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తిరుపతి లడ్డు కల్తీ వ్యవహారంలో విచారణ చేసేందుకు సిబిఐ, ఎపి పోలీస్, ఎఫ్‌ఎస్‌ఎస్‌ఎఐలతో కలిపి సిట్ ఏర్పాటు చేస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను స్వాగతిస్తున్నట్లు టిడిపి అధినేత, సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ట్వీట్ చేశారు.



దంతెవాడలోని అంబుజ్ మాడ్‌లో భారీ ఎన్‌కౌంటర్

28మంది మావోయిస్టులు కాల్చివేత

దంతెవాడ : వరుస 'ఎన్‌కౌంటర్ల'తో రక్తమోడుతున్న ఛత్తీస్‌గఢ్‌లో తాజాగా మరో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. శుక్రవారం దంతెవాడ, నారాయణ్‌పూర్ అంతర్ జిల్లా సరిహద్దుల్లోని అంబుజ్‌మాడ్‌లో చోటుచేసుకున్న ఈ ఎన్‌కౌంటర్‌లో 28 మంది మావోయిస్టులను కాల్చిపారేశారు. ఏప్రిల్ 16న కేంకర్ జిల్లాలో 29 మంది మావోయిస్టులు మరణించిన ఎన్‌కౌంటర్ తర్వాత భద్రతా దళాలు సాగించిన రెండవ అతి పెద్ద ఎన్‌కౌంటర్ ఇది. అంబుజ్‌మాడ్ ఎన్‌కౌంటర్ రాత్రి పొద్దుపోయేవరకు కొనసాగినట్లు బస్తర్ పోలీసులు తెలిపారు. ఇప్పటివరకు 28 మంది మావోయిస్టుల మృత దేహాలను స్వాధీనం చేసుకున్నట్లు భద్రతా దళాలు తెలిపాయి. మావోయిస్టుల కదలికలపై పక్కా సమాచారం అందడంతో దంతెవాడ, నారాయణ్‌పూర్ పోలీసులు, భద్రతా దళాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టాయి. ఎన్‌కౌంటర్‌లో భద్రతా సిబ్బంది అంతా క్షేమంగానే వున్నారని దంతెవాడ ఎస్‌పి గౌరవ్ రాయ్ తెలిపారు.

తాజా సంఘటనలో నక్సల్స్ నుండి ఆటోమేటిక్ ఆయుధాలను, విప్లవ సాహిత్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. తుల్‌తులి, నెందరూర్ గ్రామాల మధ్య గల అడవుల్లో శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఎన్‌కౌంటర్ మొదలైందని ఆయన తెలిపారు.. జిల్లా రిజర్వ్ గార్డ్ (డిఆర్‌జి), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టిఎఫ్)కి చెందిన సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారని గౌరవ్ రాయ్ తెలిపారు. మహారాష్ట్ర, చత్తీస్ గఢ్ సరిహద్దుల్లో 6,000 చ. కి. మీ మేర విస్తరించి ఉన్న దట్టమైన ఈ అటవీ ప్రాంతం మావోయిస్టుల కార్యకలాపాలకు కేంద్రంగా ఉంది.

2026 మార్చి కల్లా దేశంలో నక్సలిజాన్ని తుడిచేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా హుంకరించారు. గత నెల 3న దంతెవాడ-బీజాపూర్ సరిహద్దు పొడవునా గల అడవుల్లో చోటు చేసుకున్న ఎన్‌కౌంటర్‌లో 9మంది నక్సల్స్ మరణించారు. ఆగస్టు 29న నారాయణ్ పూర్‌లోని దట్టమైన అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మహిళా నక్సల్స్ మరణించారు. అప్పుడు కూడా పెద్ద మొత్తంలో ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఏప్రిల్ 16నాటి ఎన్‌కౌంటర్‌లో 29మంది మావోయిస్టులు మృతి చెందారు. దీంతో ఈ ఏడాది ఇప్పటివరకు 187మంది మావోయిస్టులను భద్రతా బలగాలు కాల్చిచంపాయి. వీటిలో చాలా వరకు బూటకపు ఎన్‌కౌంటర్లేనని హక్కుల కార్యకర్తలు చెబుతున్నారు.

వారం రోజుల్లో రూ.16 లక్షల కోట్లు ఫట్

- దేశంలో మార్కెట్లను వెంటాడిన యుద్ధ భయాలు

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లలో వరుసగా రెండోరోజూ యుద్ధ భయాలు కొనసాగాయి. చమురు ధరలు ఒక్కసారిగా పెరగడం, విదేశీ మదుపర్లు తమ ఈక్విటీలను వెనక్కి తీసుకోవడం తదితర పరిణామాలు వారాంతంలోనూ మార్కెట్లను ఉక్కిరిబిక్కిరి చేశాయి. శుక్రవారం ఉదయం ఓ దశలో మార్కెట్లు పుంజుకున్న ప్పటికీ.. మధ్యాహ్నం తర్వాత మళ్లీ అమ్మకాలు వెల్లువెత్తాయి. దీంతో తుదకు బిఎస్ఇ సెన్సెక్స్ 809 పాయింట్లు లేదా 0.98 శాతం పతనమై 81,688కు పడిపోయింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 200 పాయింట్లు లేదా 0.79 శాతం నష్టంతో 25,050 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ దాదాపు 800 పాయింట్ల లాభపడి 83,368 గరిష్టాన్ని తాకగా... మధ్యాహ్నం తర్వాత 81,533 కనిష్టాన్ని తాకింది. వరుసగా ఐదో సెషన్‌లోనూ మార్కెట్లు నష్టాలు చవి చూశాయి. వారాంతం సెషన్‌లో మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, ఏషియన్ పెయింట్స్, నెస్లే ఇండియా, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు అధికంగా నష్టపోయాయి. ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్, టిసిఎస్ లాభపడ్డాయి. సెన్సెక్స్‌లో 2384 స్టాక్స్ క్షీణించగా, 1564 సూచీలు లాభపడగా, 106 షేర్లు యథాతథంగా ఉన్నాయి.

నిఫ్టీ 4.3 శాతం పతనం

ఈ వారంలో ఏ ఒక్క రోజూ సానుకూలత లేకపోవడంతో సెన్సెక్స్ 3,883 పాయింట్లు లేదా 4.5 శాతం క్షీణించగా.. ఎన్ఎస్ఇ 1,128 పాయింట్లు లేదా 4.3 శాతం పతనమయ్యింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్ 7.31 శాతం పతనమై రూ.2,771.50 వద్ద నమోదైంది. సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 4 మధ్య బిఎస్ఇ మార్కెట్ కాపిటలైజేషన్ రూ.16.67 లక్షల కోట్లు హరించుకు పోయి. రూ.461.26 లక్షల కోట్లకు పరిమితమైంది. గత మూడు సెషన్లలో విదేశీ సంస్థాగత మదుపర్లు రూ.3.65 బిలియన్ డాలర్ల (రూ.30వేల కోట్లు పైగా) నిధులను తరలించుకుపోయారు. ఎఫ్ఐఐలు చైనా వైపు మొగ్గు చూపుతున్నాయి.

ఉభయ గోదావరి జిల్లాల పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గోపీమూర్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొర్రా గోపీమూర్తి పోటీ చేయనున్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం గుంటూరులో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కెఎస్ లక్ష్మణరావు, ఐ వెంకటేశ్వరరావు బలపరచగా, సమావేశం గోపీమూర్తిని నిర్ణయించింది. పశ్చిమ గోదావరి జిల్లాలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న గోపీమూర్తి ప్రస్తుతం యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బాధ్యతల్లో ఉన్నారు.

విద్వేష వ్యాఖ్యలతో రాష్ట్రాన్ని రావణకాష్టం చేయొద్దు

- సిపిఎం రాష్ట్ర కమిటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ గురువారం తిరుపతిలో వారాహి డిక్లరేషన్ పేరిట జరిగిన సభలో మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా మాట్లాడటాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. ఒక రాజ్యాంగబద్ధ బాధ్యతల్లో ఉంటూ ఒక మతతత్వ ప్రతినిధిలా ఇతర మతాలను తూలనాడే విధంగా వ్యాఖ్యానించడం రాజ్యాంగ విరుద్ధమని తెలిపారు. లౌకికతత్వాన్ని గౌరవించాల్సింది పోయి 'సూడో సెక్యులరిజం' అంటూ చులకనగా మాట్లాడడం మంత్రిగా చేసిన ప్రమాణాన్ని ఉల్లంఘించడమే అవుతుందని తెలిపారు. న్యాయస్థానాలకు ఉద్దేశాలు ఆపాదించి, వ్యాఖ్యలు చేయడం న్యాయ వ్యవస్థను అగౌరవపర్చడమేనని పేర్కొన్నారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆయన రాజ్యాంగ పీఠికలో ప్రముఖమైన సెక్యులరిజాన్ని విమర్శించడం రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుందని విమర్శించారు. మత సామరస్యాన్ని కోరుకునే వారిని, మతోన్మాదాన్ని వ్యతిరేకించే వారిని సూడో సెక్యులరిస్టులు అంటూ లౌకికవాదాన్ని హేళన చేయడం బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ సంఘపరివార్ ఉచ్చులో పడి రాష్ట్రానికి హాని చేయడమే అవుతుందని తెలిపారు. సనాతన ధర్మాన్ని రక్షించడం కోసం దేశవ్యాపితంగా చట్టాన్ని తేవాలని పవన్‌కల్యాణ్ డిమాండ్ చేయడం ఈ దేశ సెక్యులర్ రాజ్యాంగ వ్యవస్థను ధ్వంసం చేయడమేనని పేర్కొన్నారు. సనాతన ధర్మమంటే నిర్వచనం ఏమిటో అది ఏ పురాణాల్లో వుందో వారు చెప్పాలని, నిచ్చెనమెట్ల కులవ్యవస్థ, అంటరానితనం, లింగ వివక్ష వంటి జాడ్యాలతో కూడి ఉన్న వ్యవస్థేనా సనాతన ధర్మమంటే? ఇదే అయితే ఈ దేశ రాజ్యాంగం, అత్యధికమంది ప్రజలు సమానత్వ ధర్మాన్ని కోరుకుంటున్నారని ఆయన గుర్తించాలని తెలిపారు. న్యాయ వ్యవస్థను సైతం తూలనాడుతూ, దానికి ఉద్దేశాలు ఆపాదించడం పవన్‌కల్యాణ్ గౌరవాన్నే తగ్గిస్తుందని సూచించారు. దేశంలో మత విద్వేష ధోరణులు పెరిగి సమైక్యత, సమగ్రతలకు ముప్పు కలుగుతున్న నేపథ్యంలో ప్రశాంతంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో ఇలాంటి విద్వేష వ్యాఖ్యలు రాష్ట్రానికి చేటు చేస్తాయని, బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాల్సిందిపోయి రెచ్చగొట్టేలా మాటాడడం ప్రమాదకరమని పేర్కొన్నారు. ఈ ధోరణులను నిరసించాలని, మత సామరస్యాన్ని, లౌకికతత్వాన్ని కాపాడేందుకు రాష్ట్రంలో వామపక్ష ప్రజాతంత్ర, లౌకిక శక్తులు, మేధావులు, యువత, మహిళలు, వివిధ సామాజిక శక్తులు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

చంద్రబాబుకు దైవాగ్రహం తప్పదు

- వైసిపి అధ్యక్షులు జగన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తిరుమల లడ్డూ వివాదంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశం ముఖ్యమంత్రి చంద్రబాబుకు చెంపపెట్టని వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజకీయ దుర్బుద్ధితో మత విశ్వాసాలను చంద్రబాబు రెచ్చగొట్టారని తెలిపారు. వాటన్నిటినీ పూర్తిగా అర్థం చేసుకున్న సుప్రీంకోర్టు పొలిటికల్ డ్రామా చేయొద్దంటూ చంద్రబాబుకు అక్షింతలు వేసిందని, రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్‌ను రద్దు చేసి సిబిఐ నేతృత్వంలో విచారణ కమిటీని ఏర్పాటు చేసిందని తెలిపారు. కల్తీ నెయ్యి వాడలేదని టిటిడి ఇఒ స్వయంగా చెప్పారని, అయినా ముఖ్యమంత్రి స్థాయిలో చంద్రబాబు పదేపదే అబద్ధాలు చెబుతున్నారని, ఆయనకు దైవాగ్రహం తప్పదని హెచ్చరించారు. డిప్యూటీ సిఎంకు అసలు సనాతన ధర్మం అంటే ఏమిటో తెలియదని అన్నారు. ఉద్దేశపూర్వకంగానే వెంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదం, విశిష్టతను తగ్గించారని విమర్శించారు. టిటిడి ఇఒగా చంద్రబాబు నియమించిన వ్యక్తే ఆయన ప్రకటనకు విరుద్ధమైన ప్రకటన చేశారని అన్నారు. అయినా ఆయనలో పశ్చాత్తాపం కనిపించడం లేదని, టిడిపి సోషల్ మీడియాలో ఉద్దేశపూర్వకంగా సుప్రీంకోర్టు తీర్పును కూడా వక్రీకరించి పోస్టులు పెట్టారని అన్నారు. జులై ఆరో తేదీన, 12వ తేదీన వచ్చిన నెయ్యి ట్యాంకర్ల నాణ్యత చూసిన తరువాత వాటిని వెనక్కు పంపించారని అన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో నాణ్యత లేని 18 ట్యాంకర్ల నెయ్యిని వెనక్కు పంపించామని, గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 14 ట్యాంకర్లను వెనక్కు పంపించారని తెలిపారు. నెయ్యి, ఇతర సరుకుల నాణ్యతను పరిశీలించేందుకు టిటిడిలో పక్కా వ్యవస్థ ఉందని పేర్కొన్నారు. ప్రతి ట్యాంకరు ఎన్ఎబిఎల్ సర్టిఫికెట్ తీసుకుని రావాలని, అది తీసుకొచ్చినా మూడు శాంపిళ్లు పరిశీలించి నాణ్యంగా ఉంటేనే లోపలకు అనుమతిస్తారని చెప్పారు. 6, 12 తేదీల్లో వచ్చిన ట్యాంకర్ల నాణ్యత సరిగ్గా లేకపోవడంతో వాటిని వెనక్కు పంపి శాంపిళ్లను ఎన్‌డిడిబికి పంపించారని పేర్కొన్నారు. జులై 23న రిపోర్టు వచ్చిందని వివరించారు. 100 రోజుల పాలనలో చంద్రబాబు అన్ని రంగాల్లో విఫలమయ్యారని, వాటి నుండి బయటపడేందుకు లడ్డూ అంశాన్ని ముందుకు తెచ్చారని అన్నారు. కల్తీ నెయ్యి వాడలేదని ఇఒ చెబితే, వాడామని చంద్రబాబు చెప్పారని, ఇంతకంటే అబద్ధం మరొకటి ఉండదని జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సెప్టెంబరు 18న సిఎం ప్రకటన చేస్తే 25న ఎఫ్ఐఆర్ కట్టారని, 26న సిట్ ఏర్పాటు చేశారని, ఈ అంశాలన్నిటినీ కోర్టు పరిగణనలోకి తీసుకుందని తెలిపారు.

'ఉచిత ఇసుక' ఇవ్వాల్సిందే

- రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణరంగ కార్మికుల ఆందోళనలు
- ప్రభుత్వం స్పందించకపోతే ఇసుక సత్యాగ్రహం
- విజయవాడ ధర్నాలో వి.శ్రీనివాసరావు 3లో..

శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో దుర్గమ్మ

- రెండో రోజు భారీగా తరలివచ్చిన యాత్రికులు 3లో..

రాష్ట్రంలో రూ.55 వేలకోట్లతో రైల్వే పనులు

- దక్షిణ మధ్య రైల్వే మేనేజరు అరుణ్‌కుమార్ జైన్ 6లో..

అదనపు వనరుల కోసం అన్వేషించండి

ఆదాయ వనరుల శాఖలపై సమీక్షలో ముఖ్యమంత్రి

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి-అమరావతి

ఆదాయ వనరుల కోసం అన్వేషించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. వాణిజ్య పన్నుల శాఖ, అటవీ, రెవెన్యూ, రవాణా, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, గనులు వంటి ఆదాయ వనరుల శాఖల అధికారులతో ఆయన శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు వస్తున్న ఆదాయం, ఇంకా అవసరమైన ఆదాయంపై అడిగి తెలుసుకున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఆదాయంపై అంచనా, వచ్చిన ఆదాయాన్ని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇదే సమయంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన ఆదాయం, చేసిన వ్యయంపైనా ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంచనాలకన్నా ఆదాయంలో పెరుగుదల పెద్దగా లేదని అధికారులు వివరించినట్లు తెలిసింది. కొత్త ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లో పెరిగిన వ్యయాన్ని కూడా వారు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. వస్తున్న ఆదాయం ఖర్చులకు సరిపడినంతగా లేదన్న అభిప్రాయం ఈ సమావేశంలో వ్యక్తమైనట్లు తెలిసింది. అందుకే ఇతర ఆదాయ వనరులపైనా దృష్టి సారించాలని ముఖ్యమంత్రి సూచించారు.

డిఆర్ఐ సిఫార్సులపైనా చర్చ

రెవెన్యూ ఇంటలిజెన్స్ డైరెక్టర్ ఇటీవల ఇచ్చిన నివేదికపైనా చర్చ జరిగినట్లు తెలిసింది. ఏయే మార్గాల్లో ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చునన్న కోణంలో డిఆర్ఐ కొద్ది రోజుల క్రితమే నివేదిక ఇచ్చిన సంగతి తెలిసిందే. సబ్సిడీలు, జిఎస్‌టి, పారిశ్రామిక ప్రోత్సాహకాలు వంటి అనేక అంశాలపై డిఆర్ఐ ఇచ్చిన సూచనలపైనా ఈ భేటీలో చర్చించారు. ఇదే సమయంలో అదనపు వనరులపైనా దృష్టి సారించాలని నిర్ణయించినట్లు తెలిసింది.

పెరిగిన ఖర్చులపైనా ఆరా

కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత పెరిగిన వ్యయంపైనా ఈ సమావేశంలో ఆరా తీసినట్లు తెలిసింది. గత ప్రభుత్వం కన్నా ఎక్కువ పథకాలు ప్రకటించిన నేపథ్యంలో కొన్ని రంగాల్లో వ్యయం పెరిగిన విషయాన్ని అధికారులు చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. సామాజిక పింఛన్లు, వరద నష్టంపై ఎక్కువ ఖర్చు జరిగినట్లు పేర్కొన్నట్లు తెలిసింది. ఈ భేటీలో ఆర్థికశాఖతోపాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

తిరుమలలో సాలకట్ల బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి

ప్రజాశక్తి- తిరుమల

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవేంకటేశ్వరస్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ముందుగా ఆయన బేడి ఆంజనేయస్వామివారి ఆలయం వద్దకు వచ్చారు. అక్కడి నుంచి మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా శ్రీవారి ఆలయం వద్దకు చేరుకున్నారు. టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ సిహెచ్ వెంకట చౌదరి ఆయనకు స్వాగతం పలికారు. ఆ తరువాత ముఖ్యమంత్రి... ధ్వజస్తంభానికి నమస్కరించుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో ఆయనను వేద పండితులు ఆశీర్వదించారు. ముఖ్యమంత్రికి శ్రీవారి తీర్థప్రసాదాలను టిటిడి ఇఒ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి రామ్‌నారాయణ రెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. కాగా, చంద్రబాబు తిరుమలలో రాత్రి బస చేశారు. సతీసమేతంగా శనివారం మరోసారి తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు.

ధ్వజారోహణంతో శ్రీకారం

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ధ్వజారోహణ ఘట్టంతో శ్రీకారం చుట్టారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామివారి సమక్షంలో మంగళవాద్యాలు మోగుతుండగా అర్చకస్వాములు బంగారు ధ్వజస్తంభంపై గరుడ ధ్వజాన్ని ఎగురవేశారు.

ముందుగా బంగారు తిరుచ్చిపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారిని, పరివార దేవతలైన శ్రీ అనంత, గరుడ, చక్రత్తాళ్వార్, సేనాధిపతి వారిని, ధ్వజపటాన్ని ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్ద జీయర్‌స్వామి, తిరుమల చిన్న జీయర్‌స్వామి, టిటిడి ఇఒ జె.శ్యామలరావు, ప్రధాన అర్చకులు, ముఖ్య అర్చకులు, ఆగమ సలహాదారులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

- కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, పవన్‌కల్యాణ్, షర్మిల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

టిటిడి లడ్డూ కల్తీలో నిజానిజాలు వెలికితేసే అంశంలో సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని కేంద్ర మంత్రి, బిజెపి నాయకులు భూపతిరాజు శ్రీనివాసవర్మ వెల్లడించారు. జగన్ ప్రభుత్వంలో తిరుపతిలోనే నియమ నిబంధనలు పాటించలేదన్నారు. విజయవాడలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తిరుపతి బ్రహ్మోత్సవాల్లో సిఎం దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించాల్సి ఉంటే జగన్ నిబంధనలు పాటించకుండా ఒక్కరే వెళ్ళి పట్టు వస్త్రాలు సమర్పించారన్నారు. శాస్త్రానికి, ధర్మానికి వ్యతిరేకంగా గత ప్రభుత్వం పనిచేసిందన్నారు.

వాస్తవాలు వెలుగు చూస్తాయి : డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

టిటిడి లడ్డూ మహా ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగంపై ఐదుగురు సభ్యులతో స్వతంత్ర సిట్‌ను ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించడాన్ని స్వాగతిస్తున్నట్లు డిప్యూటీ సిఎం, జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ ప్రకటించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఏర్పడనున్న స్వతంత్రసిట్ విచారణ ద్వారా వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. లడ్డు ప్రసాదంలో కల్తీపై ప్రతి ఒక్కరూ ఆందోళనగా ఉన్నారన్నారు.

తొలుత సిబిఐ విచారణ మేమే కోరాం : వైఎస్ షర్మిల

లడ్డుపై స్పెషల్ సిట్ వేయడాన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుందని పిసిసి రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. లడ్డు కల్తీపై మొదటగా సిబిఐ విచారణ అడిగింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. ఇండిపెండెంట్ సిట్‌తోనే విచారణ వేగవంతమవుతుందని ఆమె పేర్కొన్నారు. లడ్డు కల్తీపై రాజకీయాలు చేయొద్దని సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలను స్వాగతిస్తున్నామన్నారు.

ఇసుక అక్రమ తరలింపుపై కఠిన చర్యలు

- మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పొరుగు రాష్ట్రాలకు ఇసుకను అక్రమంగా తరలించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశించారు. అధిక ధరలకు విక్రయాలు జరిపే వారి విషయంలోనూ ఇదే విధంగా వ్యవహరించాలన్నారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల అధికారులతో విజయవాడలోని ఎపి ఎండిసి కార్యాలయంలో శుక్రవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఇసుక ధరలను వీలైనంత తగ్గించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. స్టాక్ యార్డు నుంచి వెళ్లే ప్రతి వాహనానికీ జిపిఎస్ ట్రాకింగ్ ఉండి తీరాలని ఆదేశించారు. పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలకు త్వరితగతిన అనుమతులిచ్చి ఇసుక లభ్యతను మరింత పెంచాలన్నారు. జలవనరులశాఖ ఆధ్వర్యాన డీ సిల్టేషన్ ప్రక్రియలో ఇసుక తవ్వకాలు చేపట్టేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ఇసుక అందుబాటులో లేదనే ప్రసక్తే రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల హామీ మేరకు ప్రజలకు ఉచిత ఇసుకను అందించి తీరాలన్నారు. ఇసుక లభ్యత, తవ్వకాలకు అనుమతుల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాల వారీ ఇసుక లభ్యతకు సంబంధించిన వివరాలను అధికారులు ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.

వైసిపి నెత్తిన భస్మాసుర హస్తం సిట్

- టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తిరుపతి లడ్డూ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వైసిపికి, ఆ పార్టీ నేతలకు భస్మాసుర హస్తమే అని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య విమర్శించారు. సిఎం చంద్రబాబు వేసిన సిట్‌కు ఇద్దరు సిబిఐ అధికారులు, ఇద్దరు రాష్ట్ర అధికారులు, ఒక ఫుడ్‌సేఫ్టీ అధికారిని నియమించి సుప్రీంకోర్టు ఇంకా బలోపేతం చేసిందని చెప్పారు. టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సుప్రీంకోర్టు వేసిన సిట్‌తో వైసిపి నేతలు సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి, రోజా వంటి నేతలందరూ కొట్టేసిన వాటాలు, వారి అక్రమాలన్నీ బయటకు వస్తాయన్నారు. వీరంతా జైలు జీవితం గడపబోతున్నారని పేర్కొన్నారు.

కొనసాగుతున్న గ్రీవెన్స్

టిడిపి కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమం కొనసాగుతోంది. మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఫరూక్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి శుక్రవారం ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. పార్టీ కోసం తాము కృషి చేశామని, నామినేటెడ్ పదవులను కేటాయించాలని పెద్దయెత్తున పార్టీ నేతలు వినతులు అందించారు.

నేడు చంద్రబాబు గ్రీవెన్స్ రద్దు

టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రీవెన్స్ కార్యక్రమం రద్దయింది. ప్రతి శనివారం టిడిపి కార్యాలయంలో ప్రజల నుంచి సిఎం వినతులు స్వీకరిస్తున్న విషయం తెలిసిందే. తిరుమల పర్యటన నేపథ్యంలో శనివారం పర్యటన రద్దయిందని టిడిపి కార్యాలయం కార్యదర్శి పి అశోక్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

లిడ్ క్యాప్ అభివృద్ధికి కృషి

- ఉపాధి కల్పన ప్రధాన ఎజెండా
- నూతన ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఎపి (లిడ్ క్యాప్)ను అభివృద్ధి చేయడంతోపాటు ఆ రంగంలో ఉన్న వృత్తిదారులు ఆదుకుంటామని లిడ్ క్యాప్ నూతన ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు అన్నారు. శుక్రవారం ఉదయం ఆయన ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. మంత్రులు డోల బాలవీరాంజనేయస్వామి, అనగాని సత్యప్రసాద్ తదితరులు ఆయనను అభినందించారు. అనంతరం ఆయనను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. తనను ఛైర్మన్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంస్థను ముందుకు తీసుకెళతానని పేర్కొన్నారు. చర్మ వృత్తిదారులను ఆదుకోవడంలో గత వైసిపి ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. కేంద్రం నుండి వచ్చిన రూ.800 కోట్లు వెనక్కు వెళ్లాయని, ఇంతకంటే అన్యాయం మరొకటి ఉండదని తెలిపారు. నా దళితులు అని చెప్పుకునే ముఖ్యమంత్రి వారికి ఆధారమైన కీలకమైన చర్మకార రంగంలో వారిని ఎందుకు ఆదుకోలేకపోయారో చెప్పాలన్నారు. వైసిపి నాయకులకు ఈ సంస్థ నుండి వేర్వేరు రూపాల్లోనూ, రుణాల రూపేనా రూ.కోట్లు వెళ్లినట్లు తన దృష్టికి వచ్చిందని, అవసరమైతే వాటిపై విచారణ చేయిస్తానని తెలిపారు. లిడ్ క్యాప్‌కు ప్రధాన నగరాల్లో కీలకమైన చోట్ల స్థలాలు ఉన్నాయని, వాటిని వినియోగించుకోకుండా నిర్వీర్యం చేశారని అన్నారు. దీనిపైనా విచారణ జరిపిస్తానని చెప్పారు. లిడ్ క్యాప్ కింద ఉపాధి పేరుతో పెద్దయెత్తున రుణాలను కాజేశారని, దీనిపై త్వరలోనే అన్ని విషయాలూ బయటపెడతానని పేర్కొన్నారు. లెదర్ ఉత్పత్తుల తయారీ కంపెనీల పేరుతో కోట్ల రూపాయల రుణాలు కొద్దిమందికి వైసిపి నాయకులు కట్టబెట్టారని, వాటిపైనా విచారణ జరుపుతామని అన్నారు. లిడ్ క్యాప్‌కు ఉన్న ఆస్తుల వివరాలను వెలికితీస్తున్నామని, గత ఐదేళ్లలో లిడ్ క్యాప్ కేంద్రంగా జరిగిన అన్ని రకాల అవినీతి వ్యవహారాలను బయటపెడతానని ఆయన అన్నారు. సంస్థను నమ్ముకున్న వారికి న్యాయం చేస్తామని, దోచుకున్న వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని తెలిపారు.

దీక్షల్లో కూర్చున్న సిఐఫ్‌టియుఐ నాయకులు, మహిళలు

స్టీల్‌ప్లాంట్‌పై కుట్రలు తగవు : సిఎఫ్‌టియుఐ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

రాష్ట్రాభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటుపరం చేసేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని సిఎఫ్‌టియుఐ జిల్లా నాయకులు ఎం.లక్ష్మి అన్నారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు శుక్రవారానికి 1286వ రోజుకు చేరాయి. దీక్షల్లో సిఎఫ్‌టియుఐ కార్యకర్తలు కూర్చున్నారు. వారినుద్దేశించి లక్ష్మి మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌కు కావాలనే సొంత గనులు, నిధులు సమకూర్చడం లేదన్నారు. ఉత్పత్తి సామర్థ్యాన్ని దెబ్బతీసి ప్లాంట్‌ను ప్రయివేటుపరం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కర్మాగారాన్ని రక్షించుకునేందుకు కార్మికులు చేస్తున్న పోరాటం చిరస్మరణీయమైనదని పేర్కొన్నారు. ప్లాంట్‌లోని ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని, ఉక్కు నిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. దీక్షల్లో సంఘం నాయకులు జి.లక్ష్మి, కె.లక్ష్మి, జి.కొండ, జి.నానమ్మ, బి.లక్ష్మి, జి.అను పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఉద్యోగులు , ఎండకు తాళలేక నీరసించి పడిపోయిన మహిళా ఉద్యోగి సౌజన్య

వేతనాలు ఇప్పించండి మహాప్రభో..

- జనసేన రాష్ట్ర కార్యాలయం వద్ద అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆందోళన
- డిప్యూటీ సిఎం సమస్యను పరిష్కరించాలని డిమాండ్

ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు జిల్లా)

ప్రభుత్వ ఆస్పత్రుల్లో అవుట్ సోర్సింగ్ సర్వీసెస్ (ఆప్కాస్)లో పని చేస్తున్న నాల్గో తరగతి ఉద్యోగులు శుక్రవారం గుంటూరు జిల్లా మంగళగిరిలోని జనసేన రాష్ట్ర కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. తమకు వేతనాలు ఇప్పించాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనకు నాయకత్వం వహించిన నంద్యాల, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ఉద్యోగులు జడ్ రవి, ఎం సౌజన్య, రాజు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 600 మంది ప్రభుత్వ ఆస్పత్రుల్లో డిఎంఇ, డిసిహెచ్ఎస్, డిఎంహెచ్ఒ, డిపిహెచ్ పరిధిలో నాల్గో తరగతి ఉద్యోగులుగా పనిచేస్తున్నామని తెలిపారు. నెలకు రూ.15 వేల వేతనాలు ఇస్తున్నారని, అవి కూడా 20 నెలలుగా ఇవ్వకుంటే ఎలా బతకాలని ప్రశ్నించారు. ఇప్పటికే తొమ్మిది సార్లు డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ కలిసి సమస్యను తెలియజేయాలని వచ్చినప్పటికీ తమకు అవకాశం ఇవ్వడం లేదని వాపోయారు. వేతనాలు లేక ఇబ్బందులు పడిపోతున్నామని, ఇప్పటికే పాడేరు ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేసే ఓ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తమ సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నికలకు ముందు పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మంత్రులు లోకేష్, సత్య కుమార్‌లను కలిసి వినతి పత్రాలు అందజేశామని, అయినప్పటికీ తమ సమస్య పరిష్కారం కాలేదని వాపోయారు. ఆప్కాస్ గ్రీవెన్స్‌ను సంప్రదించగా ఉద్యోగుల పేర్లు ఆప్కాస్‌లో నమోదు కాలేదని చెప్పారన్నారు. ఆప్కాస్‌లో యాడింగ్ ఆప్షన్ ఓపెన్ చేయడానికి తగు మార్గదర్శకాలు ఇవ్వాలని, వెంటనే వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ అందుబాటులో లేకపోవడంతో నిరసన అనంతరం వెనుదిరిగారు. ఆందోళనలో మహిళా ఉద్యోగి నీరసించి పడిపోవడంతో ప్రథమ చికిత్స చేశారు.

14 నుండి స్విగ్గీ బహిష్కరణ

- ఎపి హోటల్స్ అసోసియేషన్ నిర్ణయం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

ఈ నెల 14వ తేదీ నుండి స్విగ్గీని బహిష్కరించాలని నిర్ణయించినట్లు ఆంధ్రప్రదేశ్ హోటల్స్ అసోషియేషన్ అధ్యక్షులు ఆర్‌వి స్వామి తెలిపారు. 'హోటల్ పరిశ్రమను రక్షించుకుందాం, స్విగ్గీని బహిష్కరిద్దాం' అనే నినాదంతో ఉన్న పోస్టర్‌ను విజయవాడలోని హోటల్ అసోషియేషన్ కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియాతో స్వామి మాట్లాడుతూ హోటళ్ల నుండి ఫుడ్ ఆర్డర్ చేసి నగదు చెల్లించకుండా ఇబ్బందిపెడుతున్న స్విగ్గీని బహిష్కరించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇటీవలే తమ అసోషియేషన్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయించి అన్ని జిల్లాలకు తెలియజేసినట్లు వివరించారు. స్విగ్గీ, జొమాటో వల్ల హోటళ్లు, రెస్టారెంట్లకు నష్టం జరుగుతోందన్నారు. దీనిని గమనించి ఇటీవల ఆ రెండు సంస్థల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ చర్చల్లో జొమాటో మాత్రమే తమ డిమాండ్లను అంగీకరించిందని తెలిపారు. స్విగ్గీ ఏకపక్షంగా వ్యవహరిస్తూ హోటళ్లు, రెస్టారెంట్లకు నష్టం కలిగించే దిశగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 14 నుండి స్విగ్గీకి అమ్మకాలు నిలిపివేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. స్విగ్గీ సాధ్యంకాని ఆఫర్లు ఇస్తోందని, ఒకటి కొంటే ఒక బిర్యానీ ఉచితమని, రూ.49, రూ.99, రూ.129లకే బిర్యానీ అంటూ ఆఫర్లు ఇస్తూ వినియోగదారులను మోసం చేస్తోందన్నారు. దీంతో నాణ్యతతో ఫుడ్ అందించే హోటళ్లు, రెస్టారెంట్లకు అమ్మకాలు లేక నష్టం వాటిల్లుతోందన్నారు. మీడియా సమావేశంలో విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, తిరుపతి, ప్రకాశం, గుంటూరు జిల్లాల హోటల్ అసోసియేషన్ అధ్యక్షులు పివి రమణ, వసంత కృష్ణ, శ్రీనివాసరావు, అంజి, కొండయ్య నాయుడు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ ధర్నా చౌక్‌లో ఇసుకను ప్రదర్శిస్తూ నిరసన తెలుపుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర నేతలు సిహెచ్.బాబూరావు, వి.వెంకటేశ్వర్లు తదితరులు

కర్నూలు కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న నిర్మాణరంగ కార్మికులు, సిపిఎం నాయకులు

'ఉచిత ఇసుక' ఇవ్వాల్సిందే

- రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణరంగ కార్మికుల ఆందోళనలు
- ప్రభుత్వం స్పందించకపోతే ఇసుక సత్యాగ్రహం
- విజయవాడ ధర్నాలో వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి- యంత్రాంగం

ఉచిత ఇసుక హామీని ప్రభుత్వం తక్షణం అమలు చేయాలని, భవన నిర్మాణ రంగాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతూ శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణరంగ కార్మికులు ఆందోళనకు దిగారు. కలెక్టరేట్లు, తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా చేశారు. అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. సిపిఎం ఆధ్వర్యాన ఈ కార్యక్రమం చేపట్టారు. విజయవాడ ధర్నా చౌక్‌లో నిర్వహించిన ధర్నాలో 'బాబూ ఏదీ ఉచిత ఇసుక, ఎక్కడ ఉచిత ఇసుక' అంటూ నినాదాలు చేశారు. ప్లకార్డులు, బ్యానర్లు చేతబట్టి, ఇసుక బస్తాలను, గమేళాల్లో ఇసుకను ప్రదర్శించి వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ ధర్నాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో భాగంగా మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహం చేశారని, ఇప్పుడు ఉచిత ఇసుక కోసం సత్యాగ్రహం చేయాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. రెండు వారాల్లో ఇసుకను అందరికీ అందుబాటులోకి తీసుకురాకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక సత్యాగ్రహం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఉచిత ఇసుకను అందుబాటులోకి తెచ్చి భవన నిర్మాణ రంగాన్ని కాపాడాలని, నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలని, పేద, మధ్య తరగతి ప్రజలకు ఇసుక భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఇళ్ల నిర్మాణానికి, కనీసం చిన్నచిన్న మరమ్మతులకూ కూడా ఇసుక అందుబాటులో లేకుండా పోయిందన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం నూతన విధానం ప్రకటించిన తర్వాత వారానికి ఒక్కరోజు అదికూడా అర్ధరాత్రి సమయంలో ఆన్‌లైన్ ఓపెన్ చేస్తున్నారని తెలిపారు. ఒక ట్రాక్టర్ బేస్ లెవల్ స్థాయిలో ఇసుక తీసుకెళ్లడానికి సుమారు రూ.7.500 వరకూ వసూలు చేస్తున్నారన్నారు. గతంలో రూ.4.500కే వచ్చేదని తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ ఇసుక అందుబాటులో లేకపోవడంతోపాటు ధర పెంచడంతో భవన నిర్మాణ కార్మికులు, ప్రజలు ఆగ్రహంతో గత వైసిపి ప్రభుత్వాన్ని దించివేశారని గుర్తు చేశారు. ఉచితంగా ఇసుక ఇస్తామని హామీ ఇచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలవుతున్నా హామీని అమలు చేయలేదన్నారు. లారీ ఇసుకకు రూ.25 వేలు చెల్లించాల్సి వస్తోందని తెలిపారు. బస్తా ఇసుకకు రూ.200, కిలోకు రూ.4 ఖర్చువుతోందని వివరించారు. సిమెంట్ కంటే ఇసుక ధర ఎక్కువైందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇసుక మాఫియా పెరిగిపోయిందన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లి నర్సింహారావు మాట్లాడుతూ ఇసుక కొరత వల్ల నిర్మాణ కార్మికులు పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు, బి.తులసీదాస్, కె.సుబ్బరావమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆంధ్ర మాల్యాద్రి, భాస్కరయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాఖలో ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి జివిఎంసి గాంధీ విగ్రహం వరకు నిర్మాణరంగ కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అక్కడ ధర్నా చేశారు. అనకాపల్లిలో ధర్నా, నర్సీపట్నంలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. శ్రీకాకుళంలోని ఏడు రోడ్ల కూడలి వద్ద కేజీల రూపంలో ఇసుక అమ్ముతూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. పార్వతీపురంలో ట్రాక్టర్లతో ర్యాలీ, కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. కాకినాడ, అమలాపురం, నరసరావుపేట, ఒంగోలు, నెల్లూరు, కర్నూలు కలెక్టరేట్ల వద్ద ధర్నా చేశారు. రాజమహేంద్రవరంలో శ్యామలా సెంటర్‌లోనూ, గుంటూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో తహశీల్దార్ కార్యాలయాల వద్ద నిరసన తెలిపారు. వైఎస్‌ఆర్ జిల్లా, అన్నమయ్య, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో ధర్నా చేశారు. చిత్తూరులో నిరసన తెలిపారు. తిరుపతి జిల్లాలో తిరుపతి సబ్ కలెక్టర్,. శ్రీకాళహస్తిలో ఆర్‌డిఓ కార్యాలయం ధర్నా చేశారు. నంద్యాల జిల్లా బేతంచెర్లలో ఇసుకను గమేలాల్లో వేసి రోడ్డుపై ఉంచి రాస్తారోకో నిర్వహించారు. విజయనగరంలో ధర్నా చేశారు.

క్యూలైన్లను పరిశీలిస్తున్న కలెక్టర్ సృజన

శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో దుర్గమ్మ

- రెండో రోజు భారీగా తరలి వచ్చిన యాత్రికులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ (విజయవాడ)

ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నారు. రెండో రోజు శుక్రవారం శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో దుర్గమ్మ కొలువుతీరారు. అమ్మవారిని దర్శించుకునేందుకు యాత్రికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. యాత్రికులకు ఎలాంటి అసౌకర్యమూ కలగకుండా ప్రభుత్వం, ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన, సిపి ఎస్‌వి రాజశేఖర్‌బాబు పర్యవేక్షణలో సిబ్బంది యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా సేవలందిస్తున్నారు. ఘాట్ రోడ్డులోని క్యూలైన్లను సమగ్రంగా కలెక్టర్ సృజన పరిశీలించారు. క్యూలైన్లోని వారందరికీ అవసరమైన సహాయం అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గాయత్రీదేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మను విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్, అమలాపురం ఎంపి గంటి హరీష్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య యాత్రికులకు త్వరితగతిన దర్శనం చేసుకునేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రముఖులకు ప్రత్యేక యాప్ ద్వారా దర్శించుకునే ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపీ - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

Notice under Sec.13 (2) read with Sec.13 (3) of Securitisation and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002.

డిమాండ్ నోటీసు

టు : ఋణగ్రహీత / తనఖాదారు : శ్రీ సయ్యద్ మొహిద్దీన్, తండ్రి : సయ్యద్ కరీముద్దిన్, డి.నెం. 77-38-15, శాంతి నగర్, ప్రకాశ్ నగర్, విజయవాడ (అర్బన్), పాయకాపురం, కృష్ణా, ఎ.పి. - 520015. **కో-ఆబ్లిగెంట్ : శ్రీ సయ్యద్ సిరాజుద్దీన్,** తండ్రి : సయ్యద్ మొహిద్దీన్, డి.నెం. 77-38-15, శాంతి నగర్, ప్రకాశ్ నగర్, విజయవాడ (అర్బన్), పాయకాపురం, కృష్ణా, ఎ.పి. - 520015.

ఫెసిలిటీ రకం	ఎన్.పి.ఎ. తేది. 28-03-2020 ప్రకారం బాకీ మొత్తం	తేది. 28-03-2020 ప్రకారం ఇప్పటి వరకు వర్తించని వడ్డీ	బ్యాంక్ ద్వారా చేయబడిన ఖర్చులు, ఛార్జీలు	ది. 20-09-2024 నాటికి మొత్తం బకాయి
Housing Loan	Rs. 47,70,000.72	Rs. 9,61,238.39	Rs. 1,37,575/-	Rs. 58,68,814.11/-

ప్రాథమిక హామీ : ఎ-షెడ్యూల్ : కృష్ణా జిల్లా, విజయవాడ ఎస్.ఆర్.ఓ. అర్బన్ లిమిట్, పాయకాపురం గ్రామ పోర్షన్, ఆర్.ఎస్.నెం. 80, డోర్ నెం. 77-85/1-25, 26, 27, 28 వద్ద మొత్తం 444.0 చ॥గ॥లు లేదా 371.28 చ॥మీటర్ల విస్తీర్ణంలోని స్థలము నందు నిర్మించిన 'సిటీ ప్లాజా' నందు అవిభక్త లేదా పేర్కొనబడని జాయింట్ వాటా 53.0 చ॥గ॥లు లేదా 44.31 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలం. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం. 29, 30", **ఉత్తరం :** రోడ్డు, **పడమర :** రోడ్డు, **దక్షిణం :** విజయవాడ నుండి నూజివీడు వెళ్ళు రోడ్డు.
బి-షెడ్యూల్ : పైన తెలిపిన షెడ్యూల్-ఎ ఆస్తి నందు నిర్మించిన 'సిటీ ప్లాజా' నందు ప్లింత్ ఏరియా 1252.0 చ॥అ॥లు, కామన్ ఏరియా 121.0 చ॥అ॥లు మరియు కార్ పార్కింగ్ ఏరియా 142.0 చ॥అ॥లతో మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం. టి.ఎఫ్. -2. **హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము, **పడమర :** శూన్యాకాశము, **దక్షిణం :** కారిడార్ మరియు మూడవ అంతస్తు టి.ఎఫ్-1.

అమ్మా / అయ్యా,
విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి - నిరర్థక ఆస్తులుగా వర్గీకరణ.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు **హౌసింగ్ లోన్ క్రింద మా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఇ-ఎబి) సత్యనారాయణపురం బ్రాంచి** వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమై నందున మీ **ఖాతాను ది. 28-03-2020 న నిరర్థక ఆస్తిగా (NPA)** వర్గీకరించబడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుపబడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు.

అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేదా అన్ని హక్కులను ప్రయోగించ వలసి ఉంటుందని తెలియజేయడమైనది.
1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము / డెట్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.
2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
3) **SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.**

తేది : 23-09-2024 సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

గమనిక : ముందుగా ది. 06-04-2020వ తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసును దయచేసి గమనించండి. పైన పేర్కొన్న ఆస్తులకు సంబంధించి మరియు జారీ చేసిన డిమాండ్ నోటీసు నెం. 05041/2021-22, తేది : 07-04-2021 ఉపసంహరించబడుతుంది.

పంట కాలువలో పడి ఇద్దరు చిన్నారులు మృతి

ప్రజాశక్తి - కాకినాడరూరల్

ప్రమాదవశాత్తు పంట కాలువలో పడి ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం కొవ్వూరు గ్రామంలో శుక్రవారం ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు... కాకినాడ రూరల్ తూరంగి ఉప్పరిపేటకు చెందిన నలుగురు చిన్నారులు శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో స్థానిక అయ్యప్ప దేవాలయం ఎదురుగా ఉన్న పంట కాలువలో స్నానానికి దిగారు. వీరిలో గండికోట దుర్గాప్రసాద్ (10), జక్కి అభిరామ్ (8) గల్లంతయ్యారు. మిగిలిన ఇద్దరు చిన్నారులు కేకలు వేయడంతో వెంటనే స్థానికులు గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గజ ఈతగాళ్లతో గాలించి ఇద్దరు చిన్నారులకు వెలికితీశారు. దుర్గాప్రసాద్ అప్పటికే మరణించారు. కొన ఊపిరితో ఉన్న అభిరామ్‌ను ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మృతి చెందాడు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జిజిహెచ్‌కు తరలించారు.

రైస్ మిల్లర్ల అసోసియేషన్‌తో మంత్రి నాదెండ్ల సమావేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఖరీఫ్‌లో తీసుకోవాల్సిన చర్యలతోపాటు ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయ సహకారాలు అందించాలనే అంశంపై పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రైస్ మిల్లర్ల అసోసియేషన్ సంఘాలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కానూరు సివిల్ సప్లై భవన్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు మనజీర్, రైస్ మిల్లర్ల సంఘ నాయకులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలి

- యుటిఎఫ్ రాష్ట్ర క్రీడల ప్రారంభోత్సవంలో వక్తలు
- ఉత్సాహంగా ప్రారంభమైన క్రీడలు

బెలూన్లు ఎగురవేస్తున్న ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వరరావు తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు

ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం కోసం ఉపాధ్యాయులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించాల్సిన అవసరముందని ఎమ్మెల్సీలు కెఎస్ లక్ష్మణరావు, ఐ వెంకటేశ్వరరావు అన్నారు. యుటిఎఫ్ ఏర్పాటై 50 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా స్వర్ణోత్సవ మహాసభలో భాగంగా ఉపాధ్యాయుల రాష్ట్ర స్థాయి క్రీడోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడ్రోజులపాటు జరిగే ఈ క్రీడా పోటీలను గుంటూరు ఎన్‌టిఆర్ స్టేడియంలో క్రీడాజ్యోతి వెలిగించి, బెలూన్లు ఎగురవేసి ప్రారంభించారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ 50 ఏళ్ల యుటిఎఫ్ సుదీర్ఘ ప్రస్థానంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని ఉద్యమాల ద్వారా అనేక ఘన విజయాలు సాధించిందన్నారు. నేడు దేశంలో ప్రభుత్వ విద్యారంగ భవిష్యత్తుకు పెను సవాలుగా మారిన నూతన జాతీయ విద్యావిధానాన్ని ఉపాధ్యాయులు చైతన్యంతో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో గ్రామీణ క్రీడలు అంతరించి పోతున్నాయని, క్రీడా స్ఫూర్తి తగ్గిపోతుందన్నారు. ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరికీ క్రీడలు, వ్యాయామం అవసరమన్నారు. విద్యార్థులను విద్యతోపాటు, క్రీడల్లోనూ విరివిగా ప్రోత్సహించాలన్నారు. ఎపి జెఎసి చైర్మన్ కెవి శివారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిరంతరం ఆరోగ్యాన్ని సంరక్షించుకుంటూ విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో మొదట జాతీయ జెండాను ఎమ్మెల్సీ లక్ష్మణరావు, యుటిఎఫ్ పతాకాన్ని యుటిఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు జోజయ్య ఎగురవేశారు. రాష్ట్రంలోని క్రీడాకారులు పెద్ద సంఖ్యలో హాజరై జిల్లాల వారీగా క్రీడా పతాకాలు చేతబూని నిర్వహించిన మార్చ్‌ఫాస్ట్ ఆకట్టుకుంది. క్రీడాకారులు అథ్లెటిక్స్, షటిల్, క్యారమ్స్, క్రికెట్ తదితర 15 అంశాల్లో జిల్లా స్థాయిలో ఎంపికైన వారు రాష్ట్ర స్థాయిలో పోటీ పడ్డారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కెఎస్ఎస్ ప్రసాద్, రాష్ట్ర సహాధ్యక్షులు ఎఎన్ కుసుమకుమారి, రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె శ్రీనివాసరావు, కోశాధికారి బి గోపిమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు కృత్రిమ అవయవాలు అందిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

218 మందికి కృత్రిమ కాళ్లు పంపిణీ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

చిత్తూరు అంబేద్కర్ భవన్‌లో 218 మంది వికలాంగులకు కృత్రిమ కాళ్లను పంపిణీ చేశారు. ఫ్రీడం ట్రస్ట్, సేవ్ ఎక్స్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో ఒక్కొక్కటి రూ.15 వేలు చొప్పున మొత్తం రూ.35 లక్షలతో వీటిని అందించారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ శుక్రవారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్ మాట్లాడుతూ.. వికలాంగుల అభివృద్ధి, సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని తెలిపారు. వికలాంగుల సంక్షేమం కోసం సేవా కార్యక్రమాలు చేస్తున్న సంస్థలను అభినందించారు. కృతిమ కాళ్లతో పాటు ట్రై సైకిళ్లను అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ.. అంగవైకల్యం శరీరానికే కానీ మనస్సుకు కాదని, వికలాంగులు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఎడి శ్రీనివాస్, ఫ్రీడమ్ ట్రస్ట్ బోర్డు మెంబర్ సుదర్శన్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

డిప్యూటీ సిఎం పదవికి పవన్ అనర్హుడు : కెవిపిఎస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆ పదవికి అనర్హుడని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఓ నల్లప్ప, అండ్ర మాల్యాద్రి పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు కుల, మతాల ప్రస్తావన లేని రాజకీయాలు చేస్తానని ప్రకటించి అధికారంలోకి వచ్చిన అనంతరం ఆ అంశాన్ని పూర్తిగా విస్మరించి కొన్ని కుల, మతాలకు వ్యతిరేకంగా మాట్లాడటాన్ని శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తప్పుబట్టారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే సమయంలో భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం చూపుతానని, దేశ సమగ్రతను కాపాడతానని, పక్షపాతం లేకుండా ప్రజలందరికీ న్యాయం చేస్తానని చెప్పిన పవన్ నేడు తాను ఒక మత ప్రతినిధిగా తిరుపతికి వచ్చానని ప్రకటించడం ఉప ముఖ్యమంత్రి పదవిని అవమానించడం తప్ప మరొకటి కాదన్నారు. సనాతన ధర్మం గురించి మాట్లాడటం అంటే కుల వ్యవస్థను ప్రోత్సహించడమే అవుతుందని తెలిపారు. సనాతన ధర్మం అంటే దళితులు, గిరిజనులు, మహిళలపై తరతరాలుగా పెరిగిపోతున్న కుల వివక్ష, అంటరానితనం, దాడులు, హత్యలు, అత్యాచారాలశ్రీఅ ప్రోత్సహించి ఆ వర్గాలను అణచివేయడమేనన్నారు. దీనికి మద్దతుగా మాట్లాడిన పవన్ ఉప ముఖ్యమంత్రి పదవికి అనర్హుడని పేర్కొన్నారు.

కెజిబివిల్లో 729 నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీ

- ఎంఇవో కార్యాలయాల్లో దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయా(కెజిబివి)ల్లో ఖాళీగా ఉన్న 729 బోధనేతర (నాన్‌టీచింగ్) సిబ్బంది పోస్టులను పొరుగుసేవల (ఔట్‌సోర్సింగ్) ప్రాతిపదికన భర్తీ చేసేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సమగ్ర శిక్ష డైరెక్టర్ బి.శ్రీనివాసరావు వెల్లడించారు. 2024-25 విద్యాసంవత్సర కాలానికి అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి ఈ నెల 7వ తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 15వ తేదీలోపు ఎంఇవో కార్యాలయంలో దరఖాస్తులు ఆఫ్‌లైన్‌లో అందించాలని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టైప్-3 కెజిబివిల్లో 547 పోస్టుల్లో హెడ్‌కుక్ 48, అసిస్టెంట్ కుక్ 263, వాచ్ ఉమెన్ 95, స్కావెంజర్ 79, స్వీపర్ 62 ఖాళీలు ఉన్నాయని తెలిపారు. టైప్-4 కెజిబివిల్లో 182 పోస్టులకు గాను హెడ్ కుక్ 48, అసిస్టెంట్ కుక్ 76, చౌకీదార్ 58 ఉన్నాయని వివరించారు. ఈ నెల 7వ తేదీన జిల్లా, మండల స్థాయిల్లో పేపర్ నోటిఫికేషన్ విడుదలవుతుందని తెలిపారు. మండల, జిల్లా స్థాయిల్లో వచ్చిన దరఖాస్తులు 21వ తేదీన జిల్లాస్థాయి ఎంపిక కమిటీకి వస్తాయని పేర్కొన్నారు. వీటిని అప్కాస్ ఛైర్మన్‌కు 22వ తేదీన పంపుతారని వెల్లడించారు.

పది కేజీల గంజాయి పట్టివేత

- నలుగురు నిందితులు అరెస్ట్

ప్రజాశక్తి-కోవూరు

నెల్లూరు జిల్లా కోవూరు పట్టణంలో శుక్రవారం పది కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నలుగురిని అరెస్టు చేశారు. ఈ ఘటనపై సిఐ సుధాకర్ రెడ్డి, ఎస్ఐ రంగనాథ్ గౌడ్ తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తెలిపిన వివరాల మేరకు.. కోవూరు జాతీయ రహదారి సమీపంలోని నందలగుంట వద్ద కొందరు యువకులు గంజాయి అమ్ముతున్నారన్న సమాచారంతో ఎస్ఐ తన సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. నెల్లూరు రూరల్ మండలం, నారాయణ రెడ్డి పేట రామాలయం వీధికి చెందిన చీమకుర్తి సుజిత్, కోవూరు టౌన్ నాగలకట్టకు చెందిన పసుపులేటి రవిల వద్ద కేజీ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వారిని అరెస్ట్ చేశారు. కోవూరుకు సమీపంలోని నందలగుంట కాలనీలో మరో ఇద్దరు ఉన్నారని పోలీసులు గుర్తించారు. నారాయణరెడ్డి పేటకు చెందిన చుక్కల శంకర్ నారాయణ, మోఫిద్‌లను అరెస్ట్ చేసి వారివద్ద ఉన్న తొమ్మిది కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వారి స్కూటీని కూడా సీజ్ చేశారు. స్వాధీనం చేసుకున్న మొత్తం గంజాయి విలువ రూ.22.50 లక్షలు ఉంటుందని సిఐ తెలిపారు.

పాతిపెట్టిన మృతదేహానికి పోస్టుమార్టం

- సైనైడ్ అనుమానిత కేసులో వెలికితీత

ప్రజాశక్తి - తెనాలి (గుంటూరు జిల్లా)

మృతదేహాన్ని వెలికితీయిస్తున్న తహశీల్దార్, డిఎస్‌పి, పోలీసులు

ఓ అనుమానాస్పద మృతి కేసులో పాతిపెట్టిన మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిర్వహించారు. గుంటూరు జిల్లా తెనాలి కొల్లిపర మండలం హనుమాన్‌పాలెంలో శుక్రవారం ఈ సంఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. తెనాలి యడ్లలింగయ్య కాలనీకి చెందిన మోషే (53) ఈ ఏడాది జూన్ రెండున మద్యం మత్తులో మృతి చెందాడు. దీంతో వారి కుటుంబసభ్యులు కొల్లిపర మండలం హనుమాన్‌పాలెంలో అంత్యక్రియలు నిర్వహించారు. కూల్‌డ్రింక్, మద్యంలో సైనైడ్ కలిపి హతమారుస్తున్న ఓ మహిళా ముఠా కేసును పోలీసులు ఛేధించారు. యడ్లలింగయ్య కాలనీలో కొందరి వద్ద ఈ మహిళా ముఠా అప్పు తీసుకుని, అప్పు తిరిగి చెల్లించాలని కోరిన వారిని కూల్‌డ్రింక్, మద్యంలో సైనైడ్ కలిపి హతమార్చినట్లు పోలీసులు గుర్తించారు. మోషే మృతిలో మహిళల ముఠా పాత్ర ఉన్నట్లు అనుమానించిన కుటుంబ సభ్యులు సెప్టెంబర్ 21న తెనాలి త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు మృతదేహానికి పోస్టుమార్టం చేయాలని నిర్ణయించారు. విచారణాధికారి, తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ సారధ్యంలో తెనాలి డిఎస్‌పి బి.జనార్ధనరావు, త్రీటౌన్ సిఐ ఎస్.రమేష్‌బాబు సమక్షంలో మృతదేహాన్ని వెలికి తీశారు. ఫోరెన్సిక్ సమక్షంలో పోస్టుమార్టం నిర్వహించినట్లు కెవి గోపాలకృష్ణ వెల్లడించారు.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపీ - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

Notice under Sec.13 (2) read with Sec.13 (3) of Securitisation and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002.

డిమాండ్ నోటీసు

టు : ఋణగ్రహీతలు / తనఖాదారులు : 1) శ్రీమతి మొహమ్మద్ సల్మా, భర్త : మొహమ్మద్ అన్వర్ బేగ్, డి.నెం. 77-38-15, వాటర్ ట్యాంక్ దగ్గర, శాంతి నగర్ కాలనీ, పాయకాపురం, విజయవాడ, కృష్ణా - 520015. **2) శ్రీమతి మొహమ్మద్ సల్మా,** భర్త : మొహమ్మద్ అన్వర్ బేగ్, ఫ్లాట్ నెం. టి.ఎఫ్-1, 3వ అంతస్తు, సిటీ ప్లాజా, చికిత్స హాస్పిటల్ దగ్గర, బర్మా కాలనీ, పాయకాపురం, విజయవాడ. **కో-ఆబ్లిగెంట్ : శ్రీ సయ్యద్ మొహిద్దీన్,** తండ్రి : సయ్యద్ కరీముద్దీన్, డి.నెం. 77-38-15, శాంతి నగర్, ప్రకాశ్ నగర్, పాయకాపురం, విజయవాడ (అర్బన్) కృష్ణా, ఎ.పి. - 520015.

ఫెసిలిటీ రకం	ఎన్.పి.ఎ. తేది. 28-06-2023 ప్రకారం బాకీ మొత్తం	తేది. 28-06-2023 ప్రకారం ఇప్పటి వరకు వర్తించని వడ్డీ	బ్యాంక్ ద్వారా చేయబడిన ఖర్చులు, ఛార్జీలు	ది. 08-09-2024 నాటికి మొత్తం బకాయి
Housing Loan 05043010008460 1	Rs. 22,67,428.30	Rs. 2,58,871.70	Rs. 13,125/-	Rs. 25,39,425/-

ప్రాథమిక హామీ : ఎ-షెడ్యూల్ : కృష్ణా జిల్లా, విజయవాడ ఎస్.ఆర్.ఓ. అర్బన్ లిమిట్, పాయకాపురం గ్రామ పోర్షన్, ఆర్.ఎస్.నెం. 80, డోర్ నెం. 77-85/1-25, 26, 27, 28 వద్ద మొత్తం 444.0 చ॥గ॥లు లేదా 371.28 చ॥మీటర్ల విస్తీర్ణంలోని స్థలము నందు నిర్మించిన 'సిటీ ప్లాజా' నందు అవిభక్త లేదా పేర్కొనబడని జాయింట్ వాటా 35.0 చ॥గ॥లు లేదా 29.26 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలం. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం. 29, 30", **ఉత్తరం :** రోడ్డు, **పడమర :** రోడ్డు, **దక్షిణం :** విజయవాడ నుండి నూజివీడు వెళ్ళు రోడ్డు.
బి-షెడ్యూల్ : పైన తెలిపిన షెడ్యూల్-ఎ ఆస్తి నందు నిర్మించిన 'సిటీ ప్లాజా' నందు ప్లింత్ ఏరియా 765.0 చ॥అ॥లు, కామన్ ఏరియా 121.0 చ॥అ॥లు మరియు కార్ పార్కింగ్ ఏరియా 142.0 చ॥అ॥లతో మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం. టి.ఎఫ్. -1. **హద్దులు : తూర్పు :** కారిడార్ మరియు మెట్లు, **ఉత్తరం :** మూడవ అంతస్తు టి.ఎఫ్-2, **పడమర :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము.

అమ్మా / అయ్యా,
విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి - నిరర్థక ఆస్తులుగా వర్గీకరణ.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు **హౌసింగ్ లోన్ క్రింద మా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఇ-ఎబి) సత్యనారాయణపురం బ్రాంచి** వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమై నందున మీ **ఖాతాను ది. 28-06-2023 న నిరర్థక ఆస్తిగా (NPA)** వర్గీకరించబడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుపబడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు.

అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేదా అన్ని హక్కులను ప్రయోగించ వలసి ఉంటుందని తెలియజేయడమైనది.
1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము / డెట్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.
2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
3) **SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.**

తేది : 23-09-2024 సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

గమనిక : ముందుగా ది. 02-09-2023న జారీ చేసిన డిమాండ్ నోటీసును దయచేసి గమనించండి. పైన పేర్కొన్న ఆస్తులకు సంబంధించి ఉపసంరించబడుతుంది.

సంపాదకీయం

'పరివార్' పాఠాలు

తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) లడ్డూ ప్రసాదం తయారీలో నెయ్యి కల్తీ వ్యవహారంపై రాష్ట్రంలో అధికార టిడిపి, జనసేన, బిజెపి కూటమి, ప్రతిపక్ష వైసిపి తీసుకున్న వైఖరులు, పోటాపోటీ కార్యక్రమాలు, నేతల మధ్య పరస్పర దూషణలు ఆందోళనకరం. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన ఆంధ్ర సీమలో మత భావనలు, ఉద్రిక్తతలు విస్తరించడానికి పై పార్టీలు దోహదం చేయడం లౌకిక, ప్రజాస్వామ్యవాదులను కలవరపెడుతున్నాయి. ఉప ముఖ్యమంత్రి, జనసేన అధిపతి పవన్ కళ్యాణ్ గురువారం తిరుపతిలో వారాహి డిక్లరేషన్ పేరిట నిర్వహించిన సభ, ఆయన చేసిన ప్రసంగం పరాకాష్ట. తాను డిప్యూటీ సిఎంనని, బాధ్యతాయుత పదవిలో, ప్రభుత్వంలో ఉన్నానన్న స్పృహ పవన్ కళ్యాణ్‌కు లేదా అని ఆయన ప్రసంగం ఆలకించిన వారికి అనిపిస్తుంది. బజరంగ్‌దళ్, విహెచ్‌పి, పరివార్‌కు వకాల్తా పుచ్చుకున్నట్లు పవన్ మాట్లాడారు. లడ్డూ తయారీలో కల్తీ కాస్తా సనాతన ధర్మ పరిరక్షణా ఉద్యమం వరకు పవన్ తీసుకెళ్లడం వెనుక బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ ప్రభావం తప్పకుండా ఉంటుంది. లేకపోతే మత వైషమ్యాలను అంతగా రెచ్చగొట్టాల్సిన అవసరం జనసేనానికి ఏం ఉంటుందన్నది ప్రజల ధర్మ సందేహం.

టిటిడి చేసే కొనుగోళ్లలో, దర్శన టిక్కెట్ల అమ్మకాల్లో, పూజా కైంకర్యాలలో, అన్నింటిలోనూ ఎన్నో ఏళ్లుగా అవినీతి పాతుకుపోయిందన్నది వాస్తవం. సమగ్ర విచారణ జరిపించి తగిన చర్యలు చేపట్టి బాధ్యులను శిక్షించి కోట్లాది మంది భక్తుల్లో విశ్వాసం కలిగించడం ప్రభుత్వ బాధ్యత. కూటమి ప్రభుత్వంలో భాగమైన డిప్యూటీ సిఎం పవన్ ఆ పని చేయకుండా బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్, పరివారం దేశ వ్యాప్తంగా ఎత్తుకున్న 'సనాతన ధర్మ' సిద్ధాంతాన్ని రాష్ట్రంలోనూ వ్యాపింపజేసేందుకు కొత్త కొత్త అవతారాలెత్తడం దేనికి? ప్రభుత్వంలో ఉండి ప్రాయిశ్చిత్త దీక్ష చేపట్టి, తిరుమల కొండకు కాలినడకన వెళ్లి, దీక్ష విరమణ సందర్భంగా వారాహి సభ నిర్వహించడం బిజెపి, సంఘ్ రోడ్‌మ్యాప్‌లో భాగమేననుకోవలసి వస్తుంది. తాను సనాతన హిందువునని, సనాతన ధర్మాన్ని కాపాడటానికి ప్రాణాలైనా అడ్డు పెడతాననడం రాజ్యాంగంపై ప్రమాణం చేసి పదవిలోకొచ్చిన వ్యక్తి సదరు రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమే. లౌకిక రాజ్యాంగాన్ని రక్షించాలని కోరుకునే వారిని సూడో సెక్యులరిస్టులనడం, న్యాయస్థానాలకు ఉద్దేశాలు ఆపాదించడం సంఘ్, బిజెపి కార్యశాల నుంచి పవన్ అరువు తెచ్చుకున్న పాఠాలే. సనాతన ధర్మాన్ని వ్యతిరేకించిన తమిళనాడు డిప్యూటి సిఎం ఉదయనిధి స్టాలిన్‌ను, అయోధ్య క్రతువుకు హాజరు కాబోనన్న ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై విమర్శల్లో బిజెపికి, ఆర్‌ఎస్‌ఎస్‌కు మౌత్‌పీస్ అనిపించుకునేందుకు పవన్ పడ్డ తహతహ కనిపిస్తుంది. అన్నింటికీ మించి సనాతన ధర్మ పరిరక్షణకు దేశ వ్యాప్తంగా చట్టం తేవాలన్న పవన్ డిమాండ్ లౌకిక దేశంగా పేర్కొనే రాజ్యాంగ పీఠికకు గొడ్డలిపెట్టు. సనాతన ధర్మం అంటే మనుధర్మమని, చాతుర్వర్ణ వ్యవస్థ, కుల, లింగ వివక్ష అని పవన్‌కు తెలుసా? ఆ ధర్మమే ఆయన కోరుకుంటున్నారా?

తిరుపతి లడ్డూ ప్రసాదంలో కల్తీపై దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా సుప్రీం కోర్టులో నడిచిన వాదోపవాదాలు అంతిమంగా కేంద్రం పెత్తనానికి దారులు వేశాయి. రాష్ట్ర ప్రభుత్వం వేసిన సిట్‌నే కొనసాగించాలా లేదంటే వేరే స్వతంత్ర దర్యాప్తు అవసరమా అని కోర్టు సొలిసిటర్ జనరల్‌ను అడిగింది. సొలిసిటర్ జనరల్ అంటే కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి. ఆయన చెప్పేది కేంద్ర ప్రభుత్వ అభిప్రాయాన్నే. రాష్ట్ర సర్కారు వేసిన సిట్‌పై అభ్యంతరం లేదంటూనే పిటిషన్‌దారుల కోరిక మేరకు స్వతంత్ర దర్యాప్తు చేపట్టాలని సొలిసిటర్ జనరల్ చెప్పారు. సిబిఐ డైరెక్టర్ పర్యవేక్షణలో ఇద్దరు సిబిఐ నుంచి, ఇద్దరు రాష్ట్రం నుంచి, ఒకరు ఫుడ్ సేఫ్టీ అథారిటీ నుంచి సభ్యులుండాలని సుప్రీం సూచించింది. సిబిఐని పంజరంలో చిలుక అని మొన్ననే ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ బెయిల్ విషయంలో సుప్రీం వ్యాఖ్యానించింది. సిబిఐపై కేంద్రం ఒత్తిడి ఎంతగా ఉందో సుప్రీం వ్యాఖ్యతో బోధపడుతుంది. లడ్డూ కల్తీపై అలాంటి సిబిఐ చేపట్టే విచారణ ఎలా ఉంటుందన్నది ప్రశ్న. సుప్రీం వేసిన సిట్ దర్యాప్తు పూర్తయ్యేవరకైనా రాజకీయ పార్టీలు సంయమనం పాటించాలి. కనీసం దేవుడ్నైనా రాజకీయాల్లోకి లాగొద్దని సుప్రీం చేసిన సూచనకు పార్టీలు విలువివ్వాలి.

మహనీయుల మాట

ఏ వర్గం దాడికి గురైందన్న దానితో నిమిత్తం లేకుండా దౌర్జన్యాన్ని, దమనకాండను, హింసాకాండను, నిరంకుశత్వాన్ని చూసి కార్మికులు స్పందించడం అలవర్చుకునేలా వారికి శిక్షణ గరిపిన నాడే...కార్మిక వర్గ చైతన్యం నిజమైన రాజకీయ చైతన్యంగా పరిగణించబడుతుంది. ఈ స్పందన మరే ఇతర దృక్పథం నుంచి గాక కమ్యూనిస్టు దృక్పథం నుంచి రావాలి.

- వి.ఐ.లెనిన్

పశ్చిమాసియాను నిప్పుల కొలిమిగా మార్చిన ఇజ్రాయిల్

వ్యాఖ్య

గాజాపై ఇజ్రాయిల్ దురాక్రమణ యుద్ధానికి అక్టోబరు 7వ తేదీతో ఏడాది పూర్తవుతుంది. హమాస్ దాడిని ఒక సాకుగా చూపించి ఇజ్రాయిల్ గాజాపై మానవ మారణహోమం ప్రారంభించింది. హమాస్‌ను నిర్మూలించేందుకే తాను గాజాపై దాడి చేస్తున్నానని చెప్పింది. ఆ లక్ష్యం సాధించడం అటుంచి ఇజ్రాయిల్ ఈ రోజుకు వచ్చేసరికి మొత్తం పశ్చిమాసియాను నిప్పుల కొలిమిగా మార్చింది. లెబనాన్, ఇరాన్, సిరియా, ఎమెన్, ఇరాక్‌లపై దాడికి ఒడిగడుతున్నది. ఇజ్రాయిల్ దురాక్రమణలో భాగంగా వేసే ప్రతి అడుగునూ బలపరుస్తూ అమెరికా గట్టిగా వత్తాసుదారుగా నిలిచింది. గత పక్షం రోజులలో లెబనాన్‌పై ఇజ్రాయిల్ చేస్తున్న సైనిక దాడులు యుద్ధం స్వభావాన్నే మార్చేశాయి. ఒక పథకం ప్రకారం మొదలుపెట్టిన దాడిలో అది దక్షిణ లెబనాన్‌పై ముమ్మర వైమానిక దాడులకు దిగింది. పేజర్లు ఇతర సమాచార సాధనాలను ఉపయోగించి హిజ్బుల్లా నాయకుల హత్యలకు పాల్పడింది. సంస్థ కేంద్రంలో వున్న హిజ్బుల్లా ప్రధాన కార్యదర్శి హసన్ నస్రుల్లాను ఒక బంకర్ విధ్వంసక బాంబర్‌తో హత్య చేయడంతో యుద్ధం మరింత తీవ్రమైంది. దక్షిణ లెబనాన్‌పై ఒక పరిమిత స్థానిక లక్ష్య నిర్దేశిత భూతల యుద్ధం ప్రారంభిస్తున్నట్టు ఇజ్రాయిల్ అక్టోబర్ ఒకటిన ప్రకటించింది. అయితే వాస్తవంలో అది పూర్తి స్థాయి భూతల యుద్ధం కోసం లెబనాన్ సరిహద్దులలో భారీ సంఖ్యలో బలగాలను మొహరించింది.

ఇజ్రాయిల్ పశ్చిమాసియాలో ఒక దుష్ట రాజ్యం. అన్ని అంతర్జాతీయ చట్టాలనూ, ఒప్పందాలనూ ఉల్లంఘించి అది దేశ దేశాలలో పథకం ప్రకారం హత్యలు, దాడులు సాగిస్తున్నది. గత ఒక్క ఏడాదిలోనే ఇజ్రాయిల్ ఇరానియన్ భూభాగంపై వైమానిక దాడులకు పాల్పడ్డం ద్వారా హమాస్ ప్రధాన ప్రతినిధి ఇస్మాయిల్ హనియే ప్రాణాలు తీసింది. నూతనంగా ఎన్నికైన ఇరాన్ అధ్యక్షుడి ప్రమాణ స్వీకారానికి హాజరయ్యేందుకు వెళ్లిన హనియేను బలిగొన్న తర్వాత అది బీరుట్‌ను లక్ష్యంగా చేసుకుని నస్రుల్లాను హతమార్చింది. నస్రుల్లా హత్య తర్వాత హిజ్బుల్లా దాదాపు తుడిచి పెట్టుకు పోయినట్టేనని ఇజ్రాయిల్ ప్రకటించింది. అలాంటి దారుణమైన హూంకరింపులు వాస్తవానికి చాలా దూరంగా వుంటాయి. 1992లో ఇజ్రాయిల్ హిజ్బుల్లా సహ వ్యవస్థాపకుడు, రెండవ కార్యదర్శి అబ్బాస్ అల్ ముసావీని హత్య చేసినట్టు ప్రకటించింది. ఆ స్థానంలో నస్రుల్లా వచ్చాడు. తను రెండు సార్లు ఇజ్రాయిల్ సైన్యం దురాక్రమణను ప్రతిఘటించాడు. హిజ్బుల్లా చేతుల్లో రెండుసార్లు పరాజయం పాలైన తర్వాత 2006లో ఇజ్రాయిల్ తను అనుకున్న లక్ష్యం సాధించలేక పోయినట్టు అంగీకరించాల్సి వచ్చింది. ఇదివరకటి తన దుస్సాహసాలకు ఏ గతి పట్టిందో ఇజ్రాయిల్ మరచి పోయినట్టు కనిపిస్తుంది.

> ఇజ్రాయిల్ దురాక్రమణ ప్రపంచ శాంతికి ముప్పుగా మారే ప్రమాదకర దశకు చేరుకున్నది. ఇది మరెంత మాత్రం తీవ్రతరమైనా సర్వ వినాశనకరమవుతుంది. వెంటనే కాల్పుల విరమణ చేయాలని కోరుతూ ప్రపంచ వ్యాపితంగా ప్రజలు ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా సమీకృతమవుతున్నారు. ఆయుధాలను తరలించడానికి గానీ, వాటిని చేరవేసే పడవలను రేవులో దిగడానికి గానీ వారు అనుమతించడం లేదు. ఇజ్రాయిలీ యూనివర్సిటీలతో కుదుర్చుకున్న ఒప్పందాలను రద్దు చేసుకోవలసిందిగా తమ దేశంలో విద్యాలయాలపై విద్యార్థులు ఒత్తిడి తెస్తున్నారు. అలాంటి ప్రతిఘటన కార్యక్రమాలను మన దేశంలోనూ బలోపేతం చేయాలి.

PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

గత చరిత్ర చెబుతున్నదేమిటి?

పశ్చిమాసియాలో అమెరికాకు బలమైన స్థావరంగా వున్న ఇజ్రాయిల్ అమెరికా భాషనే మాట్లాడుతున్నది. 'ఉధృతం నుంచి ఉపశమనం' అంటూ అది తన సైనిక వ్యూహాన్ని ప్రకటించింది. ఇదో లోపభూయిష్టమైన అవగాహన, విఫల వ్యూహం. ఉధృత సైనిక దాడితో శత్రువు లొంగిపోవలసి వస్తుందనేది ఈ వ్యూహంలో వుండే ఆలోచన. అయితే ఈ వ్యూహం ప్రకారమే విజయాలు దక్కుతాయనే గ్యారంటీ ఏమీ లేదని చెప్పడానికి చరిత్రలో అనేక ఉదాహరణలున్నాయి. ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, సిరియా లిబియాలలో అమెరికా దారుణంగా ఓడిపోవడం చూశాం, ఇప్పుడూ ఇజ్రాయిల్‌కు అదే గతి పట్టబోతున్నది. హిజ్బుల్లా దళాలు తమ దాడులతో నిస్సహాయ స్థితిలో పడిపోయాయనీ, కనుక ఇరాన్ కూడా ఆ ప్రభావానికి గురై బలహీనంగా మారిందని యుద్ధోన్మాద ఇజ్రాయిల్ నాయకులు అంచనా వేస్తున్నారు. ఇరాన్‌పై సైనిక దాడులు జరగాలని, ఆ దేశ అణు కేంద్రాలనూ లక్ష్యంగా చేసుకోవాలనీ చెబుతున్నారు. ఇరాన్‌లో ప్రభుత్వ మార్పు తీసుకురావడం గురించీ, పశ్చిమాసియా రాజకీయ ముఖచిత్రం మార్పు గురించీ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ మాట్లాడుతున్నారు. ఈ విశృంఖల భావాలతో రెచ్చిపోయిన ఇజ్రాయిల్ పశ్చిమాసియాలో తన ఆధిపత్యం నెలకొల్పుకోవాలని నిర్లక్ష్యపూరితంగా ప్రయత్నిస్తోంది. అది అమెరికా ప్రయోజనాలకూ ఉపయోగకరమవుతుంది.

అమెరికా వత్తాసు వల్లనే..

ఇజ్రాయిల్‌ను నిలవరించడానికి తన ప్రయోజనాలు కాపాడుకోవడానికి ఇరాన్ ఇప్పుడు ఆ దేశంపై 180కి పైగా మిసైళ్లను ప్రయోగించింది. తమ గగనతలంపై ఇజ్రాయిల్ దాడి చేశాక ఇరాన్ ప్రతీకార దాడి చేయడం ఇది రెండోసారి. అమెరికా నుంచి, దాని మిత్ర దేశమైన బ్రిటన్ వంటి దేశాల నుంచి తిరుగులేని మద్దతు వల్లనే ఈ ప్రాంతంలో ఇజ్రాయిల్‌కు ధైర్యం వస్తున్నది. ఈ సంఘర్షణ ప్రతి దశలోనూ అమెరికా నుంచి ఇజ్రాయిల్‌కు మద్దతు లభిస్తూనే వుంది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత మరే దేశానికీ ఇవ్వనంతగా 12,400 కోట్ల డాలర్ల సహాయం అందించింది. 2016 నుంచి చూస్తే దశాబ్ది సహాయం పథకంలో భాగంగా ఇజ్రాయిల్ ఏటా మొత్తం 3800 కోట్ల డాలర్ల సహాయం అందుకున్నది. గాజాపై ఇజ్రాయిల్ దాడి ప్రారంభించిన రోజున అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మరింత సైనిక సహాయం అందిస్తామని వాగ్దానం చేశారు. పేలుడు పదార్థాలు, విధ్వంసక పరికరాలు అందించి ఇజ్రాయిల్ ఉక్కు చట్రాన్ని మరింత బలోపేతం చేస్తామన్నారు. ఇజ్రాయిల్ రక్షణ బలగాలు మానవ హక్కుల హననానికి పాల్పడుతున్నారని వస్తున్న నివేదికలను బొత్తిగా పెడచెవిన పెట్టి అమెరికా ఆగస్టులో ఇజ్రాయిల్‌కు తమ దేశ సైనిక పరికరాలను, ఆయుధాలను కొనుగోలు చేయడం కోసం 3500 కోట్ల డాలర్ల అదనపు సహాయం పంపించింది. గత ఒక్క ఏడాదిలోనే ఇజ్రాయిల్ ఆయుధ పాటవం పెంపు కోసం 1400 కోట్ల డాలర్ల సాయం లభించింది. వీటన్నిటినీ మించి అమెరికా ఇజ్రాయిల్‌కు మద్దతుగా యుద్ధ విమానాలు, క్షిపణి విధ్వంసక ఆయుధాలు తరలించింది. ఇరాన్ మిసైళ్లను తిప్పికొట్టడంలో తమ సైన్యం కీలకమైన వ్యూహాత్మక పాత్ర పోషించిందని అమెరికా ప్రకటించింది. బ్రిటన్ కూడా అలాంటి ప్రకటనే చేసింది. ఇజ్రాయిల్‌కు అమెరికా ఇన్ని విధాల ఆర్థిక, ఆయుధ సహాయం అందిస్తుంటే కాల్పుల విరమణకూ యుద్ధ ప్రజ్వలన చల్లార్చడానికి ప్రయత్నిస్తున్నాని మాట్లాడటం కేవలం కంటి తుడుపు, పసలేని పల్లవి మాత్రమే.

వంత పాడుతున్న మోడీ

పాలస్తీనాతో సంఘీభావం అనే విధానం నుంచి వైదొలగిన భారత ప్రభుత్వం అమెరికాకు, ఇజ్రాయిల్‌కు కూడా వ్యూహాత్మక భాగస్వామిగా వుంది. 12 నెలల్లోగా అన్ని ఆక్రమిత ప్రాంతాల నుంచి వైదొలగాలని ఇజ్రాయిల్‌ను ఆదేశిస్తూ ఐక్యరాజ్యసమితి ముందుకొచ్చిన తీర్మానంపై ఓటింగులో పాల్గొనకుండా వుండిపోయింది. ఇజ్రాయిల్ పథకం ప్రకారం హత్యలు చేయించడాన్ని ఖండించే బదులు భారత ప్రభుత్వం మౌనంగా వుండిపోయింది. నెతన్యాహూతో జరిపిన ఫోన్ సంభాషణలో ప్రధానమంత్రికి టెర్రరిజాన్ని ఖండించేందుకు సమయం దొరికింది గానీ గాజా, లెబనాన్‌లపై ఇజ్రాయిల్ మారణ యుద్ధాన్ని ఖండించేందుకు ధైర్యం కూడగట్టుకోలేక పోయారు. భారత సైనిక దళాల ప్రధానాధికారి ఇజ్రాయిల్ పేజర్ బాంబులను గొప్ప దెబ్బగా ప్రశంసించారేగాని అలాంటి దాడులను ఖండించలేదు. అత్యంత లజ్జావిహీనమైన రీతిలో ప్రభుత్వం పేలుడు పదార్థాల, విడిభాగాల రవాణాను అనుమతిస్తున్నది. భారత్‌లో తయారైన డ్రోన్లను పాలస్తీనియన్లపై ప్రయోగించడానికి ఒప్పుకొంటున్నది. ఆక్రమిత ప్రాంతాల హక్కుల కోసం నిలబడే స్థితి నుంచి ఆక్రమణదార్ల వైపున నిలిచేవిధంగా మన విదేశాంగ విధానంలో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ఎంతటి మార్పు తీసుకొచ్చిందో వీటన్నిటినీ బట్టి విదితమవుతుంది.

పాలస్తీనియన్లకు సంఘీభావం

ఇజ్రాయిల్ దురాక్రమణ ప్రపంచ శాంతికి ముప్పుగా మారే ప్రమాదకర దశకు చేరుకున్నది. ఇది మరెంత మాత్రం తీవ్రతరమైనా సర్వ వినాశనకరమవుతుంది. వెంటనే కాల్పుల విరమణ చేయాలని కోరుతూ ప్రపంచ వ్యాపితంగా ప్రజలు ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా సమీకృతమవుతున్నారు. ఆయుధాలను తరలించడానికి గానీ, వాటిని చేరవేసే పడవలు రేవులో దిగడానికి గానీ వారు అనుమతించడం లేదు. ఇజ్రాయిలీ యూనివర్సిటీలతో కుదుర్చుకున్న ఒప్పందాలను రద్దు చేసుకోవలసిందిగా తమ దేశంలో విద్యాలయాలపై విద్యార్థులు ఒత్తిడి తెస్తున్నారు. అలాంటి ప్రతిఘటన కార్యక్రమాలను మన దేశంలోనూ బలోపేతం చేయాలి. మన ప్రభుత్వంపై ఇజ్రాయిల్‌కు ఆయుధాల సరఫరా నిలిపివేసి పాలస్తీనియన్లకు సంఘీభావంగా నిలిచే పరిస్థితి తీసుకురావాలి.

(అక్టోబరు2 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

నివాళి

బహుముఖ ప్రజ్ఞాశాలి ఎ.జి.నూరానీ

- సిద్ధార్థ వరదరాజన్

న్యాయ నిపుణుడు, పండితుడు అయిన అబ్దుల్ గఫూర్ నూరానీ (ఎ.జి.నూరానీ) వ్యాసాలు, పుస్తకాలు ఏడు దశాబ్దాలకు పైగా పాఠకులకు సుపరిచితం. 94 ఏళ్ల వయసులో ఈ ఆగస్ట్ 29న ఆయన ముంబైలో మరణించారు. ఆయన మరణంతో భారతదేశం నడిచే విజ్ఞాన సర్వస్వాన్ని (ఎన్సైక్లోపీడియా) కోల్పోయినట్లైంది.

స్వాతంత్ర్య భారతదేశం ఎంతో అత్యుత్తమ మేధావుల్ని తయారు చేసింది. వారిలో నూరానీ విశిష్ట మేధావి. న్యాయ పండితుడు, రాజకీయ విశ్లేషకుడు, మానవ హక్కుల సమర్థకుడు-అందరూ ఆయనలో వున్నారు. చైనా, పాకిస్తాన్‌లతో భారతదేశ సంబంధాలు, జమ్ము కాశ్మీర్ సమస్య, భారత రాజ్యాంగం, బ్రిటిష్ రాజ్యాంగ చరిత్ర, చట్టం యొక్క శాస్త్రీయ అధ్యయనం, హైదరాబాద్, ఇస్లాం, మానవ హక్కులు, రాజకీయ పరీక్షలు, భారత స్వాతంత్ర్య పోరాటం, బాబ్రీ మసీదు, హిందూత్వపై ఆయన పుస్తకాలు, వ్యాసాలు, పుస్తక సమీక్షలలో ప్రతిబింబించే ఆయన పాండిత్యం చాలా విస్తారమైనది. ఆయన ప్రతి పుస్తకం, సాధారణ పాఠకులకు, పండితులకు విలువైన ఆధార గ్రంథాలుగా మారాయి. ఒక స్కాలర్‌గా గఫూర్ భాయ్‌కి కంప్యూటర్లు, ఇంటర్నెట్ గురించి ఏమీ తెలియదు. ఆయనకు టైప్ రైటర్ ఎలా ఉపయోగించాలో కూడా తెలిసేది కాదు. తన వ్యాసాలు మొత్తం చేతితోనే రాశారు. తన ప్రాథమిక పరిశోధనకు అవసరమైన విషయాలకు సంబంధించి అనేక వార్తాపత్రికల కటింగ్స్ సేకరించేవారు. పరిశోధన విస్తృతం కావడంతో ఆయన ఫ్లాట్ ఇరుకుగా మారిపోయింది. దాంతో ఉపయోగం లేదనుకున్న న్యాయ సంబంధిత పుస్తకాలను ఆయన తీసేశారు.

నూరానీ న్యాయవాదిగా శిక్షణ పొందిన తరువాత బొంబాయి హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పని చేశారు. అయితే వాస్తవం చెప్పాలంటే, ఆయన క్రియాశీలకంగా ఉన్న రోజుల్లో కూడా ఎక్కువ కేసులు చేపట్టలేదు. కాలమిస్ట్‌గా, స్కాలర్ గానే ఎక్కువగా కృషి చేశారు. అయితే ఆయన న్యాయవాద వృత్తిలో వున్నప్పుడు, 1960లో షేక్ అబ్దుల్లాను నిర్బంధంలో ఉంచినపుడు ఆయనకు న్యాయవాదిగా పనిచేశారు. నాలుగు దశాబ్దాలకుపైగా నూరానీ పాత్రికేయ ప్రపంచానికి చాలా దగ్గరయ్యారు. ఆయన ఫ్రాంక్ మోరేస్ నిర్వహణలోని 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' కోసం క్రమం తప్పకుండా రాశాడు. 1990ల చివరి వరకు సి.ఆర్.ఇరానీ 'ద స్టేట్స్‌మ్యాన్'లో నూరానీ వ్యాసాల్ని ప్రచురించారు. నూరానీ 1960ల నుండి బొంబాయి, ఢిల్లీ, చెన్నై, కలకత్తా లోని అగ్రశ్రేణి సంపాదకులందరితోనూ కలిసి పోయారు. అయితే చాలా మందితో విభేదించారు కూడా.

బహుశా 1997లో అనుకుంటూ 'యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ ఎగైనెస్ట్ టార్చర్' మీద ప్రెస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా నిర్వహించిన వర్క్‌షాప్‌లో నేను మొదటిసారిగా నూరానీని కలిశాను. ఆ తరువాత కాలంలో ఆయన తరచుగా ఢిల్లీ సందర్శించిన సందర్భాల్లో మా స్నేహం మరింతగా పెరిగింది. నేను ఆయనలో చూసిన మరొక కోణం, ఆయనకు ఆహారం పట్ల మక్కువ ఎక్కువ. కబాబ్లీ, కొర్మా కోసం ఆయనతో కలిసి అనేకసార్లు పాత ఢిల్లీ వీధుల్లో సంచరించే అదృష్టం నాకు దక్కింది.

పదునైన మాటలు, పదునైన కలం ఆయనకు అన్ని వైపుల నుండి అనేకమంది శత్రువులను తయారు చేశాయి. గత 2 సంవత్సరాల క్రితం వరకు అంటే ఆయన అనారోగ్యం పాలయ్యే వరకు మన దేశంలో 'ఫ్రంట్‌లైన్'కు, పాకిస్తాన్ లో 'డాన్' కు రాయడానికే పరిమితమయ్యారు. ఆ తరువాత తను రాయాలనుకున్న పుస్తకాల కోసమే శక్తిని పూర్తిగా ఉపయోగించాల్సి వచ్చింది.

('ద వైర్' సౌజన్యంతో)

విశాఖ స్టీల్ కాంట్రాక్ట్ కార్మికుల పోరాట విజయం

విశ్లేషణ



సిహెచ్. నరసింగరావు

> విశాఖ స్టీల్‌ప్లాంట్‌లోని పర్మినెంట్, కాంట్రాక్ట్ లేబర్, అధికారులు ఐక్యంగా పోరాడటం వల్లే ప్రైవేటీకరణ నేటి వరకు ఆగింది. ఈ ఉద్యమంలో కాంట్రాక్ట్ కార్మికులు అన్ని సమ్మెలు, పోరాటాల్లో నూటికి నూరు శాతం పాల్గొన్నారు. కార్మిక వర్గానికి రాష్ట్ర వ్యాప్తంగా మద్దతు లభించింది. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలో నిలుపుకోవడమే తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం. 32 మంది ప్రాణ బలిదానంతో నాడు సాధించుకున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను...నేడు ప్రైవేట్ చేయాలనే బిజెపి కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలను... ఇప్పటి వరకూ అడుగడుగునా అడ్డుకోవడం జరిగింది. ఎన్నికల ముందు తెలుగుదేశం నాయకత్వంలో విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్ కాకుండా కాపాడతామని చేసిన వాగ్దానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రజలంతా కోరుకుంటున్నారు. ఆ బాధ్యత తెలుగుదేశం ప్రభుత్వం నెరవేర్చాలి.

అక్టోబర్ 2న విశాఖ రీజనల్ లేబర్ కమిషనర్ సమక్షంలో విశాఖ స్టీల్ కాంట్రాక్ట్ కార్మికులకు 'యథా స్థితి'ని కొనసాగిస్తామని యాజమాన్యం అంగీకరించి మినిట్స్‌పై సంతకాలు చేసింది. మూడోసారి బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుండి 30 శాతం కాంట్రాక్ట్ కార్మికులను తొలగిస్తామని ప్రకటించారు. మన రాష్ట్రానికి చెందిన స్టీల్ సహాయ మంత్రి శ్రీనివాస వర్మ విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో కార్మికులు ఎక్కువగా ఉన్నారని, వారిని తొలగించాలని నిర్ణయించినట్లు ఇటీవల ప్రకటించారు. స్టీల్ సహాయ కార్యదర్శి విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో రెండు రోజులు అవిశ్రాంతంగా సమావేశాలు జరిపారు. విశాఖ స్టీల్ లోని ప్రతి విభాగంలోనూ ఎంత మంది కార్మికులను తొలగించాలో ఆ విభాగాల అధిపతులకు ఆదేశాలిచ్చారు. కాంట్రాక్ట్ లేబర్‌ను తొలగించడం వల్ల ఉత్పత్తి ఆగిపోతుందని అధికారులు అభ్యంతరం తెలిపారు. ఉత్పత్తి ఆగినా కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే తొలగించాలని ఆదేశాలిచ్చారు. కాంట్రాక్టర్ల సమావేశాలు జరిపి కాంట్రాక్ట్ కార్మికులను తొలగించాలని, నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అది సాధ్యం కాదని, కాంట్రాక్టర్లు కార్మికులను తొలగించడానికి నిరాకరించారు. సెక్యూరిటీ (సి.ఐ.ఎస్.ఎఫ్) అధికారులకు తొలగించే కార్మికుల పేర్లు ఇచ్చి గేట్ పాసులు ఆపేయాలని సెప్టెంబర్ 28న ఢిల్లీ నుండి వచ్చిన స్టీల్ సహాయ కార్యదర్శి ఆదేశించారు. అదే రోజు సాయంత్రం ట్రేడ్ యూనియన్లు సమావేశమై ప్రభుత్వ నిర్ణయాన్ని ఎదిరించాలని, అన్ని విధాల నిరసన తెలియజేయాలని భారీ కార్యక్రమం చేపట్టారు. దీనితో ప్రభుత్వం తోక ముడిచింది. కార్మికులను సెప్టెంబర్ 30 (సోమవారం) నుండి 4 వేల మంది కార్మికులను ఆపాలనే నిర్ణయం ఆగిపోయింది. అయితే ఈ 4 వేల మందికి ఇప్పుడున్న పసుపు గేట్‌పాసుల బదులు తెల్ల గేట్‌పాసులు ఇవ్వాలని యాజమాన్యం పాసులు తయారు చేసింది. తెల్ల పాసులకు వ్యతిరేకంగా అక్టోబర్ ఒకటవ తేదీన 10 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు స్టీల్‌ప్లాంట్‌లోని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఇ.డి) కార్యాలయాన్ని ముట్టడించారు. ఉదయం నుంచి రాత్రి 1.00 గంట వరకూ కార్మికులు పురుషులు, మహిళలతో సహా కార్యాలయం దగ్గరే కదలకుండా కూర్చున్నారు. ఆ రాత్రి జరిగిన అఖిలపక్ష కాంట్రాక్ట్ కార్మికుల సమావేశంలో అక్టోబర్ 2న స్టీల్‌ప్లాంట్ ఎదురుగా ఉన్న కూర్మన్నపాలెం జాతీయ హైవేనీ దిగ్బంధం చేయాలని పిలుపునిచ్చారు. పర్మినెంట్ కార్మికులంతా ఈ ఉద్యమానికి సంపూర్ణంగా మద్దతు తెలియజేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు బాసటగా నిలుచున్నారు. హైవేలో జరిగిన రాస్తారోకోలో పర్మినెంట్ కార్మికులతో సహ పాల్గొన్నారు. దీనితో విశాఖ స్టీల్ యాజమాన్యం దిగొచ్చి అక్టోబర్ 2న సాయంత్రం యథా స్థితిని కొనసాగిస్తామని, ప్రస్తుత గేట్‌పాసులనే తిరిగి జారీ చేస్తామని యాజమాన్యం ఒప్పందం చేసింది. ఇది కాంట్రాక్ట్ కార్మికుల పోరాట ఫలితంగా సాధించిన అపూర్వ విజయం.

విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఆధునిక సాంకేతిక నైపుణ్యంతో స్టీల్ ఉత్పత్తి అవుతున్నది. దేశంలోని మిగిలిన అన్ని స్టీల్‌ప్లాంట్ల కంటే నాణ్యమైన స్టీల్ ఇక్కడే లభిస్తుంది. విశాఖ స్టీల్ అధిక రేటుతో మార్కెట్‌లో అమ్ముడుపోతుంది. స్టీల్ ఉత్పత్తిలో కాంట్రాక్ట్ కార్మికులు గణనీయమైన పాత్ర వహిస్తున్నారు. అతి కష్టమైన, కీలకమైన పనుల్లో కూడా కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తుంటారు. కోక్ ఓవెన్ విభాగంలో అత్యంత వేడిలో నిరంతర మంటల మధ్య కార్మికులు తమ శ్రమను ధారపోస్తుంటారు. బ్లాస్ట్ ఫర్నిష్ లాంటి అనేక విభాగాల్లో కూడా అతి కష్టమైన పనులను అనుభవంలో కాంట్రాక్ట్ కార్మికులు పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్నారు. కానీ జీతం కనీసం మూడు రెట్లు తేడా ఉంటుంది. అందువల్లనే కాంట్రాక్టర్లు మారినా కార్మికులను మార్చకుండా సిఐటియు పోరాట ఫలితంగా గత 30 సంవత్సరాలకు పైగా కాంట్రాక్ట్ కార్మికులు ఉద్యోగాల్లో కొనసాగుతున్నారు. స్టీల్ ఉత్పత్తి జరగాలంటే ఈ కార్మికులు తప్పని సరిగా పనిచేయాలి. కానీ కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రెండు బ్లాస్ట్ ఫర్నిష్‌లను నిలుపుదల చేసింది. ఆరు మిల్స్‌లో ఐదు మిల్స్‌కు పని లేకుండా పోయింది. ఉత్పత్తి జరిగితే దేశంలో అన్ని స్టీల్‌ప్లాంట్ల కంటే అధిక లాభాలు సాధించగల శక్తి విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ఉంది. కానీ కేంద్ర బిజెపి ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఉత్పత్తి జరగకుండా నష్టాల్లోకి నెట్టాలని కుట్ర చేస్తున్నది. దేశంలోని మిగిలిన స్టీల్‌ప్లాంట్ల కంటే కాంట్రాక్ట్ కార్మికులు, పర్మినెంట్ కార్మికులు కూడా తక్కువ మందే పని చేస్తున్నారు. గత 5 సంవత్సరాల నుండి పర్మినెంట్ ఉద్యోగులు, ఆఫీసర్లు 5 వేల మందికి పైగా రిటైరయ్యారు. వారి స్థానంలో ఒక్కర్ని కూడా కొత్త వారికి ఉద్యోగాలివ్వలేదు. వారి పనులను కూడా నేడు కాంట్రాక్ట్ కార్మికులే చేస్తున్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ కోసం 20 వేల ఎకరాల భూములను 16 వేల రైతు కుటుంబాల నుంచి ప్రభుత్వం సేకరించింది. 64 గ్రామాల్లోని నిర్వాసితుల్లో నేటికీ 8 వేల మంది పైగా నిర్వాసితులకు ఒక్కసారి కూడా పర్మినెంట్ ఉద్యోగం రాలేదు. తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులలో అత్యధిక మంది నిర్వాసితులే. కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను ఎలా తొలగిస్తారు? ఇది పూర్తి చట్ట వ్యతిరేకం. తాత్కాలికంగా కొన్ని విభాగాలు మూసేసినా విశాఖ స్టీల్‌ప్లాంట్ సమర్థవంతంగా నడవాలంటే ఉత్పత్తి వేగంగా పెంచడం అనివార్యం. ఇదే విషయాన్ని అక్టోబర్ 3న బెంగళూరులో కేంద్ర స్టీల్ మంత్రి కుమారస్వామి ప్రకటించారు. ఉత్పత్తి యథాస్థితికి కొనసాగిస్తామని ఒకవైపు స్టీల్ మంత్రి ప్రకటిస్తూ కాంట్రాక్ట్ కార్మికులను ఎలా తొలగిస్తారు? సెయిల్ (బిలాయ్, బొకారో, దుర్గాపూర్, రూర్కెలా, సేలం) అన్నింటిలో కలిపి 54,830 మంది పర్మినెంట్ కార్మికులు పనిచేస్తున్నారు. సెయిల్ ఉత్పత్తి 19.63 మిలియన్ టన్నులు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తి 7.3 మిలియన్ టన్నులకు 20,393 మంది పని చేయాలి. కానీ నేడు 9,510 మంది మాత్రమే పని చేస్తున్నారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు లేకపోవడమే ఏకైక ప్రధాన సమస్య. దేశంలోని అన్ని ప్రభుత్వ రంగ, ప్రైవేట్ స్టీల్ ప్లాంట్లకు సొంత ఇనుప ఖనిజ గనులున్నాయి. మన దేశంలో సమృద్ధిగా ఇనుప ఖనిజం లభిస్తుంది. కానీ విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్ చేయాలనే దురుద్దేశంతో గత ప్రభుత్వాలన్నీ సొంత గనులు కేటాయించలేదు. బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండీ మరింత దూకుడుగా ప్రైవేటీకరణ విధానాలు అమలు చేస్తున్నది. 2021 కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను నూరు శాతం అమ్మేయాలని నిర్ణయించిన సంవత్సరంలో కూడా రూ. 945 కోట్లు విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు నికర లాభాలొచ్చాయి. అన్ని ప్రభుత్వ రంగ పరిశ్రమలను అమ్మివేస్తాం లేదా మూసివేస్తామని కేంద్ర బిజెపి ప్రభుత్వం పార్లమెంట్‌లో పదేపదే ప్రకటించింది. దక్షిణ కొరియాకు చెందిన పోస్కోతో కోవిడ్ కాలంలో ఆన్‌లైన్ ఒప్పందం చేశారు. విదేశీ కంపెనీలకు విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను అమ్మడం దేశభక్తా? విశాఖ స్టీల్‌ప్లాంట్‌లోని పర్మినెంట్, కాంట్రాక్ట్ లేబర్, అధికారులు ఐక్యంగా పోరాడటం వల్లే ప్రైవేటీకరణ నేటి వరకు ఆగింది. ఈ ఉద్యమంలో కాంట్రాక్ట్ కార్మికులు అన్ని సమ్మెలు, పోరాటాల్లో నూటికి నూరు శాతం పాల్గొన్నారు. కార్మికవర్గానికి రాష్ట్ర వ్యాప్తంగా మద్దతు లభించింది.

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలో నిలుపుకోవడమే తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం. 32 మంది ప్రాణ బలిదానంతో నాడు సాధించుకున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను... నేడు ప్రైవేట్ చేయాలనే బిజెపి కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలను...ఇప్పటి వరకూ అడుగడుగునా అడ్డుకోవడం జరిగింది. ఎన్నికల ముందు తెలుగుదేశం నాయకత్వంలో విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్ కాకుండా కాపాడతామని చేసిన వాగ్దానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రజలంతా కోరుకుంటున్నారు. ఆ బాధ్యత తెలుగుదేశం ప్రభుత్వం నెరవేర్చాలి. విశాఖ స్టీల్‌ప్లాంట్ కార్మికులు, ఉత్తరాంధ్ర ప్రజలు విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలో కొనసాగించడానికి ఎటువంటి త్యాగానికైనా సిద్ధపడతారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తుంచుకోవాలి.

/ వ్యాసకర్త సిఐటియు ఎ.పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి /

మాజీ ఎస్పీ విజయ్ పాల్‌కు సుప్రీం ముందస్తు బెయిల్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

టిడిపి ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ (కస్టడీలో చిత్రహింసలు) కేసులో మాజీ ఐపిఎస్ అధికారి విజయ్ పాల్‌కు అత్యున్నత న్యాయస్థానం ముందస్తు బెయిల్‌ను మంజూరు చేసింది. అలాగే ఏపి ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసి, నాలుగు వారాల్లో సమాధానం దాఖలు చేయాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ కేసులో మాజీ ఐపీఎస్ అధికారి విజయ్ పాల్ ముందస్తు బెయిల్‌ను హైకోర్టు సెప్టెంబర్ 24న తిరస్కరించింది. దీంతో విజయ్ పాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని సుప్రీంకోర్టును అభ్యర్థించారు. దీంతో ఈ పిటిషన్ శుక్రవారం సుప్రీం కోర్టులో న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ ప్రసన్న బి వరాలే ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా పిటిషనర్ తరపు సీనియర్ న్యాయవాదులు అభిషేక్ మను సింఘ్వీ, సిద్ధార్థ దవే వాదనలు వినిపించారు. విజయ్ పాల్‌కు బెయిల్ మంజూరు చేయాలని కోరారు. సీనియర్ న్యాయవాదులు లేవనెత్తిన అంశాల ఆధారంగా మాజీ ఐపిఎస్ అధికారి విజయ్ పాల్‌కు ముందస్తు బెయిల్‌ను సుప్రీం కోర్టు ధర్మాసనం మంజూరు చేసింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని ప్రభుత్వానికి సూచించింది. అలాగే విజయ్ పాల్ కూడా విచారణకు సహకరించాలని ఆయనకు సూచించింది.

దీంతో పాటు ప్రతివాదిగా ఉన్న ఏపి ప్రభుత్వానికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో సమాధానం దాఖలు చేయాలని ఆదేశించింది. మరోవైపు ఒక వ్యక్తికి సంబంధించిన బెయిల్ పిటిషన్ వాదించడానికి ఇద్దరు సీనియర్ న్యాయవాదులా? అంటూ విజయ్ పాల్ తరపు సీనియర్ న్యాయవాదులు అభిషేక్ మను సింఘ్వీ, సిద్ధార్థ దవేలను ఉద్దేశించి ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఇద్దరు సీనియర్లు సరిపోతారా? అంటూ వ్యాఖ్యానించింది.

అధికారిక నివాసం ఖాళీ చేసిన కేజ్రీవాల్

న్యూఢిల్లీ : ముఖ్యమంత్రి పదవికి గత నెలలో రాజీనామా చేసిన ఆమాద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ తన అధికారిక నివాసమైన నార్త్ ఢిల్లీ సివిల్‌లైన్స్‌లోని 6, ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్ రెసిడెన్స్‌ను శుక్రవారం నాడు ఖాళీ చేశారు.

లుటియంస్ జోన్‌కు ఆయన మకాం మారుస్తున్నారు. ఇక నుంచి మండి హౌస్ సమీపంలోని ఫిరోజ్‌షా రోడ్డులో ఉన్న పంజాబ్ రాజ్యసభ ఎంపి అశోక్ మిట్టల్ అధికారిక నివాసంలో కేజ్రీవాల్ కుటుంబ సభ్యులు ఉండనున్నారు. ఈ బంగ్లా రవిశంకర్ శుక్లా లేన్‌లోని ఆప్ ప్రధాన కార్యాలయానికి సమీపంలో ఉంది. తన ఇంటిని కేజ్రీవాల్ నివాసంగా ఎంచుకోవడం పట్ల మిట్టల్ సంతోషం వ్యక్తం చేశారు.

స్వదేశీ ఆయుధ వ్యవస్థలే ముఖ్యం : వాయుసేన చీఫ్

న్యూఢిల్లీ : ప్రపంచ ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో భద్రత దళాల వద్ద దేశీయ తయారీ ఆయుధ వ్యవస్థలు ఉండటమే చాలా ముఖ్యమని వాయుసేన చీఫ్, ఎయిర్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ శుక్రవారం వెల్లడించారు. వాస్తవాధీన రేఖ వెంబడి చైనా శరవేగంగా మౌలిక వసతులు, నిర్మాణాలు చేపడుతోందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో భారత్ కూడా అదే స్థాయిలో వేగంగా సరిహద్దుల వద్ద సౌకర్యాలను అప్‌గ్రేడ్ చేస్తోందన్నారు. 2047 నాటికి భారత దళాల వద్ద పూర్తిగా దేశీయ ఆయుధాలే ఉండాలని సింగ్ సూచించారు. ఎయిర్ ఫోర్స్‌డే రానున్న నేపథ్యంలో ఆయన ప్రెస్‌కాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాలను వెల్లడించారు. ఇప్పటికే రష్యా నుంచి మూడు యూనిట్ల ఎస్-400 వ్యవస్థలు దిగుమతి అయ్యాయని, వచ్చే ఏడాది మిగిలినవాటిని కూడా అందజేస్తామని మాస్కో చెప్పినట్లు ఎపి సింగ్ వెల్లడించారు. 114 మల్టీరోల్ ఫైటర్ జెట్ల కొనుగోళ్లపై స్పందిస్తూ.. 'మనం ఏ మార్గంలో కొనాలన్నది నిర్ణయించుకోవాల్సి ఉంది. ప్రస్తుతం మనం 114 విమానాల కోసం డిఏపి-2020 అంశాన్ని చూస్తున్నాం.

కానీ, వాటిని దేశీయంగా తయారుచేస్తే బాగుంటుందని భావిస్తున్నామ'ని ఆయన చెప్పారు. తూర్పు లడ్డాఖ్‌లో పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వాయుసేన చీఫ్ పేర్కొన్నారు. మనకు నయోమాలో సరికొత్త ఎయిర్ ఫీల్డ్‌లు అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటికే మనకు ఉన్న సామర్థ్యాలను బలోపేతం చేసుకొన్నాం. సెంట్రల్ సెక్టార్‌లో ఎయిర్ ఫీల్డ్‌లను అప్‌గ్రేడ్ చేస్తున్నామన్నారు.

కాంగోలో పడవ బోల్తా పడి 87 మంది మృతి

గోమా : కాంగోలోని కివూ చెరువులో ఒక పడవ (ఫెర్రీ) మునిగి గురువారం 87 మంది చనిపోయారు. స్థానిక అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం..దక్షిణ కివూ ప్రావిన్స్‌లోని మినొవా పట్టణం నుండి వస్తున్న ఈ ఫెర్రీ ఉత్తర కివూ రాజధాని గోమా శివార్లలో కిటుకు ఓడరేవుకు సమీపంలో బోల్తా పడింది. మరో 78 మంది ఆచూకీ తెలియకుండా పోయారు. వెలికితీసిన 87 మృతదేహాలను పోస్టుమార్టం కోసం గోమాలోని ఆస్పత్రికి తరలించారు. బతికి బయటపడిన మరో 9 మందిని కూడా ఆస్పత్రిలో చేర్చారు.

మొత్తంగా బోటులో ఎంతమంది వున్నారన్నది తెలియరాలేదు. కానీ బోటు ఓవర్‌లోడ్ కారణంగానే మునిగిపోయినట్లు సమాచారం. ఓడరేవుకు 700మీటర్ల దూరంలో వుండగా, ఒక్కసారిగా వచ్చిన నీటి కుదుపునకు బోటు తట్టుకోలేకపోయి తిరగబడిందని కిటుకు పోర్ట్ సిబ్బంది చెప్పారు.

మహారాష్ట్ర సచివాలయంలో కలకలం

- మూడో అంతస్తు నుండి దూకిన డిప్యూటీ స్పీకర్
- మరో ముగ్గురు సభ్యులు కూడా

ముంబయి : మహారాష్ట్ర సెక్రటేరియట్‌లో శుక్రవారం అనూహ్యమైన సన్నివేశాలు చోటు చేసుకున్నాయి. ఎస్‌టి కేటగిరీలోకి ఒక కమ్యూనిటీని చేరుస్తున్నందుకు నిరసనగా మహారాష్ట్ర డిప్యూటీ స్పీకర్ నరహరి జిర్వాల్, మరో ముగ్గురు ఎంఎల్‌ఎలు అకస్మాత్తుగా రాష్ట్ర సచివాలయం మూడో అంతస్తు నుండి కిందకు దూకారు. అయితే మొదటి అంతస్తు వద్ద వున్న సేఫ్టీ నెట్‌లో వారు పడడంతో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. ప్రమాదాలు నివారించేందుకు 2018లో ఈ నెట్‌ను ఏర్పాటు చేశారు.

అజిత్ పవార్ గ్రూప్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి)కి చెందిన జిర్వాల్, బిజెపి ఎంపి సహా ముగ్గురు సభ్యులు సెక్రటేరియట్ భవనం పై నుండి దూకాలని నిర్ణయించుకున్నారు. ధన్‌గడ్ కమ్యూనిటీని ఎస్‌టి కేటగిరీలో చేర్చాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. దీన్ని వారు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. నెట్‌లోకి పడిన తర్వాత వారు తిరిగి వెనక్కి వెళ్ళేందుకు చేస్తున్న ప్రయత్నాలు వీడియోలో కనిపిస్తున్నాయి.

అంతకుముందు కొంతమంది గిరిజన ఎంఎల్‌ఎలు సచివాలయమైన మంత్రాలయ కాంప్లెక్స్‌లో కేబినెట్ సమావేశం జరుగుతుండగా నిరసన నిర్వహించారు.

సచివాలయంలోని సేఫ్టీ నెట్‌లో పడ్డ నాయకులను రక్షించేందుకు ప్రయత్నిస్తున్న పోలీసులు (ఇన్‌సెట్‌లో డిప్యూటీ స్పీకర్ నరహరి)

రాష్ట్రంలోని ధనగడ్ కమ్యూనిటీ ప్రస్తుతం ఇతర వెనుకబడిన తరగతులు (ఒబిసి) కేటగిరీలో వుంది. తమన ఎస్‌టి కేటగిరీలో చేర్చాలని ఆ సభ్యుల్లో కొంతమంది డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేస్తున్నారు. అనేక రాష్ట్రాల్లో ధన్‌గడ్‌లు ఎస్‌టిలుగా వున్నారని, తమను కూడా అందులో చేర్చాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ అంశంపై అధికార కూటమిలోనే అసంతృప్తులు చెలరేగడంతో రాష్ట్రంలో రాజకీయ దుమారం చెలరేగింది.

రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తేయండి

- ఎన్‌సిపి అధినేత శరద్ పవార్

ముంబయి : మహారాష్ట్రలో విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిలకు ప్రస్తుతం ఉన్న 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచేందుకు రాజ్యాంగ సవరణను తీసుకురావాలని ఎన్‌సిపి (ఎస్‌పి) నేత శరద్ పవార్ శుక్రవారం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోటా కోసం ఉద్యమం చేస్తున్న మరాఠాలకు రిజర్వేషన్లు మంజూరు చేసే సమయంలో ఇతర వర్గాల రిజర్వేషన్లకు భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రిజర్వేషన్లపై పరిమితి 50 శాతం ఉందన్నారు. కాగా, తమిళనాడులో 78 శాతం (వివిధ వర్గాలకు కోటా) ఉంటే, మహారాష్ట్రలో 75 శాతం రిజర్వేషన్లు ఎందుకు ఉండకూడదని ఆయన ప్రశ్నించారు. ఇక్కడ కూడా కోటా పరిమితిని పెంచేందుకు కేంద్రం రాజ్యాంగ సవరణను తీసుకొస్తే దానిని తాము స్వాగతిస్తామని శరద్ పవార్ అన్నారు. ఎన్నికల నేపథ్యంలో ప్రతిపక్ష కూటమి మహావికాస్ అఘాడి (ఎంవిఎ) నేతల మధ్య సీట్ల పంపకంపై చర్చలు వచ్చేవారం కూడా కొనసాగుతాయన్నారు. వీలైనంత త్వరగా చర్చలు పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. ప్రభుత్వంలో మార్పు తీసుకురావడానికి ప్రజలు సానుకూలంగా ఉన్నారని, తాము వారి మనోభావాలను గౌరవిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాకర్షక పథకాలతో వరాల జల్లు కురిపిస్తూనే ఇతర కార్యక్రమాలకు రావాల్సిన నిధులను పక్కదారి పట్టిస్తోందని ఆరోపించారు. అయితే కాంగ్రెస్ ఇప్పటికే సార్వత్రిక సమరం కోసం భారీ హామీలతో మేనిఫెస్టో విడుదల చేసింది. కేంద్రంలో తాము అధికారంలోకి వస్తే విద్య, ఉద్యోగ రంగాల్లో ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిల రిజర్వేషన్లపై ప్రస్తుతం అమల్లో ఉన్న 50 శాతం పరిమితిని పెంచేలా రాజ్యాంగ సవరణ చేపడతామని హామీ ఇచ్చింది. ఆర్థికంగా వెనకబడిన తరగతులకు (ఇడబ్ల్యుఎస్) అందించే 10 శాతం కోటాను అన్ని కులాలు, వర్గాల వారికి ఎలాంటి వివక్ష లేకుండా అమలు చేస్తామని తెలిపింది.

ఎస్‌సిల ఉప వర్గీకరణ తీర్పుపై రివ్యూ పిటిషన్లు కొట్టివేత

న్యూఢిల్లీ : ఎస్‌సి, ఎస్‌టి రిజర్వేషన్ల ఉప వర్గీకరణను ఆమోదిస్తూ ఇచ్చిన తీర్పును సమీక్షించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఈ ఏడాది ఆగస్టులో ఉప వర్గీకరణకు సర్వోన్నత న్యాయస్థానం ఆమోదముద్ర వేసిన సంగతి తెలిసిందే. తీర్పును సమీక్షించాలంటూ 10 పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిపై శుక్రవారం విచారణ జరిగింది. 'పిటిషన్లు అన్నింటినీ పరిశీలించాం. తీర్పును సమీక్షించాల్సిన పరిస్థితులు కనిపించలేదు. అందుకే వాటిని కొట్టేస్తున్నాం' అని కోర్టు పేర్కొంది.

పేట్రేగిపోతున్న ఇజ్రాయిల్

- లెబనాన్‌పై రాక్షసంగా బాంబు దాడులు
- 12 లక్షల మంది నిరాశ్రయులు
- ఇజ్రాయిల్‌పై దాడిని సమర్థించుకున్న ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ

బీరుట్ : అమెరికా అండ చూసుకుని పేట్రేగిపోతున్న యూదు దురహంకారు నెతన్యాహు ప్రభుత్వం దక్షిణ లెబనాన్‌పై రాక్షస బాంబు దాడులను మరింత తీవ్రతరం చేసింది. కొత్త ప్రాంతాలకు విస్తరించాలని చూస్తోంది. గత వారం రోజుల్లో ఇజ్రాయిల్ దాడుల్లో వెయ్యిమందికిపైగా మరణించారు, 12 లక్షల మంది దాకా నిరాశ్రయులయ్యారు. అలాగే ఇరాన్ చమురు క్షేత్రాలపై దాడులు చేసే విషయమై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహు చర్చించారు. యుద్ధాన్ని విస్తరించే ఆలోచనలు ఒక వైపు చేస్తూ, మరో వైపు ఇది పశ్చిమాసియా అంతటికీ విస్తరిస్తుందని తాను విశ్వసించడం లేదని బైడెన్ తనను కలిసిన మీడియాతో అన్నారు. . ఇజ్రాయిల్‌పై గతేడాది అక్టోబరు 7న హమాస్ జరిపిన దాడి చట్టబద్ధమైనదేనని ఇరాన్ మత పెద్ద ఆయతుల్లా అలీ ఖమేని శుక్రవారం స్పష్టం చేశారు. తన మిత్రుడైన హిజ్బుల్లా చీఫ్ నస్రల్లా హత్యకు ప్రతీకారంగా ఇరాన్ అక్టోబరు1న ఇజ్రాయిల్‌పై జరిపిన క్షిపణి దాడి చట్టబద్ధమైనదేనని ఆయన చెప్పారు. ఇజ్రాయిల్ పాల్పడే పలు నేరాలు, దురాగతాలకు ఇదొక చిన్న శిక్ష మాత్రమేనని వ్యాఖ్యానించారు. ఇజ్రాయిల్‌ను ప్రతిఘటించే విషయంలో వెనక్కి తగ్గేది లేదని తేల్చి చెప్పారు. సాధారణంగా బహిరంగంగా కనిపించని ఖమేని శుక్రవారం ఇరాన్ రాజధాని టెహరాన్‌లో ప్రార్ధనల సందర్భంగా 40నిముషాల సేపు ప్రసంగించారు. ఇజ్రాయిల్‌పై మంగళవారం ఇరాన్ క్షిపణులతో జరిపిన దాడిని ప్రశంసించారు. ఇరాన్ సాయుధ బలగాలు మంచి పనిచేశాయని కితాబిచ్చారు. అవసరమనుకుంటే భవిష్యత్తులో కూడా మళ్ళీ ఇటువంటి దాడి జరుగుతుందని హెచ్చరించారు. అంతకుముందు ఇటీవల ఇజ్రాయిల్ దాడుల్లో మరణించిన హిజ్బుల్లా నేత హసన్ నస్రల్లా స్మృత్యర్థం ఒక కార్యక్రమాన్ని నిర్వహించారు. అధ్యక్షుడు మసూద్ పెజెషికాన్, రివల్యూషనరీ గార్డ్స్ జనరల్స్ సహా ఇరాన్ ఉన్నతాధికారులు పలువురు దీనికి హాజరయ్యారు. హిజ్బుల్లా చీఫ్ నస్రల్లా భౌతిక కాయాన్ని తాత్కాలికంగా సమాధి చేసినట్లు హిజ్బుల్లా సన్నిహిత వర్గాలు తెలిపాయి. గాజా, లెబనాన్‌లో కాల్పుల విరమణకు జరిగే ప్రయత్నాలకు ఇరాన్ మద్దతునిస్తుందని ఇరాన్‌విదేశాంగ మంత్రి అబ్బాస్ అరగచ్చి చెప్పారు. ముందుగా లెబనాన్ ప్రజల హక్కులను గౌరవించాలని, తర్వాత హిజ్బుల్లా ప్రతిఘటనను ఆమోదించాలని, గాజా విషయంలోకూడా అంతేనని చెప్పారు. బీరుట్‌లో పర్యటన సందర్భంగా ఆయన మాట్లాడారు.

లెబనాన్‌లో ఇజ్రాయిల్ దాడులు మొదలైన తర్వాత మొదటిసారిగా ఐక్యరాజ్య సమితి సహాయ సామాగ్రితో విమానం లెబనాన్‌ను చేరుకుంది. వైద్య సరఫరాలతోకూడిన ఈ విమానంలో 30టన్నుల సర్జికల్ సామాను, వేలాదిమందికి చికిత్సనందించేందుకు అవసరమైన సామాగ్రి వున్నాయి. ఒకటి రెండు రోజుల్లో మరిన్ని విమానాలు రానున్నాయి.

క్రాసింగ్ కటాఫ్ !

కాగా తాజాగా ఇజ్రాయిల్ జరిపిన దాడితో సిరియాలోకి ప్రవేశించేందుకు కీలకమైన క్రాసింగ్ మూసుకుపోయింది. శుక్రవారం నాటి వైమానిక దాడిలో లెబనాన్, సిరియాలను కలిపే ప్రధాన హైవే తెగిపోయింది. రోడ్డుకు రెండువైపులా పెద్ద పెద్ద గోతులు పడ్డాయి. దాంతో కార్లు నడిచేందుకు ఏ మాత్రమూ అనువుగా లేకుండా పోయింది. ఫలితంగా మాస్నా సరిహద్దు క్రాసింగ్ వద్దకు కాలినడకనే చేరుకోవాల్సి వస్తోంది. గత రెండు వారాల్లో సిరియాలోకి వేలాదిమంది ప్రజలు యుద్ధ భయంతో లెబనాన్ నుండి పారిపోయి ఈ క్రాసింగ్ ద్వారానే వచ్చారు. ఇజ్రాయిల్ నిరంతరంగా బాంబు దాడులకు దిగుతుండడంతో బీరుట్ దక్షిణ శివార్లలోని ఆస్పత్రితో సహా మూడు ఆస్పత్రులు వైద్య సేవలను నిలిపివేశాయి. ఈ మేరకు సంబంధిత వర్గాలు ప్రకటన చేశాయి. మరోవైపు పదాతిదాడుల్లో ఇప్పటివరకు దాదాపు 250మంది హిజ్బుల్లా ఫైటర్లను చంపేశామని ఇజ్రాయల్ మిలటరీ చెప్పింది.

నిశితంగా గమనిస్తున్నాం

పశ్చిమాసియాలో వేగంగా చోటు చేసుకుంటున్న పరిణామాలను భారత్ నిశితంగా పరిశీలిస్తోందని భారత ప్రభుత్వం తెలిపింది. అయితే చమురు ధరల పట్ల అనవసరంగా ఆందోళన చెందడం లేదని ఆర్థిక మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. ఒకవేళ అలాంటి పరిస్థితి ఎదురైతే ఎదుర్కొనడానికి ప్రభుత్వం వద్ద మార్గాలు వున్నాయని తెలిపాయి.

గాజా,లెబనాన్‌లలో రక్తపాతాన్ని ఆపండి

- ఇజ్రాయిలీ కమ్యూనిస్టు పార్టీ

టెల్ అవీవ్ : గాజా, లెబనాన్‌లలో రక్త పాతాన్ని ఆపాలని ఇజ్రాయిలీ కమ్యూనిస్టు పార్టీ ఎంపీలు డిమాండ్ చేశారు. మూడు దశాబ్దాలకు పైగా లెబనీస్ హిజ్బుల్లా ఉద్యమానికి నాయకత్వం వహించిన హసన్ నస్రల్లా హత్యతో హిజ్బుల్లాల పని అయిపోయిందని ఎవరైనా అనుకుంటే అదొక భ్రమ. 32 సంవత్సరాల క్రితం ఇజ్రాయిల్ హిజ్బుల్లా సహ వ్యవస్థాపకుడు అబ్బాస్ ముసావిని చంపినప్పుడు ఇజ్రాయిల్ మీడియా హిజ్బుల్లా శకం ముగిసిందని వ్యాఖ్యానాలు చేసింది. కానీ, వాస్తవమేమిటి? హిజ్బుల్లాలు కానీ, హమాస్ కానీ కొనసాగడమే కాదు, మరింత బలపడ్డాయి. అలాగే పాలస్తీనా సీనియర్ నాయకులను గత కొన్ని దశాబ్దాలుగా ఇజ్రాయిల్ ప్రభుత్వాలు హత్య గావిస్తూ వస్తున్నాయి. అంతమాత్రం చేత పాలస్తీనా ఉద్యమం ఆగిపోయిందా? అని వారు ప్రశ్నించారు. రాజకీయంగా సమస్యను పరిష్కరించుకోవాలే తప్ప మిలిటరీతో పరిష్కరిస్తామనుకోవడం అవివేకం. లెబనాన్‌పై దాడులు తీవ్రతరం చేశాక ఇజ్రాయిల్ ఉత్తర, మధ్య ప్రాంత వాసులకు శాంతి లేదు. భద్రత లేదు. ఎప్పుడు ఎటువైపు నుంచి రాకెట్లు దాడి చేస్తాయోనని చాలా మంది ఇళ్లు వీడి వెళ్లిపోయారు. వారు తిరిగి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. కన్నుకు కన్ను , పన్నుకు పన్ను అనే విధానం అంధకారానికి దారి తీస్తుంది. లెబనాన్‌పై గత పది రోజులుగా సాగుతున్న దాడుల్లో వెయ్యి మందికిపైగా అమాయక ప్రజలు చనిపోయారని ఇజ్రాయిల్ కమ్యూనిస్టు పార్టీ నేత ఐడా టోమా సులేమాన్ అన్నారు.

మంకీపాక్స్ నిర్ధారణ పరీక్షకు డబ్ల్యుహెచ్‌ఓ ఆమోదముద్ర

జెనీవా : అత్యవసర సమయాల్లో ఉపయోగించేందుకై మంకీపాక్స్ నిర్ధారణ పరీక్షకు డబ్ల్యుహెచ్‌ఓ ఆమోద ముద్ర వేసింది. అంతర్జాతీయంగా తొలి మంకీపాక్స్ నిర్ధారణ పరీక్షను అందుబాటులోకి తీసుకురావడాన్ని కీలకమైన మైలురాయిగా చెప్పుకోవచ్చు.

పరిమితమైన పరీక్షా సామర్థ్యాలు వుండడంతో ఈ వైరస్ ఎక్కువగా వున్న ఆఫ్రికా ప్రాంతం తీవ్రంగా ఇబ్బందులు పడుతోంది. అటువంటి సమయంలో ఈ పరీక్ష అందుబాటులోకి రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఏడాదిలో ఆఫ్రికా ఖండంలో 30 వేలకు పైగా ఎంపాక్స్ అనుమానిత కేసులు నమోదయ్యాయి. కాంగో, బురుండి, నైజీరియా దేశాలు బాగా ప్రభావితమయ్యాయి. కానీ కాంగోలో కేవలం 37 శాతం కేసుల్లో మాత్రమే ఈ ఏడాది నిర్ధారణ పరీక్షలు చేశారు. తాజా చర్యతో మంకీపాక్స్ వైరస్ ఉధృతంగా వున్న దేశాల్లో నిర్ధారణ పరీక్షల సామర్థ్యం పెరగనుంది.



ప్రజలకు తొలగని స్పామ్ కాల్స్ తిప్పలు

- ట్రాయ్ నిబంధనలకు విరుద్ధంగా టెలి మార్కెటర్ల జిత్తులు
- జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్న నిపుణులు, పోలీసులు

న్యూఢిల్లీ : దేశంలో స్పామ్ కాల్స్ సంఖ్య తీవ్రంగా పెరుగుతున్నాయి. క్రెడిట్ కార్డ్, పర్సనల్ లోన్ అంటూ ఇలా పలు రకాల కాల్స్‌తో ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అయితే, ప్రజల ఫోన్ నెంబర్లు కంపెనీల వద్దకు ఎలా చేరుతున్నాయి? ఈ సమాచారమంతా వారికి ఎలా అందుతున్నది? అనే ప్రశ్నలు సాధారణ ప్రజల్లో కలుగుతుంది. ఇటీవల ఒక జాతీయస్థాయి సంస్థ నిర్వహించిన సర్వే ప్రకారం.. సర్వే చేసిన 60 వేల మంది భారతీయులలో 60 శాతం మంది గతేడాది సగటున రోజుకు మూడు లేదా అంతకంటే ఎక్కువ స్పామ్ కాల్స్‌ను పొందారు. ఇలాంటి స్పామ్ కాల్స్‌ను ఎదుర్కోవటానికి డిఎన్‌డి, ఇతర అప్లికేషన్లు ఉనికిలో ఉన్నప్పటికీ.. కంపెనీలు ఇతర మార్గాలను అన్వేషిస్తున్నాయని నిపుణులు చెప్తున్నారు. కొన్ని సందర్భాల్లో ల్యాండ్‌లైన్ నెంబర్లు, మొబైల్ నెంబర్ల మధ్య తేడా కనిపెట్ట రీతిలో స్పామ్ కాల్స్ వస్తున్నాయి. ఫలితంగా ప్రజలు స్పామ్ కాల్స్‌ను అంచనా వేయలేకపోతున్నారని నిపుణులు చెప్తున్నారు. దేశంలో చట్టవిరుద్ధమైన కాల్ సెంటర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. స్పామర్లలో కేవలం నమోదుకాని టెలిమార్కెటర్లు (యూటీఎంలు) మాత్రమే కాకుండా.. కస్టమర్ల సమ్మతి లేకుండా అయాచిత వాణిజ్య కమ్యూనికేషన్లలో (యుసిసిలు)ని రిజిస్టర్డ్ టెలీమార్కెటర్లు కూడా ఉంటారు. ట్రాయ్ మార్గదర్శకాలు యుసిసిలను ప్రారంభించకుండా కంపెనీలను నిషేధించినా ఇవి పుట్టుకొస్తుండటం ఆందోళన కలిగిస్తోందని సైబర్ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాయ్ డిఎన్‌డి యాప్, ఫిర్యాదుల హెల్ప్‌లైన్ వంటి చర్యలను తీసుకుంటున్నప్పటికీ.. కంపెనీల నుంచి స్పామ్ కాల్స్ కొనసాగుతున్నాయని కొందరు నిపుణులు చెప్తున్నారు. ట్రాయ్ సమాచారం ప్రకారం.. ఈ ఏడాది మొదటి ఆరు నెలల్లో 7.9 లక్షల ఫిర్యాదులతో యుటిఎంల నుంచి కాల్స్ గణనీయంగా పెరిగాయి. స్పామ్ కాలర్లపై చర్యలో భాగంగా 2.75 లక్షల టెలిఫోన్ నెంబర్లు డిస్‌కనెక్ట్ అయ్యాయి. 50 ఎంటిటిలు బ్లాక్ అయ్యాయి. ట్రాయ్ ఇప్పటికే టెలికాం ఆపరేటర్లతో సహా అన్ని సర్వీస్ ప్రొవైడర్లకు, నమోదు కాని మూలాల నుంచి ముందస్తుగా రికార్డ్ చేసిన, ప్రచార కాల్స్‌ను నిలిపివేయాలని ఆదేశాలను జారీ చేసింది.

జైళ్ళలో కుల వివక్షపై సుప్రీం తీర్పు హర్షణీయం

- స్వాగతించిన సిపిఎం పొలిట్‌బ్యూరో

న్యూఢిల్లీ : జైళ్లలో కుల వివక్షను ప్రదర్శించే పద్ధతులకు స్వస్తి పలుకుతూ చర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశిస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) స్వాగతించింది. భారత ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. అభ్యంతరకరమైన, అత్యంత హేయమైన కుల వ్యవస్థకు వ్యతిరేకంగా జరగాల్సిన పోరాటంలో న్యాయ వ్యవస్థ చేసుకున్న జోక్యం చాలా కీలకమైనదని పొలిట్‌బ్యూరో పేర్కొంది. 'గౌరవంతో జీవించే హక్కును బందీలకు కూడా విస్తరించాలి' అని కోర్టు స్పష్టం చేసింది. వివిధ జైళ్ళ మాన్యువల్స్‌లో, చట్టాల్లో కుల వివక్షను, విభజనను అనుమతించే నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని కోర్టు పేర్కొంది. కుల వివక్ష, అస్పృశ్యతా భావనల ప్రాతిపదికన ఖైదీలకు పనులు కేటాయించడం, వారిని వుంచే ప్రాంతాలను నిర్ణయించడం, ఆహార సన్నాహాలకు సంబంధించిన నిబంధనలను ఎత్తిచూపుతూ వీటన్నింటినీ వెంటనే జైళ్ళ మాన్యువల్స్ నుండి తొలగించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. జైళ్ళ నుండి కుల వివక్షను పూర్తిగా నిర్మూలించేందుకు నిర్దేశించిన మూడు మాసాల్లోగా కోర్టు సూచించిన ఈ చర్యలన్నింటినీ ప్రభుత్వాలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేసింది.

పాక్ వెళ్లనున్న విదేశాంగ మంత్రి జైశంకర్

న్యూఢిల్లీ : ఈ నెల 15, 16 తేదీల్లో జరిగే షాంఘై సహకార కూటమి (ఎస్‌సిఓ) సమావేశంలో పాల్గొనడం కోసం విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ పాకిస్తాన్‌కు వెళ్లనున్నారు. దాదాపు దశాబ్దం తరువాత భారత ఉన్నత అధికారి ఒకరు పాకిస్తాన్ సందర్శించడం ఇదే ప్రథమం. గత ఏడాది భారత్‌లో నిర్వహించిన ఎస్‌సిఓ సమావేశానికి పాకిస్తాన్ విదేశాంగ మంత్రి హాజరయ్యారు. 2011 తరువాత పాకిస్తాన్ రాజకీయ నాయకుడు ఒకరు భారత్ సందర్శించడం అదే మొదటిసారి. బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ రెండు అణ్వస్త్ర దేశాల మధ్య సంబంధాలు బాగా దెబ్బతిన్నాయి. మధ్య ఆసియాలో భద్రత, ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన అంశాలను చర్చించడం కోసం షాంఘై సహకార కూటమి 2001లో ఏర్పడగా, 2017లో భారత్, పాకిస్తాన్ ఈ కూటమిలో చేరాయి.

శ్రీలంక అధ్యక్షుడితో భేటీ



విదేశాంగ మంత్రి జైశంకర్ శుక్రవారం శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకెతో కొలొంబోలో సమావేశమయ్యారు. భారత్, శ్రీలంక దేశాల మధ్య ప్రస్తుతమున్న సహకారాన్ని పెంచుకుని, సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు గల మార్గాలపై చర్చించారు. శ్రీలంక ఆర్థిక వ్యవ్థ పునర్నిర్మాణానికి భారత్ మద్దతు కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ఒక రోజు పర్యటన నిమిత్తం జైశంకర్ శుక్రవారం ఉదయం కొలంబో చేరుకున్నారు. శ్రీలంక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన దిసనాయకెకు అభినందనలు తెలియచేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇరు దేశాల ప్రజలు, ఈ ప్రాంత ప్రయోజనాల కోసం సహకారాన్ని పెంచుకునేందుకు గల అవకాశాలపై విస్తృతంగా చర్చించామని తెలిపారు. నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్‌పిపి) అధికారంలోకి వచ్చిన 15 రోజుల్లోగా శ్రీలంకలో పర్యటించిన తొలి విదేశీ నేత జైశంకర్. తొలుత విమానాశ్రయంలో శ్రీలంక విదేశాంగ కార్యదర్శి అరుణి విజెవర్ధనె, శ్రీలంకలో భారత హై కమిషనర్ సంతోష్ ఝూలు ఆయనకు స్వాగతం పలికారు.

నేడు హర్యానాలో పోలింగ్

- కాంగ్రెస్, బిజెపి నువ్వా? నేనా?
- ప్రభుత్వ వ్యతిరేక పవనాలపై కాంగ్రెస్ ఆశలు

చండీగఢ్ : హర్యానా శాసనసభలోని 90 స్థానాలకు శనివారం పోలింగ్ జరుగుతుంది. 101 మంది మహిళలు సహా 1,031 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. రెండు కోట్ల మందికి పైగా ఓటర్లు వారి భవితవ్యాన్ని తేల్చబోతున్నారు. వీరిలో 8,821 మంది ఓటర్ల వయసు సెంచరీ దాటేయడం గమనార్హం. 2019లో జరిగిన శాసనసభ ఎన్నికలలో బిజెపికి 40 స్థానాలు లభించగా కాంగ్రెస్ 31 స్థానాలకే పరిమితమైంది. మెజారిటీకి ఆరు స్థానాలు తక్కువ పడిన బిజెపి, జెజెపికి చెందిన 10 మంది ఎమ్మెల్యేల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే ఈ మార్చిలో అధికార కూటమి విడిపోయింది. నయాబ్ సింగ్ సైనీ స్థానంలో మనోహర్ లాల్ ఖట్టర్‌ను ముఖ్యమంత్రిగా బిజెపి నియమించడంతో కూటమికి జెజెపి గుడ్‌బై చెప్పింది.

హోరాహోరీగా ప్రచారం

ఇప్పుడు ఆజాద్ సమాజ్ పార్టీలో పొత్తు పెట్టుకొని బిజెపి ఎన్నికల బరిలో దిగింది. బిజెపి, కాంగ్రెస్‌తో పాటు ఆప్, ఐఎన్‌ఎల్‌డి-బిఎస్పీ కూటమి పోటీలో నిలిచాయి. బిజెపి, కాంగ్రెస్ పార్టీల టిక్కెట్లు లభించకపోవడంతో పలువురు స్వతంత్రులుగా పోటీ చేస్తున్నారు. మరోసారి అధికారాన్ని చేజిక్కించుకునేందుకు బిజెపి తీవ్ర ప్రయత్నాలు చేసింది. ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షాతో పాటు 40 మంది కేంద్ర మంత్రులు, ఎంపీలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హర్యానాలో మోహరించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మరోవైపు ప్రభుత్వ వ్యతిరేక పవనాలను అనుకూలంగా మార్చుకోవాలని కాంగ్రెస్ భావిస్తోంది.

'లడ్డూ'పై స్వతంత్ర సిట్

(మొదటి పేజీ తరువాయి)

న్యాయవాది సిద్ధార్థ లూత్రా వాదనలు వినిపిస్తూ నెయ్యి సరఫరా చేసే ట్యాంకర్లు అసలు సరఫరాదారు నుండి కూడా సరఫరా చేయబడలేదని, తాము ఇప్పుడు సేవా పన్ను శాఖ నుండి సమాచారం పొందామని అన్నారు. టిటిడి రిట్ పిటిషన్ దాఖలు చేసిందని అన్నారు.

జస్టిస్ విశ్వనాథన్ జోక్యం చేసుకుని ఐదు పిటిషన్లు ఉన్నాయని, న్యాయస్థానం ఎప్పుడైనా అమికస్‌ను నియమించవచ్చని అన్నారు. ఆరోపణలు చాలా తీవ్రమైనవని, ఎవరూ అనుమానించలేరని జస్టిస్ గవాయి అన్నారు. న్యాయవాది రోహత్గీ జోక్యం చేసుకుని పందికొవ్వు ఉపయోగించినట్లు ఖచ్చితమైన రుజువు ఉందని అన్నారు. వెంటనే కపిల్ సిబల్ జోక్యం చేసుకుని ఏ నివేదిక స్పష్టం చేస్తుందని అని ప్రశ్నించారు. అందుకు రోహత్గీ నివేదిక చూపించారు. దానికి కపిల్ సిబల్ జోక్యం చేసుకుని "ఇది కూరగాయల కొవ్వు. జంతువుల కొవ్వు కాదు. అందుకే స్వతంత్ర విచారణకు ఆదేశించాలి" అని డిమాండ్ చేశారు. ధర్మాసనం జోక్యం చేసుకుని జులై 6,7 తేదీల్లో రెండు ట్యాంకర్లు కాగా, టిటిడి ప్రస్తుత చైర్మన్ అది కాదని అన్నది రికార్డులో ఉందని పేర్కొంది. టిటిడి న్యాయవాది సిద్ధార్థ లూత్రా జోక్యం చేసుకుని కొండపై ఉన్న మందిరం పవిత్రమైనదని, ఎలాంటి అవాంఛనీయమైనదీ అక్కడికి చేరుకోలేదని అన్నారు. జూలై 4 వరకు వచ్చినవి పరీక్షించలేదని, కానీ జూలై 6, 12 తేదీల్లో చేరినవి కల్తీ అయ్యాయని అన్నారు. కపిల్ సిబల్ జోక్యం చేసుకుని కొండపైకి వెళ్లేందుకు ఎందుకు అనుమతించారని, మీరే బాధ్యత వహించాలని అన్నారు. వెంటనే లూత్రా టెండర్ మీరే (గత ప్రభుత్వం) ఇచ్చారని అన్నారు.

ధర్మాసనం జోక్యం చేసుకుని "సిబిఐ నుండి ఇద్దరు, రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇద్దరు, ఎఫ్ఎస్ఎస్ఎఐ నుండి ఒకరుతో కూడిన స్వతంత్ర దర్యాప్తు జరుగుతుంది. సిబిఐ డైరెక్టర్ పర్యవేక్షణలో దర్యాప్తు జరగాలి. తాము రెండు వైపుల ఆరోపణలు, ప్రత్యారోపణలలోకి వెళ్లలేదని స్పష్టం చేస్తున్నాం. కోర్టును రాజకీయ యుద్ధ భూమిగా ఉపయోగించుకోవడానికి అనుమతించం. కోట్లాది మంది ప్రజల మనోభావాలను నివృత్తి చేయడానికి స్వతంత్ర సిట్ దర్యాప్తు జరుగుతుందని స్పష్టం చేస్తున్నాం. దేవునిపై విశ్వాసం ఉన్న కోట్లాది ప్రజల మనోభావాలను తీర్చేందుకు మాత్రమే కమిటీని ఏర్పాటు చేశాం" అని పేర్కొంది.

సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం
: పిటిషనర్, వైసిపి ఎంపి వైవి సుబ్బారెడ్డి

టిటిడి లడ్డూ ప్రసాదం విషయంలో సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని పిటిషనర్, వైసిపి ఎంపి సుబ్బారెడ్డి అన్నారు. తీర్పు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. టిటిడి లడ్డూ విషయంలో గత ప్రభుత్వంలో అవకతవకలు జరిగాయని మాట్లాడారని, సిబిఐ విచారణతో న్యాయం జరుగుతుందని విశ్వసిస్తున్నామని అన్నారు. తన హయాంలో ఎఆర్ కంపెనీ నుంచి ఎప్పుడూ నెయ్యి సరఫరా జరగలేదని, ఎన్నికల సమయంలో టెండర్ ఆమోదించారని తెలిపారు.

కల్తీ జరిగితే ఎలాంటి పదార్థాలు కలిశాయన్నది కూడా తెలుస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం నిందవేసిందని విమర్శించారు. ఎలాగూ నింద వేశామని, ఇక వెనక్కి వెళ్లొద్దు అన్న ధోరణిలో వారు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. వీలైనంత త్వరగా న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నానని, విచారణ ముగిసే వరకు సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉంటుందని తెలిపారు. తమపై చేసిన నిందలు తొలగిపోతాయని అనుకుంటున్నానని, తమ సమయంలో కల్తీ జరగలేదని పేర్కొన్నారు. లడ్డూలను ఇంతవరకు టెస్ట్ చేయలేదని అన్నారు.

ఐదుగురు ఎఎస్‌పిల బదిలీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఐదుగురు అడిషనల్ ఎస్‌పిలను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు శుక్రవారం జిఓ ఆర్‌టి నెంబరు 997ను విడుదల చేసింది. అడిషనల్ ఎస్‌పి (వెయిటింగ్) ఖాదర్ బాషాను ఇంటెలిజెన్స్ అడిషనల్ ఎస్‌పిగా, గుంటూరు అడిషనల్ ఎస్‌పి (లా అండ్ ఆర్డర్) కొల్లి శ్రీనివాసరావును విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడిషనల్ ఎస్‌పిగా బదిలీ చేశారు. సిఐడి అడిషనల్ ఎస్‌పి ఎన్ సూర్యచంద్రరావును ఏలూరు అడిషనల్ ఎస్‌పిగా, వెయిటింగ్‌లో ఉన్న ఎన్ యుగంధర్ బాబును నంద్యాల అడిషనల్ ఎస్‌పిగా (అడ్మిన్), ఎసిబి అడిషనల్ ఎస్‌పి కె సుప్రజను గుంటూరు అడిషనల్ ఎస్‌పి (క్రైమ్స్)గా బదిలీ చేశారు.

ఎడ్లబండి కింద పడి బాలుడి మృతి

ప్రజాశక్తి - కణేకల్

అనంతపురం జిల్లా కణేకల్ మండల కేంద్రానికి చెందిన ఆరేళ్ల బాలుడు ఎద్దులబండి కింద పడి మృతిచెందాడు. శుక్రవారం ఉదయం జరిగిన ఈఘటనకు సంబంధించిన వివరాలు... మండల కేంద్రానికి చెందిన ఎర్రిస్వామి ఎద్దుల బండితో ఇసుక రవాణా చేస్తూ జీవనం చేస్తున్నాడు. ఆయన కుమారుడు జస్వంత్ (6) స్థానిక నేషనల్ స్కూల్‌లో యుకెజి చదువుతున్నాడు. దసరా సెలవులు కావటంతో ఇంటివద్దనే ఉన్న జస్వంత్ తన తండ్రి వెంట ఇసుక తీసుకురావటానికి ఎద్దుల బండిలో వెళ్లాడు. ఇసుక తీసుకుని వచ్చే సమయంలో ఎద్దుల బండిమీద కూర్చొని ఉన్న జస్వంత్ ప్రమాదవశాత్తు కింద పడ్డాడు. ఆ సమయంలో ఎద్దులబండి టైరు జస్వంత్‌పై నుంచి వెళ్లడంతో బాలుడు అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పునరావాస కాలనీల నిర్మాణం వేగవంతం

- పోలవరం ప్రాజెక్టు సిఇఒ అతుల్ జైన్ ఆదేశం

ప్రజాశక్తి-దేవీపట్నం

పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల ముంపునకు గురైన గిరిజనేతరులకు నిర్మిస్తున్న ఇళ్లను వేగంగా పూర్తి చేయాలని పోలవరం ప్రాజెక్టు సీఈవో అతుల్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. దేవీపట్నం మండలంలోని పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురైన గిరిజనేతరులకు గోకవరం మండలం, గోకవరం గ్రామంలో నిర్వహిస్తున్న పునరావాస కాలనీలో ఇళ్లను శుక్రవారం సిఇఒ అతుల్ జైన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టులో ముంపునకు గురైన గిరిజనేతరులకు ఎటువంటి నష్టం లేకుండా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ద్వారా ప్రస్తుతం 770 ఇళ్లను నిర్మిస్తున్నామని చెప్పారు. సీఈఓ వెంట రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, సబ్ కలెక్టర్ కల్పశ్రీ, సిఇ రాజేష్ కుమార్, మెంబర్ కార్యదర్శి యం.రఘురాం, డిడి యం.రవి, డిడి డియస్.ప్రసాద్, తహశీల్దారు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను తిప్పికొట్టిన డిఎంకె

న్యూఢిల్లీ : తమిళనాడు డిప్యూటీ సిఎం ఉదయనిధి స్టాలిన్‌పై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వ్యాఖ్యలను డిఎంకె తిప్పికొట్టింది. తమ పార్టీ ఏ మతం గురించి, ప్రత్యేకంగా హిందూ మతం గురించి ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదని డిఎంకె అధికార ప్రతినిధి డా.సయ్యద్ హాఫీజుల్లా శుక్రవారం పేర్కొన్నారు. కానీ కులం పేరుతో జరిగే దౌర్జన్యాలు, అంటరానితనం, కుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా మాట్లాడటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. "పవన్ కల్యాణ్, చంద్రబాబు నాయుడు, వారి పార్టీలు టిడిపి, జనసేన, ఆ పార్టీల మిత్రపక్షమైన బిజెపి హిందూ మతం మరియు మానవత్వానికి నిజమైన శత్రువులు" అని ధ్వజమెత్తారు. పవన్ కల్యాణ్, బిజెపి, టిడిపిలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం హిందూ దేవతలు, మతాన్ని వాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారే అసలైన శత్రువులు, పవన్ కల్యాణ్ ప్రకటన ఉద్దేశం... వారి విధానాల వల్ల ప్రభావితమైన కోట్లాది మంది ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నమే అని అన్నారు. అంబేద్కర్, జ్యోతిరావ్‌పూలే, పెరియార్ మరియు ఇతర ద్రావిడ ఉద్యమ కారుల కులం, అంటరానితనంపై చేపట్టిన పోరాటమే తమ పార్టీ వైఖరి అని అన్నారు. మీరు ఏవిధంగా ప్రచారం చేసినా, ఏమనుకున్నా.. డిఎంకె మాత్రం కులం, అంటరానితనం పద్ధతులను వ్యతిరేకిస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు. పవన్ వ్యాఖ్యలపై ఉదయనిధి స్టాలిన్ 'వేచిచూద్దాం' అని సంక్షిప్తంగా సమాధానమిచ్చారు. గురువారం తిరుపతి బాలాజీ కాలనీలో జరిగిన వారాహి సభలో పరోక్షంగా ఉదయనిధి స్టాలిన్‌ను, డిఎంకెను ఉద్దేశించి పవన్‌కల్యాణ్ ఆరోపణలు గుప్పించిన సంగతి తెలిసిందే.

యుజిసి నెట్ ఫలితాల జాప్యంపై ఆందోళన

న్యూఢిల్లీ : యుజిసి నెట్ (జూన్ సెషన్) ఫలితాల కోసం దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. ఈ పరీక్ష జరిగి నెల రోజులైనా ఇంకా ఫలితాలు విడుదల చేయకపోవడంతో ఎన్‌టిఎ తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. దేశ వ్యాప్తంగా ఆగస్టు 21 నుంచి సెప్టెంబరు 4 వరకు 83 సబ్జెక్టులకు యుజిసి నెట్ పరీక్ష నిర్వహించగా.. దాదాపు 9 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరైన విషయం తెలిసిందే. సాధరణంగా అయితే, యుజిసి నెట్ పరీక్ష జరిగిన తర్వాత ఫలితాలను నెలరోజుల్లోపే ప్రకటిస్తుంటారు. కానీ జూన్ సెషన్ పరీక్షా ఫలితాలను మాత్రం ఇప్పటి వరకు ప్రకటించకపోవడంపై అభ్యర్థులు సామాజిక మాధ్యమాల్లో తమ ఆందోళన వ్యక్తం చేస్తూ పోస్టులు పెడుతున్నారు. ఈ ఫలితాల్లో జాప్యం జరగడంతో విద్యార్థులు, టీచర్లు ఆందోళన, ఒత్తిడికి గురవుతున్నారని.. దీనిపై యుజిసి ఛైర్మన్ జగదీశ్ కుమార్ ఎందుకు మౌనంగా ఉంటున్నారంటూ ప్రశ్నిస్తున్నారు.

ప్రైవేటీకరణ ఆపేవరకూ పోరాటం

- విశాఖ ఉక్కుపై రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు
- 6న విశాఖలో మానవహారానికి సంఘీభావం
- ముఖ్యమంత్రి బాధ్యత తీసుకోవాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు, చిత్రంలో రామకృష్ణ, షర్మిల తదితరులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ప్రక్రియ నిలిపేసే వరకూ పోరాటం ఆపబోమని సిపిఐ రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు హెచ్చరించారు. ఈ నెల 6న విశాఖలో జరిగే మానవహారానికి సంఘీభావం ప్రకటించారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను విరమించుకోవాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యాన శుక్రవారం దాసరి భవన్లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనిలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. సభకు అధ్యక్షత వహించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ.. విశాఖ ఉక్కుపై కేంద్రం ఎదురుదాడి చేస్తోందన్నారు. పార్లమెంటులో పిఎసి ఛైర్మన్ వేణుగోపాల్ విశాఖ ఉక్కుపై మాట్లాడితే రాజకీయం చేస్తున్నారని బిజెపి మాట్లాడటాన్ని ఆయన ఖండించారు. ఎపిసిసి అధ్యక్షులు షర్మిల మాట్లాడుతూ.. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా కేంద్రం పదేళ్లు మోసం చేసినా వైసిపి, టిడిపి ఎంపిలు కేంద్రానికి ఎలా మద్దతు ఇచ్చారని ప్రశ్నించారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు విశాఖ ఉక్కు లాభాల్లో ఉందని, బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత నష్టాల పాలైందని పేర్కొన్నారు. బిజెపి చిల్లర రాజకీయాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరా గాంధీ జాతికి అంకితం చేసిన విశాఖ ఉక్కును ప్రైవేటీకరిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. కేంద్రం విశాఖ ప్లాంటులో బ్లాస్ట్ ఫర్నేస్ ఆపేసిందని, బొగ్గు సరఫరాను నిలిపేసిందని అన్నారు.

శాశ్వత ఉద్యోగులను బదిలీ చేసి స్వతహాగా ఫ్యాక్టరీ మూతపడేలా చేస్తున్నారని అన్నారు. అదానీకి ఫ్యాక్టరీని కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ.. ప్లాంటుకు సొంత గనులు లేకపోవడం వల్ల ముడిసరుకు కొనుగోలుకే జిఎస్‌టి రూపంలో రెండువేల కోట్లు భారం పడిందని తెలిపారు. కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలతోనే నష్టం వస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు మాట్లాడుతూ.. గతంలో స్టీలు ప్లాంటు కోసం విద్యార్థి లోకం ఉద్యమించిందని, ఇప్పుడు కూడా విద్యార్థి సంఘాలు ఉద్యమంలోకి రావాలని కోరారు. ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు మాట్లాడుతూ.. మంత్రి నారా లోకేష్ విశాఖ పర్యటన తరువాత 4,200 మంది ఒప్పంద కార్మికులను తొలగించారని అన్నారు. మోడీ ప్రభుత్వ మనుగడకు చంద్రబాబు కీలకంగా ఉన్నందున ఒత్తిడి తెచ్చి ప్లాంటు ప్రైవేటీకరణ ఆపాలని అన్నారు. ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి పొలారి మాట్లాడుతూ.. విశాఖ ఫ్యాక్టరీ సమస్యను ప్రజా ఉద్యమంలా మార్చాలని అన్నారు. ఒడిశా మాజీ ఎమ్మెల్యే నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు, కొలనుకొండ శివాజి తదితరులు పాల్గొన్నారు.

క్రీడల అభివృద్ధికి కృషి

- శాప్ ఛైర్మన్ రవినాయుడు
- అట్టహాసంగా బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అవినీతిపై ఉక్కుపాదం మోపుతూ మరోపక్క క్రీడల అభివృద్ధికి పాటుపడతానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి, శాప్ ఎమ్‌డి గిరిషా పిఎస్ ఆధ్వర్యాన శాప్ ఛైర్మన్‌గా రవి నాయుడు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలోని ఇంధిరాగాంధీ స్టేడియంలో ఈ కార్యక్రమం జరిగింది. క్రీడా రంగంలో రాణించలేక ఇబ్బంది పడుతున్న వారిని గుర్తిస్తామని రవి నాయుడు అన్నారు. జాతీయ, రాష్ట్రస్థాయిలో ముందుకు సాగేలా మంచి శిక్షకులను ఏర్పాటు చేసి ప్రతిభావంతులను వెలికి తీస్తామని చెప్పారు. గత పాలనలో క్రీడా రంగంలో అనేక దోపిడీలకు పాల్పడ్డారని, వీటిని వెలికితీసి ప్రజల ముందు నిలబెడతామని అన్నారు. ప్రతి సోమవారం శాప్ కార్యాలయంలో గ్రీవెన్స్ ఏర్పాటు చేస్తామన్నారు.

కలిసికట్టుగా పనిచేస్తాం : మంత్రి రామ్‌ప్రసాద్ రెడ్డి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ నాయకత్వంలో పార్టీని, ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళ్లేలా

బాధ్యతలు స్వీకరిస్తున్న రవినాయుడు

అందరం కలిసికట్టుగా పనిచేస్తామని మంత్రి రామ్‌ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. రవి నాయుడు బాధ్యతలు స్వీకరించిన అనంతరం స్టేడియంలో అభినందన సభలో మంత్రి మాట్లాడారు. ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని క్రీడలకు హబ్‌గా చేయాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారని, ఈ ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస యాదవ్, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, అశోక్‌బాబు, ఎమ్మెల్యేలు నక్కా ఆనంద్‌బాబు, గద్దె రామ్మోహన్, భాష్యం ప్రవీణ్, ప్రత్తిపాటి పుల్లారావు, సీడాప్ ఛైర్మన్ జి దీపక్ రెడ్డి, ఎపి మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు.

కూటమి సర్కారు కూలడం ఖాయం

- సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్య

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి పార్టీల మధ్య విబేధాలు రావడం తథ్యమని, తద్వారా ప్రభుత్వం ఎక్కువ కాలం మనుగడ సాగించలేదని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. గుంటూరు జిల్లా వైసిపి అధ్యక్షుడుగా అంబటి రాంబాబు, గుంటూరు, నర్సరావుపేట లోక్‌సభ స్థానాల పరిశీలకుడిగా నియమితులైన మోదుగుల వేణుగోపాల్ రెడ్డి ప్రమాణ స్వీకార సభ గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ.. జగన్‌ను దెబ్బకొట్టేందుకు శ్రీవారి ప్రసాదం కల్తీ అంటూ కొత్త నాటకానికి తెరదీశారన్నారు. రెండేళ్ల ముందు నుంచి ప్రజలను అబద్ధాలతో టిడిపి అధినేత చంద్రబాబు నమ్మించారని విమర్శించారు. బుడమేరు మరణాలు ప్రభుత్వం చేసిన సామూహిక హత్యలేనని, 2015లో పుష్కరాల సమయంలో కూడా ఎంతో మందిని చంపేశారన్నారు. టిడిపి కూటమి గెలిస్తే వైజాగ్ ఉక్కు ఫ్యాక్టరీ అమ్మేస్తారని వైఎస్ జగన్ అప్పుడే చెప్పారని పేర్కొన్నారు.

రాష్ట్రంలో రూ.55 వేలకోట్లతో రైల్వే పనులు

- రూ.2,300 కోట్లతో ఎర్రుపాలెం-అమరావతి- నంబూరు మధ్య రైల్వే లైన్
- పిపిపి మోడ్‌లో విజయవాడ రైల్వే స్టేషన్ అభివృద్ధి
- దక్షిణ మధ్య రైల్వే మేనేజరు అరుణ్‌కుమార్ జైన్

మాట్లాడుతున్న అరుణ్‌కుమార్ జైన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా రూ.55 వేలకోట్లతో రైల్వే ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయని, దక్షిణ మధ్య రైల్వే పరిధిలో రూ.21 వేలకోట్ల రైల్వే లైన్ ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ పేర్కొన్నారు. ఇందులో కొత్త రైల్వే లైన్లు, డబ్లింగ్, ట్రిప్లింగ్, సర్వేలతో సహా మొత్తం ప్రాజెక్టులు ఉన్నాయన్నారు. విజయవాడలోని సత్యనారాయణపురంలోని ఎలక్ట్రికల్ ట్రాక్షన్ ట్రెనింగ్ సెంటర్ (ఇటిటిసి)లో ఎంపిలు, కేంద్ర సహాయ మంత్రులతో జిఎం అరుణ్‌కుమార్ జైన్ రైల్వే ప్రాజెక్టులు, పనుల పురోగతి, కొత్త ప్రతిపాదనల గురించి శుక్రవారం సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజధాని అమరావతిని కలుపుతూ ఎర్రుపాలెం- అమరావతి-నంబూరు మధ్య 56 కిలోమీటర్లు పొడవున రూ.2,300 కోట్ల అంచనా వ్యయంతో కొత్త రైలు మార్గానికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్) మంజూరు కోసం రైల్వే బోర్డుకు సమర్పించినట్లు తెలిపారు. రైల్వే బోర్డు ఆమోదించి నిధులు విడుదల అనంతరం కొత్త రైల్వే పనులు ప్రారంభిస్తామన్నారు. తిరుపతి, నెల్లూరు స్టేషన్ల ప్రధాన పునరాభివృద్ధి పనులు రూ.414 కోట్ల అంచనా వ్యయంతో చేట్టామని తెలిపారు. విజయవాడ రైల్వే స్టేషన్ పనులను పిపిపి మోడ్‌లో అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదించిన రైల్ ల్యాండ్ డెవలప్‌మెంట్ అథారిటీకి అప్పగించామని పేర్కొన్నారు. విజయవాడలోని డ్రెయినేజీ నీరు బయటకు వెళ్లేందుకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో కమిటీ నియమించామన్నారు. విజయవాడ ప్రధాన స్టేషన్‌కు అనుబంధంగా గుణదల, రాయనపాడు స్టేషన్లను శాటిలైట్ స్టేషన్లుగా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. మచిలీపట్నం-బాపట్ల-రేపల్లె రైల్వే లైన్ కోసం ఎంపిలు ప్రతిపాదనలు ఇచ్చారని, వీటిని రైల్వే బోర్డుకు పంపిస్తామని జిఎం అరుణ్‌కుమార్ జైన్ తెలిపారు. 2024-25 కేంద్ర బడ్జెట్‌లో దక్షిణ మధ్య రైల్వేకు రూ.9,154 కోట్లు కేటాయించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 73 రైల్వే స్టేషన్లను రీ డెవలప్‌మెంట్ చేస్తున్నట్లు వెల్లడించారు. గతేడాది 35 రైళ్లు ప్రవేశపెట్టగా, అందులో 6 వందేభారత్ రైళ్లు ఉన్నాయన్నారు. రైళ్లు ఢీకొట్టుకోకుండా కవచ్‌ను రాష్ట్రంలో నిర్ణీత కిలోమీటర్లలో అమలు చేస్తున్నామని, ఇప్పటి వరకు 257 ఆర్‌యుబిలను తొలగించామని చెప్పారు. ఈ సమావేశంలో కేంద్ర సహాయ మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు, అయోధ్యరామిరెడ్డి, సిఎం రమేష్, పార్లమెంటు సభ్యులు జిఎం హరీష్ బాలయోగి, పుట్టా మహేష్‌కుమార్, కేశినేని చిన్ని, లావు శ్రీకృష్ణదేవరాయలు, మాగుంట శ్రీనివాసరెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జి లక్ష్మీనారాయణ, వైఎస్ అవినాష్‌రెడ్డి, బస్తీపతి నాగరాజు, పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, దగ్గుమళ్ల ప్రసాదరావు పాల్గొన్నారు.

రైల్వే వర్క్‌షాప్‌ను అభివృద్ధి చేయాలి : ఎంపి బస్తిపాటి నాగరాజు

కర్నూలులో రైల్వే వర్క్‌షాప్‌ను అభివృద్ధి చేయాలని సమావేశంలో కోరినట్లు కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు వెల్లడించారు. అవసరమైన చోట్ల రైల్వే అండర్ బ్రిడ్జీలు, రైల్వే ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని, కొత్త రైళ్లు మంజూరు చేయాలని కోరినట్లు ఆయన వెల్లడించారు.

అదనంగా వందే భారత్ రైళ్లు : ఎంపి కేశినేని చిన్ని

విజయవాడ మీదుగా మరికొన్ని వందే భారత్ రైళ్లతోపాటు మరికొన్ని కొత్త రైళ్లు వేయాలని రైల్వే జిఎం అరుణ్‌కుమార్ జైన్‌ను కోరినట్లు ఎంపి కేశినేని చిన్ని తెలిపారు. విజయవాడ నగరంలోని డ్రెయినేజీ సమస్య రైల్వేతో ముడిపడి ఉందని, రైల్వే, రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కమిటీ వేయాలని తాను కోరిన వెంటనే జిఎం అందుకు అంగీకరించారని అన్నారు. రాజధాని అమరావతిని కలుపుతూ త్వరలో రైల్వే ట్రాక్ రాబోతుందన్నారు.

విజయవాడ-గూడూరు మధ్య నాలుగో రైల్వే లైన్ : ఎంపి కృష్ణ ప్రసాద్

విజయవాడ - గూడూరు మధ్య నాలుగో లైన్ ఏర్పాటుతో బాపట్ల - చీరాలలో వందే భారత్ రైలు స్టాప్ ఉండాలని కోరినట్లు బాపట్ల ఎంపి తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు.

గుంతకల్లు రైల్వే డివిజన్ సమస్యలు పరిష్కరించాలి : ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

గుంతకల్లు రైల్వే డివిజన్‌లోని సమస్యలను పరిష్కరించాలని కోరినట్లు అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. విజయవాడ, బెంగళూరు మధ్య తిరిగే కొండవీడు ఎక్స్‌ప్రెస్‌ను రోజూ నడపాలని, రైళ్లలో వృద్ధులకు రాయితీని పునరుద్ధరించాలని కోరినట్లు ఆయన తెలిపారు.

ఏనుగుల సంచారంతో పంట నష్టం

ప్రజాశక్తి - పార్వతీపురం రూరల్

పార్వతీపురం మన్యం జిల్లాలోని ఆంధ్రా - ఒడిశా సరిహద్దు గ్రామాలకు చేరుకున్న ఏనుగుల గుంపు పంట పొలాలపై దాడి చేసి రైతులకు తీవ్రమైన పంట నష్టాన్ని కలగజేస్తున్నాయి. గురువారం రావికోన పంచాయితీ రంగాలగూడ తోటల్లో తలదాచుకున్న ఏనుగుల మంద శుక్రవారం ఉదయం నాటికి సంఘంవలస పంచాయతీ సీతంపేట మీదుగా తానవలస సమీపాన తిష్ట చేశాయి. ఈ ఏనుగుల కదలిక వల్ల చిన్నమరికి, పెదమరికి, చందలింగి, కొత్తవలస, రంగాల గూడ, సీతంపేట గ్రామాలకు చెందిన గిరిజనులు సాగు చేస్తున్న వరి, మొక్కజొన్న పంటలను సర్వనాశనం చేశాయి. ప్రస్తుతానికి అటవీ శాఖకు చెందిన ట్రాకర్లు ఏనుగుల గుంపు గ్రామాల్లోకి రాకుండా చర్యలు చేపడుతున్నారు. పంట నష్టపోయిన రైతులు అటవీ శాఖ కార్యాలయంలో దరఖాస్తులు అందిస్తే నష్టాన్ని అంచనా వేసి పరిహారం కోసం నివేదికలు పై అధికారులకు పంపుతామని అటవీ శాఖ సిబ్బంది తెలియచేస్తున్నారు.

మెరుగైన అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక

- రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాశక్తి - భీమవరం (పశ్చిమగోదావరి జిల్లా)

స్వర్ణాంధ్ర-2047 విజన్‌లో భాగంగా పశ్చిమగోదావరి జిల్లాలో ఉన్న అన్ని అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా మెరుగైన అభివృద్ధికి సమగ్ర ప్రణాళికను రూపొందించాలని రాష్ట్ర జల వనరుల శాఖామంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరేట్లో శుక్రవారం స్వర్ణాంధ్ర-2047లో భాగంగా జిల్లా విజన్ ప్లాన్ 2024-2029 రూపొందించేందుకు సలహాలు, సూచనల స్వీకరణకు ప్రజాప్రతినిధులు, అధికారులు, పారిశ్రామికవేత్తలతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు మెరుగైన వృద్ధిరేటును సాధించే లక్ష్యంతో విజన్ ప్లాన్‌ను రూపొందించాలని తెలిపారు. ప్రధానంగా వ్యవసాయం, ఆక్వా, కోకోనట్, సముద్ర తీర ప్రాంతంలో టూరిజం, టెంపుల్ టూరిజం తదితర అంశాలను బేరీజు వేసుకుని జిల్లా అభివృద్ధికి ఉత్తమ ప్లాన్ తయారు చేయాలన్నారు. సింగపూర్, మలేషియా, ఇండొనేషియా దేశాలలో కొబ్బరి ఒక ప్రధాన వనరుగా ఉందన్నారు. ఉదాహరణకు మటన్, చికెన్‌తోపాటు స్థానికంగా రొయ్యల వినియోగం పెరిగేందుకు రొయ్యలతో కొత్త కొత్త రకాల వంటకాల తయారీ, మార్కెటింగ్, కొబ్బరి పీచుతో ప్రత్యామ్నాయ ఉత్పత్తుల తయారీ, వ్యవసాయ పరిశోధనలో బియ్యం, నూక, తవుడు వంటి ఉత్పత్తులు కాకుండా కొత్తవి అన్వేషించి అమలులోకి తీసుకురావడం వంటివి ఆలోచన చేయాలన్నారు. టూరిజం అనగానే కొడైకెనాల్, ఊటీ గుర్తుకు వస్తాయని, దానికి మించి మన జిల్లాలో టూరిజం అభివృద్ధికి విస్తారమైన గోదావరి తీరం ఉందన్నారు. సహజ సహజసిద్ధమైన అందమైన తీర ప్రాంతం ఉందని, టూరిజంతోపాటుగా టెంపుల్ టూరిజాన్ని మిళితం చేసి అభివృద్ధి చేయాలన్నారు. తద్వారా హోటల్స్, రెస్టారెంట్లు, స్థానిక ఉపాధి అవకాశాలు మెండుగా అభివృద్ధి చెందుతాయన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ తొలుత వివిధ శాఖలు రూపొందించిన విజన్ ప్లాన్‌ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఉండి ఎంఎల్‌ఎ కనుమూరి రఘురామకృష్ణంరాజు మాట్లాడుతూ అభివృద్ధిలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పట్టణానికి విమానాశ్రయం తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. తాడేపల్లిగూడెం ఎంఎల్‌ఎ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయం, ఆక్వా రంగం పోటీపడి అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఇటీవల వర్షాలు, వరదల కారణంగా రెండూ దెబ్బతిన్నాయని, వాటిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. నరసాపురం ఎంఎల్‌ఎ బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ నరసాపురం డివిజన్‌లో 19 కిలోమీటర్ల మేర తీర ప్రాంతం ఉందన్నారు. సముద్ర సంపదను మంచి రేటుకు అమ్ముకున్నప్పుడే మత్స్యకారుల జీవన స్థితిగతులు మారతాయని అన్నారు. ఈ ప్రాంతంలో ఫిషింగ్ హార్బర్ ఏర్పాటుచేస్తే మత్స్యకారులకు మంచి గిట్టుబాటు ధర వస్తుందని తెలిపారు.

అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి చర్యలు

- ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టరుకు వినతి అందజేత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ పేర్కొన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టరు వేణుగోపాల్‌ను శుక్రవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. లెక్కకు మించిన యాప్‌ల వల్ల అంగన్‌వాడీ సిబ్బంది ఇబ్బంది పడుతున్నందున వీటన్నింటినీ కలిపి ఒకే యాప్‌గా మార్చాలని కోరారు. సంక్షేమ పథకాల అమలు, పెన్షన్ల పంపిణీలో వస్తున్న సమస్యలు, బిఎల్‌ఒ విధులతో ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వినతిపత్రంలో పేర్కొన్న సమస్యలపై వేణుగోపాల్ స్పందిస్తూ.. 6,837 మినీ సెంటర్లను, మెయిన్ సెంటర్లుగా మార్చడానికి ప్రభుత్వ ఆమోదం లభించిందని, బడ్జెట్‌ను కేటాయించనున్నట్లు చెప్పారు. సిబ్బంది మరణించిన సమయంలో మట్టి ఖర్చులకు త్వరలో ఉత్తర్వులు విడుదల చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా అంగన్వాడీ సెంటర్ల నిర్వహణకు తెచ్చిన అన్ని యాప్‌లను కలిపి 2 యాప్‌లుగా మార్పులు చేస్తున్నట్లు తెలిపారు. ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు ఎఫ్.ఆర్.ఎస్ మినహాయింపు ఇస్తున్నామన్నారు. ప్రాజెక్టు, జిల్లా స్థాయిలో సంయుక్త సమావేశాలు నిర్వహిస్తామన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో యూనియన్ నాయకులు సుప్రజ, దీప్తి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపి నందిగంకు బెయిల్

ప్రజాశక్తి-అమరావతి

టిడిపి ఆఫీసుపై దాడి ఘటనపై మంగళగిరి పోలీసులు నమోదు చేసిన కేసులో వైసిపి మాజీ ఎంపి నందిగం సురేష్ బాబుకు హైకోర్టు శుక్రవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. 'రూ.15 వేలతో రెండు పూచీకత్తులు సమర్పించాలి.

చార్జిషీట్ దాఖలు చేసే వరకు ప్రతినెలా 1, 15వ తేదీల్లో దర్యాప్తు అధికారి ఎదుట హాజరుకావాలి. దర్యాప్తునకు అందుబాటులో ఉండాలి. సాక్షులను ప్రలోభపెట్టడం లేదా భయభ్రాంతులకు గురిచేయరాదు. కేసు ట్రయిల్‌కు అందుబాటులో ఉండాలి' అని జస్టిస్ విఆర్‌కె కృపాసాగర్ శుక్రవారం తీర్పు చెప్పారు. పిటిషనర్ ఫోన్ ఇవ్వకపోతే దర్యాప్తునకు సహకరించడం లేదని పోలీసులు చేసిన వాదనను తప్పుపట్టారు. కాబట్టి సురేష్ నిర్బంధాన్ని కొనసాగించాల్సిన అవసరం లేదన్నారు. ఇదే కేసులో వైసిపి సానుభూతిపరుడు అవుతు శ్రీనివాసరెడ్డికి కూడా బెయిల్ మంజూరు చేశారు.

సజ్జలకు ఊరట

టిడిపి ఆఫీసుపై దాడి ఘటనపై మంగళగిరి పోలీసులు నమోదు చేసిన కేసులో వైసిపి నేత సజ్జల రామకృష్ణారెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. తదుపరి విచారణ జరిగే ఈ నెల 25వ తేదీ వరకు సజ్జలపై తొందరపాటు చర్యలు తీసుకోరాదని జస్టిస్ విఆర్‌కె కృపాసాగర్ మధ్యంతర ఆదేశాలు జారీ చేశారు. టిడిపి ఆఫీసుపై దాడి కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ సజ్జల వేసిన పిటిషన్ తరపున సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదించారు. పోలీసుల తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూథ్రా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెండ లక్ష్మీనారాయణ వాదనలు వినిపించారు. తదుపరి విచారణ ఈ నెల 25కు వాయిదా పడింది.

బదిలీ ఉత్తర్వులను అమలు చేయడం లేదంటూ పిటిషన్

ఉద్యోగుల బదిలీల జాబితాను జడ్‌పి సిఇఒ, డిప్యూటీ సిఇఒలు అమలు చేయడం లేదని పేర్కొంటూ ఒంగోలు జడ్‌పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ హైకోర్టును ఆశ్రయించారు. ప్రతివాదులైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి, ఆ శాఖ డైరెక్టరు, ప్రకాశం జిల్లా కలెక్టరుతోపాటు వ్యక్తిగత హోదాలో ప్రతివాదులుగా ఉన్న జడ్‌పి సిఇఒ మాధురి, డిప్యూటీ సిఇఒ హనుమంతరావుకు హైకోర్టు నోటీసులిచ్చింది. దసరా సెలవుల తర్వాత విచారణ జరుపుతామని జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి ఆదేశించారు.

'రిజర్వు మద్యం షాపుల వివరాల వెల్లడికి ఉత్తర్వులు ఇవ్వలేం'

రాష్ట్ర ప్రభుత్వ నూతన మద్యం విధానంలో భాగంగా గీత కార్మికుల కోసం రిజర్వ్ చేసిన షాపుల వివరాలను వెల్లడించాలన్న పిటిషన్లలో ఉత్తర్వుల జారీకి హైకోర్టు నిరాకరించింది. ఈ మేరకు అనుబంధ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఇది విధాన నిర్ణయం కాబట్టి జోక్యం చేసుకోలేమని జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. గీత కార్మికుల కోసం రిజర్వ్ చేసిన దుకాణాలను ఎక్కడెక్కడ ఏర్పాటు చేసేదీ వెల్లడించేలా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలంటూ కృష్ణా జిల్లా, కొడాలి గ్రామస్తుడు పరుచూరి శ్రీనివాసరావు, గురజాడకు చెందిన జంపన శ్రీనివాస గౌడ్ వేర్వేరుగా వేసిన పిటిషన్లపై విచారణను నవంబరు 15కు హైకోర్టు వాయిదా వేసింది.

223 కేజీల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి - సీలేరు

అక్రమంగా తరలిస్తున్న రూ.11 లక్షలు విలువ చేసే 223 కేజీలు గంజాయి స్వాధీనం చేసుకొని ముగ్గురు నిందితుల్ని అరెస్ట్ చేసి రిమైండ్ తరలించినట్లు స్థానిక ఎస్ఐ రామకృష్ణ వెల్లడించారు. ఈ మేరకు కేసు వివరాలను ఆయన శుక్రవారం మీడియాకు వెల్లడించారు. ఎస్ఐ కథనం ప్రకారం... ఒరిస్సా నుంచి గంజాయి అక్రమంగా సీలేరు వైపు వస్తుందని విశ్వసనీయ సమాచారం మేరకు ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు స్థానిక ఏపీ జెన్కో గుంటవాడ రిజర్వాయర్ చివర పోలీసులు శుక్రవారం కాపు కాశారు. ఈ క్రమంలోనే అటువైపు నుంచి రిజర్వాయర్ పైకి వస్తున్న ఆటోలో ఉన్న వారు పోలీసులు రాకను దూరంగా ఆటో నిలిపివేశారు. వెంటనే పోలీసులు స్మగ్లర్లను పట్టుకునేందుకు ప్రయత్నించగా ముగ్గురు తప్పించుకున్నారు. మరో ముగ్గురు నిందితులు పట్టుబడ్డారు.

వారి నుండి 223 కేజీలు గంజాయిని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ తరలించారు. నిందితుల వద్ద నుంచి రెండు మొబైల్ ఫోన్లు, రూ.1500 నగదు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులును విచారించగా దుప్పిలివాడ పంచాయతీ చల్లని శిల్ప గ్రామానికి చెందిన వారిగా ఒప్పుకున్నన్నారు. మల్కనగిరి జిల్లా పప్పులూరు పంచాయితీ కలిమెలా బ్లాక్ కప్పతోట్టి గ్రామంలో గంజాయి కొనుగోలు చేసి మహారాష్ట్రకు తరలిస్తున్నారని తెలిపారు. తప్పించుకుని ముగ్గురితో పాటు మరొక ఇద్దరు సూత్రధారులు ఉన్నారని వారికోసం గాలింపు చర్యలు చేపడుతున్నామని ఎస్ఐ పేర్కొన్నారు.

ఆ ఎన్నికలపై తొందరెందుకు?

- ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు సుప్రీం ప్రశ్న

న్యూఢిల్లీ : ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ స్థాయీ సంఘంలోని చివరి సీటు కోసం ఎన్నిక జరిపించేందుకు అంత తొందర ఎందుకని లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాను ఢిల్లీ కోర్టు ప్రశ్నించింది. అంతేకాదు.. దీనికి సంబంధించిన ఛైర్మన్ ఎన్నిక నిర్వహణపైనా స్టే విధించింది. జస్టిస్ పిఎస్ నరసింహ, జస్టిస్ ఆర్ మహాదేవన్ నేతృత్వంలోని బెంచ్ ఈ కేసుకు సంబంధించి విచారణ చేపట్టింది. 'నామినేషన్ అంశం కూడా ఉంది.. దానిని పర్యవేక్షించేందుకు అక్కడ మేయర్ ఉన్నారు. మీకు అధికారం ఎక్కడి నుంచి వచ్చింది..? ఇలా జోక్యం చేసుకొంటూ పోతే ప్రజాస్వామ్యం ఏమైపోతుంది. దీనిలో కూడా రాజకీయాలా..?' అని న్యాయమూర్తులు.. లెఫ్టినెంట్ గవర్నర్‌ను నిలదీశారు. అనంతరం బిజెపికి చెందిన సుందర్ సింగ్ తన్వర్‌ను కమిటీలోకి ఎన్నుకోవడంపై మేయర్ షెల్లీ ఓబ్రాయ్ దాఖలు చేసిన పిటిషన్‌పై స్పందన తెలియజేయాలని ఎల్‌జిని బెంచ్ ఆదేశించింది.

మరోవైపు ఆప్ దాఖలు చేసిన పిటిషన్‌పై బెంచ్ స్పందించింది. 'ఇప్పట్లో ఎన్నికలు నిర్వహించొద్దు.. రెండు వారాల తర్వాత చూడండి' అని సూచించింది. మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ స్థాయీ సంఘంలో ఖాళీగా ఉన్న ఆరోస్థానం కోసం గత నెల నిర్వహించ తలపెట్టిన ఎన్నికలో చివరి క్షణాన లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్‌జి) వికె సక్సేనా జోక్యంతో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. అంతకుముందు జరిగిన ఎంసిడి సమావేశంలో కౌన్సిలర్లను తనిఖీ చేశారన్న కారణంగా తలెత్తిన గందరగోళం మధ్య స్థాయీ సంఘం ఎన్నికను మేయర్ షెల్లీ ఓబెరాయ్ అక్టోబరు 5వ తేదీకి వాయిదా వేశారు.

లంకాజోడులో దారుణం

- పిల్లలకు విషమిచ్చి తల్లి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - కురుపాం (పార్వతీపురం మన్యం జిల్లా)

పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం మండలం లంకాజోడు గ్రామంలో శుక్రవారం సాయంత్రం దారుణం చోటుచేసుకుంది. పిల్లలకు విషమిచ్చి తల్లి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. గ్రామస్తులు అందించిన సమాచారం మేరకు.. కుటుంబ కలహాల నేపథ్యంలో రమ్య అనే మహిళ తన 6 నెలల చిన్నారికి, 5 ఏళ్ల కుమారునికి విషం పట్టి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డారు. గ్రామస్తులు గమనించి వెంటనే వారిని భద్రగిరి ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక వైద్యం అనంతరం మెరుగైన వైద్యం కోసం పార్వతీపురం జిల్లా ఆస్పత్రికి తరలించారు. రమ్య భర్త రమేష్ పార్వతీపురంలో పోలీసు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

పరిహారంలో ఊరట కరువు

రైతులకు అందని ప్రభుత్వ సాయం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

వరద ముంపునకు గురై పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు కనీస ఊరట లభించడంలేదు. కృష్ణా నది పరీవాహక ప్రాంతంలో భారీగా నష్టపోయిన రైతులకు వివిధ కారణాలను సాకుగా చూపి నష్ట గణన చేయలేదు. దీంతో నష్టపోయిన రైతుల్లో కొందరికే పాక్షికంగా పరిహారం అందింది. మరికొందరి పేర్లు అసలు నష్ట గణన జాబితాలోనే నమోదు కాలేదు. దీంతో బాధిత రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా వారి గోడు పట్టించుకునేవారే కరువయ్యారు.

కృష్ణా జిల్లాలోని నదీ పరీవాహక ప్రాంతంలోని అత్యధిక విస్తీర్ణంలో పసుపు, కంద, అరటి, కూరగాయలు, పూల తోటలతోపాటు ఉద్యాన పంటలను రైతులు సాగు చేశారు.

ఇందుకుగాను ఇప్పటికే భారీగా పెట్టుబడి పెట్టారు. పసుపునకు ఎకరాకు రూ.90 వేలు, కందకు రూ.2.50 లక్షలు, అరటి, చెరకు, కూరగాయల తోటలకు రూ.50 వేల వరకు ఖర్చు చేశారు. గత నెలలో వచ్చిన భారీ వరదలకు నదీ కరకట్ట లోపల ఉన్న వ్యవసాయ భూములు ముంపునకు గురయ్యాయి. పంటలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయి.

పరిహారం చెల్లింపులోనూ సమస్యలు

జిల్లాలోని 9,616 సర్వే నంబర్లలోగల 3,139.272 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. దీంతో బాధిత రైతులకు రూ.10.80 కోట్ల మేర పరిహారం అందించాల్సి ఉంది. అయితే, ఐదెకరాలలోపు విస్తీర్ణానికి మాత్రమే ప్రభుత్వం పరిహారాన్ని పరిమితం చేసింది. ముంపునకు గురైన పొలాలను ఆధార్ కార్డుల ఆధారంగా అధికారులు కుదించారు. ఈ నేపథ్యంలో 6,5511 మంది రైతులకు రూ.10.42 కోట్ల మేర పరిహారం జమ కావాల్సి ఉంది. కొందరి రైతుల బ్యాంకు ఖాతాలకు ఆధార్ లింకు లేకపోవడంతో నగదు జమకాలేదని అధికారులు చెబుతున్నారు. మరోపక్క వివిధ కారణాలతో తమ భూములకు ఎన్యుమరేషన్ చేయకపోవడంతో పరిహారానికి దూరమయ్యాయని రైతులు వాపోతున్నారు.

పరిహారం రాలేదు

నలుకుర్తి సుధాకరరావు, రైతు, సూరపనేనిపాలెం, ఘంటసాల మండలం

ఎకరంలో అరటి తోట, అరెకరం చెరకు తోట సాగు చేశా. 1.50 ఎకరాలకు రూ.65 వేలు పెట్టుబడి పెట్టా. కృష్ణానదికి వచ్చిన వరదకు పంట మునిగిపోయింది. అధికారులు ఎన్యుమరేషన్ చేయలేదు. నాకు పరిహారం రాలేదు.

లీజు పట్టా ఉన్నా అందలేదు

బుర్రె రాజేష్, రైతు, పాపవినాశనం, ఘంటసాల మండలం

పాపవినాశనం లంకలో ఎకరంలో మిరప, ఎకరంలో వంగ పంటలు సాగు చేశాను. ఎకరాకు రూ.50 వేల చొప్పున లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టాను. అప్పులు చేసి పంట సాగు చేశాను. వరదకు పంట మునిగిపోయింది. భూమి సాగుకు లీజు పట్టా ఉంది. కానీ అధికారులు ఎన్యుమరేషన్ చేయలేదు. ప్రభుత్వ పరిహారం రాలేదు.

ప్రయివేటు గ్రామ కంఠం భూమికి ఎన్యుమరేషన్ చేయలేదు

గొరిపర్తి సురేష్‌బాబు, రైతు, నడకుదురు, చల్లపల్లి

4.40 ఎకరాల్లో పసుపు పంట సాగు చేశా. ఎకరాకు రూ.90 వేలు పెట్టుబడి పెట్టాను. ఎకరాకు రూ.14 వేల చొప్పున 2.40 ఎకరాలకు పరిహారం ఇచ్చారు. మరో 2 ఎకరాలకు పరిహారం జమకాలేదు. ఎన్యుమరేషన్ ఎందుకు చేయలేదని అడిగితే గ్రామ కంఠం భూమి అని చెబుతున్నారు. రెండెకరాలు ప్రయివేటు గ్రామ కంఠం భూమి అని అధికారులకు వివరించినా ఎన్యుమరేషన్ చేయడం లేదు.

బహిరంగ ప్రకటన

ICICI Bank | **బ్రాంచ్ ఆఫీసు:** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్స్, బొమ్మనహల్లి హుసూర్, మెయిన్‌రోడ్, బెంగళూరు-560068.

దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు వారు బ్యాంకు నుండి పొందిన రుణ సదుపాయాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో డిఫాల్ట్ చెందినందున మరియు రుణాలు నాన్- పెర్ఫామింగ్ అసెట్స్ (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్-2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసును వారి గతంలో తెలిసిన చిరునామాలు కలిగిన వారికి నోటీసు జారీచేయబడినది, అయితే, అది వారికి చేరకుండానే వెనుదిరిగింది కావున, ఈ బహిరంగ ప్రకటన రూపేనా తెలియజేస్తున్నాము.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు/ (రుణ ఖాతా నెంబరు) & చిరునామా	సెక్యూర్డ్ అసెట్/ స్వాధీనం చేసుకొను ఆస్తి చిరునామా	నోటీసు పంపిన తేది/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తాలు	ఎన్‌పిఏ తేది
1.	బాబు స్టోన్స్, ప్రతినిధియైన దీని యజమాని: ఎ బాబు & ఎ లక్ష్మి/ డి.నెం.30-136, గుండయ్య తోట, చిలకలూరిపేట, గుంటూరు 522616/ 280505500160.	ఎస్ఆర్ఓ చిలకలూరిపేట & డి.ఆర్.ఓ, నరసరావుపేట మునిసిపాలిటీ పరిమితుల్లో, బ్లాక్ నెం.29, పసుమర్రు గ్రామం, డి నెం.806/222, డోర్ నెం.29/106, అసెస్‌మెంట్ నెం.17450 కలిగిన ఆస్తి 64చ.గ.లవిస్తీర్ణపు స్థల ఆస్తి మొత్తం కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా (64 చ.గ.ల విస్తీర్ణపు ఏరియా: సరిహద్దులు: ఉత్తరం: టి సుబ్బులు ప్రహారి గోడ-18.0అ.లు, దక్షిణం: బజార్ 18.0.అ.లు, తూర్పు: జె నారాయణమ్మ మరియు ఈ ఆస్తి మధ్య 47.6 అ.ల ఉమ్మడి గోడ, పడమర: వి ఈశ్వరమ్మ మరియు ఈ ఆస్తి మధ్య 47.6 అ.ల ఉమ్మడి గోడ.	September 06,2024 Rs. 10,56,005.13/-	'29/07/ 2024
2.	కెబిఆర్ ఏజెన్సీస్, ప్రతినిధియైన దీని యజమాని: కెవిస్ కెవిస్ వరప్రసాద్, నెల్లూరి రమేష్ & నెల్లూరి మౌనిక/ నెం.112/1, పిచికల పాలెం, దొండపాడు, తుళ్లూరు గుంటూరు, మంగళగిరి-522237/ 362605500048	**ఐటం-1:** గుంటూరు జిల్లా, అమరావతి రిజిస్ట్రేషన్ జిల్లా, తుళ్లూరు ఉపజిల్లా, తుళ్లూరు మండలం, దొండపాడు గ్రామ పంచాయతీ ఏరియా, దొండపాడు గ్రామం, డి.నెం.30 మరియు డోర్ నెం.3-34 కలిగిన దానిలో గడ్డి వేసిన ఇల్లు శిథిలావస్థలో ఉంది మరియు తొలగించిన తర్వాత దాని విస్తీర్ణం 302.7చ.గ.లు మరియు ఇందులోని 138.7 చ.గ.ల రెసిడెన్షియల్ బిల్డింగ్ సరిహద్దులుగా ఉంది: తూర్పు: దిగువ 2వ ఐటం నెల్లూరి రమేష్ కొంత విస్తీర్ణం మరియు కొమ్మినేని సీతారామయ్య కొంత విస్తీర్ణం ఆ విధంగా 53.0అ.లు; దక్షిణం: కొమ్మినేని రామారావుకు చెందిన ఆస్తి 24.9 అ.లు; పడమర: నెల్లూరి నరసింహారావుకు చెందిన సి-షెడ్యూల ఆస్తి-52.3 అ.లు, ఉత్తరం: పంచాయతీ బజార్, 22.9అ.లు. ఈ సరిహద్దుల పరిధిలో138.7 చ.గ.ల. నివాసిత బిల్డింగ్ కవరుచేస్తున్న ప్రస్తుతంఉన్న అన్ని నిర్మాణాలతో. **ఐటం-2:** గుంటూరు జిల్లా, అమరావతి రిజిస్ట్రేషన్ జిల్లా, తుళ్లూరు ఉపజిల్లా, తుళ్లూరు మండలం, దొండపాడు గ్రామపంచాయతీ ప్రాంతం, దొండపాడు గ్రామం డి.నెం.30 మరియు అందులోని డోర్ నెం.3-34, దానిలో ఉన్న ఇల్లు శిథిలావస్థలో ఉంది మరియు తీసివేసిన తర్వాత 302.7 చ.గ.ల విస్తీర్ణం మరియు దాని నుండి 24 చ.గ.ల ఖాళీ స్థలం. సరిహద్దులుగా: తూర్పు: కొమ్మినేని సీతారామయ్యకు చెందిన ఆస్తి 24 అ.లు, దక్షిణం: కొమ్మినేని సీతారామయ్యకు చెందిన ఆస్తి, 9 అ.లు; పడమర: నెల్లూరి రమేష్‌కు చెందిన పై 1వ ఐటం ఆస్తి- 24 అ.లు, ఉత్తరం: పంచాయతీ బజార్, 9 అ.లు. ఈ సరిహద్దుల పరిధిలో 24 చ.గ.ల ఖాళీ స్థలం. ఈ విధంగా, పైన పేర్కొన్న రెండు ఐటంలు 162.7 చ.గ.ల విస్తీర్ణంలోని అన్ని నిర్మాణాలతో పాటు నివాస భవనంతో పాటుగా ఉంటాయి.	September 09,2024 Rs. 72,14,635.00/-	'14/07/ 2024
3	ఎన్ఎన్ ఇన్‌ఫ్రా, ప్రతినిధియైన దీని యజమాని: యమెల సుజనా & పరసా శ్రీకాంత్/షాప్ నెం.47, ఉద్యోగ భవన్ కాంప్లెక్స్, సిరిపురం, విశాఖపట్నం, విశాఖపట్నం-530027/ 126905500337.	సిడింబి అగ్రహారం, ఎడెంపల్లి, మచిలీపట్నం టౌన్, కృష్ణా జిల్లాలోని వార్డు నెం.17, సర్వే నెం.373/1 ద్వారా కవరుచేసిన ప్లాట్ నెం.54 పార్ట్, డోర్ నెం.17/278-1 కలిగిన అందులోని ఇంటితోసహా 40 చ.గ.లు మరియు 356 చ.గ.లు లేదా 297.616 చ.మీ.లు అనగా 316 చ.గ.ల విస్తీర్ణం సాంకేతిక నివేదిక ప్రకారం. ఐటం నెం.1 సైట్ సరిహద్దులు: తూర్పు: ఐటం నెం.2 మరియు సయ్యద్ నస్రీన్ ఇల్లు, దక్షిణం:పి.మల్లిఖార్జునరావు ప్రహారి గోడ, పడమర: జి.కోటేశ్వరరావు ప్రహారి గోడ, ఉత్తరం: ఎ.రాఘవరావు ప్రహారి గోడ. ఐటం నెం.2 యొక్క సైట్ సరిహద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: సయ్యద్ నస్రీన్ సైట్ మరియు ఇల్లు, పడమర: ఐటమ్ నెం.1, ఉత్తరం: ఎ.రాఘవరావు యొక్క ప్రహారి గోడ.	September 06,2024 56,00,011.50/-	'19/07/ 2024
4	నెలవల్లి రామ కృష్ణ, ప్రతినిధియైన దీని యజమాని: నెలవల్లి రామ కృష్ణ/డి.నెం. 10-37, ముత్యాలమ్మ దేవాలయం, గురజాల, గుంటూరు-522415/ 307305500063	గుంటూరు జిల్లా, నరసరావుపేట రీజి-జిల్లా, గురజాల ఉపజిల్లా, గురజాల మండలం, గురజాల గ్రామపంచాయతీ ఏరియా మరియు గ్రామం, డోర్ నెం.38/3బి2, బ్లాక్ నెం.8, డోర్ నెం.8-84, అసిస్ట్ నెం.5123 కలిగిన 69.44 చ.గ.ల విస్తీర్ణం మొత్తం కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా, ప్రస్తుతం గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు ఆర్‌సిసి రూఫ్ నిర్మాణం. 69.44చ.గ.లు (లేదా) 58.66 చ.మీ.ల విస్తీర్ణంలో ఉన్న సరిహద్దులు, ప్రస్తుతం ఉన్న గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు ఆర్‌సిసి నిర్మాణం. ప్రస్తుతం ఉన్న అన్ని నిర్మాణాలతో కూడిన ఆర్‌సిసి నివాస భవనం (69.44 చ.గ.ల విస్తీర్ణంలో సరిహద్దులు: ఉత్తరం: పంచాయితీ బజార్-30 అ.లు, దక్షిణం: నెలవల్లి సైదయ్య బహుమతిగాఇచ్చిన స్థలం, 32.1/2 అ.లు, తూర్పు: పంచాయితీ బజార్-20 అ.లు, పడమర: నెలవల్లి సైదయ్య బహుమతిగాఇచ్చిన స్థలం, 32.1/2 అ.లు.	September 12, 2024 Rs. 9,13,815.91/-	03/06/ 2024

నోటీసు సరిగా బట్వాడాఅగుట కొరకు తగిన చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/ మరియు/లేదా వారి హామీదారులు (వర్తించినట్లుగా) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం, 2002 యొక్క నియమాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవటంతో పాటు ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులు కాలవ్యవధిలోగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.

తేది: అక్టోబర్ 05, 2024
ప్రదేశం: విజయవాడ

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

సంపదలో బెజోస్‌ను అధిగమించిన జూకర్‌బర్గ్

- 14వ స్థానంలో అంబానీ
- బ్లూమ్‌బర్గ్ ఇండెక్స్ వెల్లడి

న్యూయార్క్: ప్రపంచంలో అత్యంత సంపన్నుల్లో ఇప్పటి వరకు రెండో స్థానంలో ఉన్న అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్‌ను మెటా సిఇఒ మార్క్ జూకర్‌బర్గ్ అధిగమించారు. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ ఇండెక్స్ ప్రకారం.. రెండో అత్యంత సంపన్నుడిగా జూకర్‌బర్గ్ నిలిచారు. ఇటీవల మెటా షేర్లు అంచనాలు మించి 23 శాతం పెరగడంతో జూకర్‌బర్గ్ సంపద అమాంతం పెరిగింది. కాగా.. టెస్లా అధినేత ఎలన్‌మస్క్ 265 బిలియన్ డాలర్లతో అగ్రస్థానంలో కొనసాగారు. జూకర్‌బర్గ్ నికర సంపద 206 బిలియన్ డాలర్లకు చేరింది. 205 బిలియన్ డాలర్లతో బెజోస్ మూడో స్థానానికి తగ్గారు. భారత్‌కు చెందిన ముకేష్ అంబానీ 107 బిలియన్ డాలర్లతో 14వ స్థానంలో ఉన్నారు. గౌతమ్ అదానీ 100 బిలియన్ డాలర్లతో 17వ స్థానంలో నిలిచారు.

వచ్చే ఐదేళ్లలో తలసరి ఆదాయం రెట్టింపు

- మంత్రి సీతారామన్ అంచనా



న్యూఢిల్లీ : వచ్చే ఐదేళ్లలో ప్రజల తలసరి ఆదాయం రెట్టింపు కానుందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. శుక్రవారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన కౌటిల్య ఎకనామిక్ కాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపడుతున్న పలు నిర్మాణాత్మక చర్యల వల్ల ప్రజల జీవన ప్రమాణాల్లో అనూహ్య మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. దేశంలో అసమానతలు తగ్గడంతో పాటు గ్రామాలు, పట్టణాలు అభివృద్ధిలో నడుస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. దేశంలో రూ.2,730 డాలర్ల తలసరి ఆదాయాన్ని చేరడానికి 75 ఏళ్లు పట్టిందన్నారు. మరో 2వేల డాలర్లను చేరడానికి ఐదేళ్లు మాత్రమే పట్టిందన్నారు. 2047 నాటికి స్వాతంత్ర్యం వచ్చి శతాబ్దం పూర్తికానుందని.. అప్పటి కల్లా భారత్ అభివృద్ధి చెందిన దేశాల సరసన చేరనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

రూ.500 కోసం హత్య

- తండ్రిని చంపిన కుమారుడు

ప్రజాశక్తి- గుడిపల్లి (చిత్తూరు జిల్లా):

ఖర్చులకు డబ్బులు ఇవ్వలేదని కొడుకు తండ్రిని హత్య చేసిన సంఘటన చిత్తూరు జిల్లా గుడిపల్లి మిట్టూరు గ్రామంలో శుక్రవారం జరిగింది. ఎస్ఐ శ్రీనివాసులు తెలిపిన వివరాలు మేరకు... చిత్తూరు జిల్లా గుడిపల్లి మండలం మిట్టూరు గ్రామానికి చెందిన వెంకటేష్ (76) గత కొంత కాలంగా తనకు వస్తున్న పింఛన్ డబ్బులు ఆదా చేసుకుంటూ ఉండేవారు. ఆయన కుమారుడు సోమశేఖర్ మద్యానికి బానిసై తరచూ డబ్బులు ఇవ్వాలని తండ్రితో గొడవ పడుతూ ఉండేవాడు. ఇటీవల వెంకటేష్‌కు పింఛన్ డబ్బులు రావడంతో గురువారం రాత్రి తనకు రూ.500లు ఇవ్వాలని తండ్రితో సోమశేఖర్ గొడవ పడ్డాడు. ఈ క్రమంలో తండ్రి తలపై కర్రతో తీవ్రంగా కొట్టాడు. దీంతో వెంకటేష్ అక్కడికక్కడే మరణించారు. మృతునికి సోమశేఖర్‌తోపాటు ముగ్గురు కుమార్తెలు, భార్య ఉన్నారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సోమశేఖర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్ఐ శ్రీనివాసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

Chola Enter a better life

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ కార్యాలయం: చోలా క్రెస్ట్, సూపర్ బి, సి54 మరియు సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600 032.

స్వాధీనత నోటీసు [(అనుబంధం IV) (రూల్ 8(1) క్రింద]

ఏదైతే దిగువసంతకందారు అయిన మెస్సర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారి, సెక్యూరిటీజైషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అధికారాలు అధ్యాయనం చేస్తూ, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోపల తదుపరి వడ్డీ మరియు సదరు నోటీసులో పేర్కొన్న మొత్తం తిరిగిచెల్లించుటకు రుణగ్రహీతలు **(పేరులు మరియు చిరునామా దిగువ పేర్కొనబడినాయి)** పిలుస్తూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద దిగువ పేర్కొన్న తేదిన డిమాండ్ నోటీసు జారీచేయబడింది.

రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలమైనందున, ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుతూ చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి అందించిన అధికారాలు అధ్యాయనం చేస్తూ ఇక్కడ దిగువ వివరించిన ఆస్తిని దిగువసంతకందారుడు స్వాధీనపరుచుకోవడమైంది. ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారు ఇక్కడ క్రింద పేర్కొన్న మొత్తం మరియు దానిపిమ్మట వడ్డీ మెస్సర్స్. చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క చార్జ్‌కు లోబడి జరుపవచ్చును.

రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

క్ర సం	రుణగ్రహీతల పేరు మరియు చిరునామా మరియు రుణ ఖాతా నెంబర్	డిమాండ్ నోటీసు తేది	బకాయి మొత్తం	స్వాధీనతా ఆస్తి వివరణ	స్వాధీనతా తేది
1.	రుణ ఖాతా నెం(లు): HL05RAS000063534 **1. పుణ్యాల పెద్దిరెడ్డి, సుగుణ పుణ్యాల, అందరి నివాసం:** డో.నం.8-51, బిలాల్ మస్జిద్ ఏరియా, పిడుగురాళ్ల, గుంటూరు, జమున స్కూల్ వద్ద, పిడుగురాళ్ల-522413. ఇక్కడ కూడా : డో.నం.198/2/బ్లాక్ నం.8, డో.నం.851 వద్ద, బిలాల్ మస్జిద్ ఏరియా వద్ద, జమున స్కూల్ వద్ద, పిడుగురాళ్ల మున్సిపాలిటీ పల్నాడు జిల్లా-522413, ఎ.పి., పిడుగురాళ్ల-522413.	30-07-2024	**30.07.2024** నాటికి **రూ.20,62,482/-** (ఇరవై లక్షల అరవై రెండు వేల నాలుగు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే) మరియు దానిపై వడ్డీ.	నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ల ఉపజిల్లా, పిడుగురాళ్ల మండలం, పిడుగురాళ్ల మున్సిపాలిటీ వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ డో.నం.8-51, జమున స్కూల్ ఏరియా, పిడుగురాళ్ల డో.నం.198/2 విస్తీర్ణం 78.54 చ.గ.లు. లేదా 65.97 చ.మీ.లు. ఆ ఆర్‌సిసి జి+1 భవనం ఉన్న హద్దులు : తూర్పు : కార్యనిర్వాహకుల మిగిలిన సైట్ 58.10 అ.లు., దక్షిణం : బజా 24 అ.లు., పడమర : గుండ పూర్ణచంద్రరావు మొదలైనవారి ఆస్తి గోడ 63.7 అ.లు., ఉత్తరం : యక్కల నరసింహారావు ఆస్తి 0 అ.లు. తో అన్నీ సౌలభ్య హక్కులు.	స్వాధీనతా తేదీ : 01-అక్టోబరు-2024

తేది: 01-అక్టోబరు-2024
ప్రదేశం: పిడుగురాళ్ల

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున అధీకృత అధికారి

HINDUJA HOUSING FINANCE

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

సిఐఎన్: U65922TN2015PLC10093

నమోదిత కార్యాలయం : 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సాయిదాపేట, చెన్నై-600015. తమిళనాడు, ఇండియా

రీజినల్ కార్యాలయం : 2వ అంతస్తు, టి19 టవర్స్, కర్బల మైదాన్, రాణీగంజ్, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500003. www.hindujahousingfinance.com

అనుబంధం-IV స్వాధీనత నోటీసు (స్థిరాస్తి)

ఏదైతే, దిగువసంతకందారు అయిన హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002, (2002 యొక్క యాక్ట్ నం.54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(2) క్రింద అందించిన అధికారాలను ఉపయోగించుకుంటూ డిమాండ్ నోటీసును జారీ చేయడమైనది. రుణగ్రహీతలు/హామీదారులకు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు మొత్తాన్ని చెల్లించాలని సదరు నోటీసులో పేర్కొనడం జరిగింది. రుణగ్రహీతలు/హామీదారులు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు, దిగువసంతకందారుడు క్రింద వివరించిన ఆస్తిని సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువుతూ సెక్షన్ 13 (4) కింద భౌతికంగా స్వాధీనం చేసుకోవడం జరిగింది.

క్ర సం.	దరఖాస్తు నం. రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతల పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	నాటికి పూర్తి బకాయి మొత్తం	భౌతిక స్వాధీనతా తేది
1	1. శ్రీ.వీరేష్ కుమార్ పసుపులేటి, తండ్రి. పసుపులేటి రంగారావు (రుణగ్రహీత), 2. శ్రీమతి. కనకదుర్గా పసుపులేటి, భర్త. శ్రీ.వీరేష్ కుమార్ పసుపులేటి (సహ రుణగ్రహీత), నివాసం : డో.నం.5-296, కాకాని పార్క్ సెంటర్, ఉయ్యూరు, విజయవాడ, కృష్ణా జిల్లా, ఎపి-521165. **లోన్ అకౌంట్ నం.: AP/VWD/BENZ/A000000315 & AP/VWD/VJDA/A000000217.**	**14.09.2023, రూ.29,12,549/-** (ఇరవై తొమ్మిది లక్షల పన్నెండు వేల ఐదు వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే)	**28.08.2024, రూ.33,98,862/-** (ముప్పై మూడు లక్షల తొంభై ఎనిమిది వేల ఎనిమిది వందల అరవై రెండు రూపాయలు మాత్రమే)	01-10-2024
	ఆస్తి వివరణ : కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం ఎస్.ఆర్.ఓ.పరిధిలోని గొల్లపుడి గ్రామం మరియు గ్రామ పంచాయతీలో ఉన్న మూల్యాంకనం నం.6160, డో.నం.4-78/1, ఆర్.ఎస్.నం.554/2లోని అవిభక్త వాటా పరిధి65.0 చ.గ.లు. లేదా 54.34 చ.మ.లు. నిర్మాణంలో మొత్తం పరిధి 194.4 చ.మీ.లు., "బి.వి.ఎన్. టవర్స్" పేరు మరియు శైలి క్రింద నిర్మింబడిన గ్రూప్ ఇళ్లలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నం.జి-3 తో ప్లింత్ ఏరియా 650.0 చ.అ.లు., 50.0 చ.అ.లు. కొరకు కామన్ ఏరియా, 100.0 చ.అ.లు. కార్ పార్కింగ్ తో పాటు ఇతర ఉమ్మడి సౌలభ్య హక్కులు మరియు సౌకర్యాలతో నీటి పంపు కనెక్షన్, మెట్లకేస్ మొదలైనవి., ఉన్న హద్దులు : షెడ్యూల్-2 : 'ఎ' షెడ్యూల్ (మొత్తం స్థలం సరిహద్దులు : 194.4 చ.గ.లు.) తూర్పు : పి.వి.ప్రభాకరరావు ఆస్తి 50.0 అ.లు., దక్షిణం : పంచాయతీ బజారు 35.0 అ.లు., పడమర : ధనేకుల వెంకటేశ్వరరావు మరియు ఇతరుల ఆస్తులు 50.0 అ.లు., ఉత్తరం : అయినాల రవీంద్రనాథ్, పొన్నం భాస్కరరావు ఆస్తులు.			
2	1. శ్రీ.విశాల్ సెథియా, తండ్రి. మోహన్ లల్జీ సెథియా (రుణగ్రహీత), 2. శ్రీమతి. వనిత సెథియా (సహ రుణగ్రహీత) నివాసం : డో.నం.11-12-3, మేకల వారీ వీధి, కొత్తపేట, ఒన్‌టౌన్, విజయవాడ, కృష్ణ, ఎపి-520001. **లోన్ అకౌంట్ నం.: AP/VWD/VJDA/A000000449.**	**20.11.2023, రూ.40,21,871/-** (నలభై లక్షల ఇరవై ఒక్క వేల ఎనిమిది వందల డెభై ఒక్క రూపాయలు మాత్రమే)	**28.05.2024, రూ.44,54,401/-** (నలభై నాలుగు లక్షల యాభై నాలుగు వేల నాలుగు వందల ఒక్క రూపాయలు మాత్రమే)	01-10-2024
ఐటమ్ నెం-2: నిర్మాణం వివరములు: సంధ్యా కన్‌స్ట్రక్షన్స్, మూడవ అంతస్తులోని **ఫ్లాట్ నెం.2. హద్దులు:** తూర్పు: శూన్యాకాశం, దక్షిణం: శూన్యాకాశం, పడమర: ఉమ్మడి వరండా, లిఫ్ట్, ఉత్తరం: శూన్యాకాశం. పైన పేర్కొన్న నాలుగు సరిహద్దుల్లో 794.81376 చ॥అ॥ ప్లింత్ ఏరియా, ఉమ్మడి ఏరియా130 చ॥అ॥, టూ వీలర్ పార్కింగ్ 20 చ॥అ॥, అసంపూర్తిగా నిర్మించిన ఫ్లాట్, ప్రస్తుతం పూర్తయినది. **టైటిల్ హోల్డర్ పేరు: శ్రీ దొండపాటి రమేష్ మరియు శ్రీమతి నాగ జ్యోతి కామరాజుగడ్డ.**

తేది: 11.09.2024, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

ధాన్యం కొనుగోలులో సమస్యలు రాకూడదు

- తేమశాతం, గోనె సంచులపై ఇబ్బందులు నివారించండి
- అధికారులకు మంత్రి కొలుసు పార్థసారధి ఆదేశం

ప్రజాశక్తి - ఏలూరు

ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి సమస్యలూ ఉత్పన్నం కాకూడదని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి స్పష్టం చేశారు. శుక్రవారం ఏలూరు కలెక్టరేట్‌లో ఖరీఫ్ ధాన్యం కొనుగోలుపై రైస్‌మిల్లర్లు, ట్రాన్స్‌పోర్టర్లు, పౌర సరఫరాల శాఖాధికారులతో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డితో కలిసి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ రైస్‌మిల్లును సంప్రదించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలులో తేమ శాతం విషయంలో ఒకేసారి తేమ కొలిచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. దీనికి ఆయా రైతు సేవా కేంద్రాల వద్ద టెక్నికల్ అసిస్టెంట్‌తోపాటు మిల్లర్ల అసోసియేషన్ తరపున ఒకరిని ఉంచాలన్నారు. ధాన్యం రవాణా చేసే ప్రతి లారీలో కచ్చితంగా టార్పాలిన్ అందుబాటులో ఉంచాలన్నారు. గోనె సంచుల సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి మాట్లాడుతూ గోనెసంచుల విషయంలో రైస్ మిల్లుల వద్దే వాటన్నింటినీ పరిశీలించి సరైన రీతిలో అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఇప్పటికే ఏడు లక్షల గోనె సంచులు అందుబాటులో ఉంచామన్నారు. ధాన్యం ఎగుమతి చేసిన దగ్గర నుండి రైస్‌మిల్లు వద్ద దిగుమతి అయ్యేవరకు జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఇబ్బందీ లేకుండా ఉండేందుకు ఆయా మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. సమావేశంలో జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఉంగుటూరు ఎంఎల్‌ఎ పత్సమట్ల ధర్మరాజు, డిఎఫ్ఓ రవీంద్రదామా, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ వి.శ్రీలక్ష్మి, డిఎస్ఓ ఆర్ఎస్ఎస్.రాజు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి షేక్ హబీబ్ భాషా పాల్గొన్నారు.

బిసిసిఐ అవినీతి నిరోధక అధికారి శరద్ కుమార్

ముంబయి: విశ్రాంత ఐపిఎస్ అధికారి శరద్ కుమార్‌ను బిసిసిఐ అవినీతి నిరోధక విభాగానికి కొత్త అధిపతిగా నియమించింది. భారత క్రికెట్‌లో మ్యాచ్ ఫిక్సింగ్, బెట్టింగ్ మాఫియా, అవినీతి కేసులు ఆయన పరిశీలించనున్నారు. దేశవాళీ, సీనియర్ స్థాయిలో అవినీతిని రూపుమాపేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బిసిసిఐ) ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం అవినీతి నిరోధక శాఖ అధిపతిగా ఉన్న ఐపిఎస్ కెకె మిశ్రా పదవీ కాలం ముగియడంతో ఆయన స్థానంలో శరద్ కుమార్ బాధ్యతలు చేపట్టనున్నారు. హర్యానా కేడర్‌కు చెందిన శరద్ కుమార్ ఐపిఎస్‌గా పలు హోదాల్లో పనిచేశారు. శరద్‌కు అతిపెద్ద ఆర్థిక నేరాలకు సంబంధించిన కేసులను దర్యాప్తు చేసిన అనుభవం ఉంది. జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఎ)కు 2013 నుంచి 2017 వరకూ.. నాలుగేళు సేవలందించిన శరద్ కుమార్ ఆ తర్వాత కేంద్ర నిఘా సంస్థలో కమిషనర్‌గానూ పనిచేశారు.

రైల్వే అనుసంధానం మరింత పెంపు

- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సూచన

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం, సోంపేట

తూర్పు తీరంలో అత్యంత కీలకమైన ఒడిశా-శ్రీకాకుళంను దేశంలో మిగతా ప్రాంతాలతో అనుసంధానం చేసేలా రైలు రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ మేరకు రైల్వే ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్‌లో శుక్రవారం నిర్వహించిన ఖుర్దా రోడ్ డిఆర్ఎం సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ ఒడిశా రాజధాని భువనేశ్వర్ నుంచి మూడు రాష్ట్రాల రాజధానులను కలిపేలా శ్రీకాకుళం రోడ్డు, విజయవాడ మీదుగా సికింద్రాబాద్‌కు వందేభారత్ సెమీ హైస్పీడ్ స్లీపర్ క్లాస్ రైలు నడపాల్సిన ప్రాధాన్యతను వివరించారు. ప్రఖ్యాత పూరీ జగన్నాథ్, తిరుమల వెంకటేశ్వర ఆలయాన్ని అనుసంధానం చేసేలా పూరీ - తిరుపతి మధ్య వందేభారత్ రైలు ప్రారంభించాలన్నారు.

శ్రీకాకుళం జిల్లాలో రైల్వేస్టేషన్ల అభివద్ధిపై..

శ్రీకాకుళం జిల్లా పరిధిలోని పలు రైల్వేస్టేషన్లలో అమృత్ భారత్ పథకం కింద చేపడుతున్న అభివృద్ధి పనులపై కేంద్ర మంత్రి సమీక్షించారు. మందస రైల్వేస్టేషన్ ప్రవేశం నుంచి నేరుగా ప్లాట్‌ఫారానికి చేరుకునేలా నమూనాలు రూపకల్పన చేయాలన్నారు. ఇచ్ఛాపురం, కంచిలి, కొర్లాం, మందస, జాడుపూడి ఆర్ఒబి పనుల్లో తీవ్ర జాప్యంపై అసంతృప్తి వ్యక్తం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పలు ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి, మౌలిక వసతులకు సంబంధించిన పనులు వేగవంతం చేయాలని సూచించారు. సమావేశంలో ఎమ్మెల్యే బెందాళం అశోక్, జెడ్ఆర్‌యుసిసి సభ్యులు కె.సూర్యప్రకాశరావు, జనసేన నాయకులు ఎస్.ప్రసాదరావు, రైల్వే యూజర్స్ కమిటీ సభ్యులు గోపాల్, రమేష్, బత్తుల రమణ, బారువ రైల్వే సాధన కమిటీ సభ్యులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డు చిరునామా : 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్‌సులా బిజినెస్ పార్క్, గణ్‌పత్‌రావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి - 400 013.
బ్రాంచ్ చిరునామా : టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.54-15/4సి/1, 5వ అంతస్తు, అర్‌కె గల్లెరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ - 520 008.

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 9(1)తో చదవగల రూల్ 8(6) క్రింద)

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) మరియు రూల్ 9(1) యొక్క నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత / సహ-రుణగ్రహీత, లేదా వారి చట్టబద్ధ వారసులు/ ప్రతినిధులు (రుణగ్రహీత)లకు ప్రకటన ఇవ్వడమేమనగా, **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్‌ఎఫ్‌ఎల్)**కు తాకట్టుపెట్టబడిన దిగువ వివరించిన స్థిరాస్తిని టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినది, అవి దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల నుండి బాకీపడిన బకాయిల రికవరీ కొరకు **"ఎక్కడ ఉన్నది & అది అక్కడ అలాగే" మరియు "ఉన్నది ఉన్నట్టుగా మరియు ఏదేని రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" 22-10-2024న విక్రయించబడుతుంది.** రిజర్వు ధర మరియు ధరావత్తు దిగువ పేర్కొనబడినవి. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, అమ్మకంలో ఏవేని వాయిదాలు/నిలిపివేయుటలో ఏవేని గైర్హాజరులో, సదరు సెక్యూర్డ్ అసెట్/ఆస్తిని **ఇ-వేలం** ద్వారా **సదరు 22-10-2024న మ. 2.00 గం.లకు** విక్రయించబడుతుంది. బ్రాంచ్ చిరునామా: **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.54-15/4సి/1, 5వ అంతస్తు, అర్‌కె గల్లెరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520 008** వద్ద విక్రయించబడుతుంది. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ కలిగియున్న సీల్డు ఎన్వలప్‌ను **21-10-2024న సా.5.00 గం.ల వరకు** లేదా ముందుగా టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క అధీకృత అధికారికి దాఖలు చేయబడాలి.

సెక్యూర్డ్ అసెట్/స్థిరాస్తి అమ్మకం అనునది **"ఎక్కడ ఉన్నది అది అక్కడ షరతుపై"** జరుపబడుతుంది, సంక్షిప్త వివరాలు దిగువ పేర్కొనబడినవి.

క్ర సం.	రుణ ఖాతా నెం మరియు బ్రాంచ్	రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసులు / చట్టబద్ధ ప్రతినిధి / హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
8	10556840	శ్రీ బండి శ్రీనివాస్, శ్రీమతి బండి సాయి లక్ష్మి	రూ. 9,41,379/- (రూపాయలు తొమ్మిది లక్షల నలభైఒకవేల మూడువందల డెబ్బై తొమ్మిది మాత్రమే) & 12.12.2022	రూ. 6,00,000/- (రూపాయలు ఆరు లక్షల అరవైవేలు మాత్రమే)	రూ. 60,000/- (రూపాయలు అరవై వేలు మాత్రమే)	భౌతికంగా

స్థిరాస్తి యొక్క వివరణ : రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.1991/2019 ఆధారంగా శ్రీ.బండి శ్రీనివాస్ వారిపేరునగల ఆర్‌సి.నెం.225/4, 225/5, ఎపిసిఆర్‌డిఏ ఎల్‌పి నెం.28/2016, ప్లాట్ నెం.27, నందిగామా ఎస్ఆర్‌ఓ, చందర్లపాడు మండలం, ముప్పల గ్రామపంచాయతీ ఏరియా, ముప్పల గ్రామంలోని 150 చ.గ.ల విస్తీర్ణపు మొత్తం భాగం సరిహద్దులు దిగు విధంగా కలవు: **సరిహద్దులు: తూర్పు:** 40-00 అ.ల వెడల్పు రోడ్డు 30-0 అడుగులు, **దక్షిణం:** ప్లాట్ నెం.26 సరిహద్దు 45-0 అ.లు, **పడమర:** ఇతరుల భూమి 30-0 అడుగులు, **ఉత్తరం:** ప్లాట్ నెం.28 సరిహద్దు 45-0 అ.లు. ఈ సరిహద్దుల మధ్య 150-0 చ.గజాల విస్తీర్ణం లేదా 125-419 చ.మీ.ల విస్తీర్ణంలో అన్ని సౌలభ్య హక్కులతో కూడిన ఓపెన్ ల్యాండ్.

క్ర సం.	రుణ ఖాతా నెం మరియు బ్రాంచ్	రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసులు / చట్టబద్ధ ప్రతినిధి / హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
9	10605834	చిగురుపాటి శ్రీనివాస రావు శ్రీమతి చిగురుపాటి శ్రీ భాగ్యలక్ష్మి	Rs. 10,18,623/- 12-08-2023	రూ. 6,00,000/- (రూపాయలు ఆరులక్షల తొంబైవేలు మాత్రమే)	రూ. 60,000/- (రూపాయలు అరవైతొమ్మిది వేలు మాత్రమే)	భౌతికంగా

స్థిరాస్తి యొక్క వివరణ : రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.3356/2019 ఆధారంగా శ్రీ సి శ్రీనివాసరావు వారిపేరునగల ముప్పాల గ్రామ పంచాయతీ ఏరియా, ముప్పాళ్ల గ్రామం, చందర్లపాడు మండలం, ఆంధ్రప్రదేశ్, నందిగామ ఎస్ఆర్‌లో పరిధిలోని 150 చ.గ.ల విస్తీర్ణపు ప్లాట్ నెం.23, ఆర్ఎస్ నెం.225/4, 225/5, ఎల్‌పి నెం.28/2016 మొత్తం భాగం. **సరిహద్దులు : తూర్పు:** 40-00 అ.ల వెడల్పు రోడ్డు 30-0 అ.లు, **పడమర:** రావూరి విశ్వనాథం & ఇతరుల భూమి 30-0 అ.లు, **ఉత్తరం:** ప్లాట్ నెం.24 సరిహద్దు 45-0 అడుగులు, **దక్షిణం:** ప్లాట్ నెం.22 సరిహద్దు 45-0 అ.లు.

క్ర సం.	రుణ ఖాతా నెం మరియు బ్రాంచ్	రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసులు / చట్టబద్ధ ప్రతినిధి / హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
10	TCHHL08 03000100 084395	శ్రీ మొదేంటి దుర్గ ప్రసాద్ శ్రీమతి మొండేటి రూపవతి	రూ. 29,16,115/- (రూపాయలు ఇరవైతొమ్మిది లక్షల పదహారువేల ఒకవంద పదిహేను మాత్రమే) & 15.11.2022	రూ. 20,00,000/- (రూపాయలు ఇరవై లక్షలు మాత్రమే)	రూ. 2,00,000/- (రూపాయలు రెండు లక్షలు మాత్రమే)	భౌతికంగా

స్థిరాస్తి యొక్క వివరణ: రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.2029/2017 ఆధారంగా శ్రీ.మొండేటి దుర్గప్రసాద్ వారిపేరునగల అంబాపురం గ్రామం, అంబాపురంగ్రామ పంచాయితీ ప్రాంతం, విజయవాడ రూరల్ మండలం, నున్న సబ్ రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ లోని ఆర్ఎస్ నెం.99/4 & 99/5ఏ, ఆర్ఎల్‌పి నెం.361/2010/విజేఏ, ప్లాట్ నెం.61 డోర్ నెం.1-9 దగ్గరలోని 206.0 చ.గ.ల విస్తీర్ణంలో 36.0చ.గ.ల ఉమ్మడి విస్తీర్ణంతోపాటుగా 800.0చ.అ.ల నిర్మితమైన ఏరియాతో "లక్ష్మి శ్రీనివాస టవర్స్", 2వ అంతస్తులోని తూర్పువైపు ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-2 మొత్తం భాగం మరియు **స్థలానికి సరిహద్దులు : తూర్పు:** డి.రాజగోపాల రాజు మొదలైనవారు ఇతరులకు విక్రయించిన ఆస్తి 34.0 అడుగులు, **దక్షిణం:** పి.వర ప్రసాదమ్మ యొక్క ప్లాట్ నెం.60- 54.6 అడుగులు, **పడమర:** 33.0అ.ల వెడల్పు రోడ్డు 34.0అడుగులు, **ఉత్తరం:** పి.నరేంద్రబాబు యొక్క ప్లాట్ నెం.62-54.6 అడుగులు. **ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఉమ్మడి కారిడార్ & మెట్లు, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.

క్ర సం.	రుణ ఖాతా నెం మరియు బ్రాంచ్	రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసులు / చట్టబద్ధ ప్రతినిధి / హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
11	10229198	శ్రీ కొలగాని ఏడుకొండలు (రుణగ్రహీత) శ్రీమతి కొలగాని వీర నాగమ్మ (సహ-రుణగ్రహీత)	Rs.12,70,441/- & 16.11.2021	రూ. 5,45,000/- (రూపాయలు ఐదులక్షల నలభై ఐదువేలు మాత్రమే)	రూ. 54,500/- (రూపాయలు యాభైనాలుగు వేల ఐదువందలు మాత్రమే)	భౌతికంగా

స్థిరాస్తి యొక్క వివరణ: కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట సబ్-రిజిస్ట్రార్, సుబ్బాయి గూడెం గ్రామ పంచాయతీ మరియు గ్రామం, ఆర్ఎస్ నెం.35/2ఏఏ, 35/2ఏబి, 35/2సి1, ఎల్‌పి నెం.53/2016 ఆధారంగా APCRDA విజయవాడ ద్వారా ఆమోదించిన లేఔట్‌కు సంబంధించి 248.75 చ.గ.ల విస్తీర్ణపు లేఔట్ ప్లాన్ ప్లాట్ నెం.207 మొత్తం. **సరిహద్దులు : తూర్పు:** ప్లాట్ నెం.208, **దక్షిణం:** ప్లాట్ నెం.206, **పడమర:** 40-0అ.ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ఇతరుల ఆస్తి. పేర్కొన్న సరిహద్దుల పరిధిలో 248.75 చ.గ.లు లేదా 207.97 చ.మీ.ల విస్తీర్ణంలో ఖాళీగా ఉన్న సైట్‌తో పాటు దానికి అనుబంధించబడిన ఈస్‌మెంట్స్ మరియు హక్కులు.

క్ర సం.	రుణ ఖాతా నెం మరియు బ్రాంచ్	రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసులు / చట్టబద్ధ ప్రతినిధి / హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
12	10124413	శ్రీ ఎస్ కోటేశ్వరరావు శ్రీమతి ఎస్ పుష్పలత	రూ. 20,72,293/- (రూపాయలు ఇరవైలక్షల డెబ్బైరెండువేల రెండువందల తొంబైమూడు మాత్రమే) & 12-10-2022	రూ. 17,00,000/- (రూపాయలు పదిహేడు లక్షలు మాత్రమే)	రూ. 1,70,000/- (రూపాయలు ఒకలక్షా డెబ్బైవేలు మాత్రమే)	భౌతికంగా

స్థిరాస్తి యొక్క వివరణ : రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.12939/2017 ఆధారంగా శ్రీ.సంకబత్తుల కోటేశ్వర రావు వారి పేరునగల కృష్ణా జిల్లా, ఎస్ఆర్‌ఓ జగ్గయ్యపేట పరిధిలోని భీమవరం గ్రామం మరియు గ్రామపంచాయతీ, వత్సవాయి మండలంలోని రిఫరెన్స ఆర్‌సి నెం.సిఎస్‌జి5-10/2013 తేది.02.04.2015, టిఎల్‌పి నెం.141/2015/ఆర్ క్రింద ఆమోదిత డి.టి.సి.పి.లేఔట్ నెం.3217/138/2015/ఆర్3 ప్రకారం ప్లాట్ నెం.115, ఆర్.ఎస్ నెం.లు 327/1బి, 2, 3, 328/1(పి), 2ఏ1, 2ఏ2, 2బి మరియు 330/2ఏ(పి) & 327/2లోని ఎక 2.00 సెంట్లలోని 516చ.గ.ల విస్తీర్ణపు మొత్తం భాగం. **సరిహద్దులు : తూర్పు:**33-0 అ.ల వెడల్పు రోడ్డు 99-0 అ.లు, **పడమర:** ప్లాట్ నెం.138,137,136లోని ఆస్తి 99-0అ.లు, **ఉత్తరం:** ప్లాట్ నెం.128లో ఆస్తి 47-0 అ.లు, **దక్షిణం:** ప్లాట్ నెం.124లోని ఆస్తి 47-0 అ.లు.

క్ర సం.	రుణ ఖాతా నెం మరియు బ్రాంచ్	రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసులు / చట్టబద్ధ ప్రతినిధి / హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
13	10421835	శ్రీ వరద కోటేశ్వర రావు శ్రీమతి వరద లోక కళ్యాణి	రూ. 9,83,782/- (రూపాయలు తొమ్మిది లక్షల ఎనభైమూడువేల ఏడువందల ఎనభైరెండు మాత్రమే) & 15-11-2022	రూ. 6,85,000/- (రూపాయలు ఆరులక్షల ఎనభైఐదువేలు మాత్రమే)	రూ. 68,500/- (రూపాయలు అరవై ఎనిమిది వేలుమాత్రమే)	భౌతికంగా

స్థిరాస్తి యొక్క వివరణ: రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.5689/2018 ఆధారంగా శ్రీ.వరద కోటేశ్వర రావు వారిపేరునగల రావికంపాడు శివారులోని షేర్ ఎండి పేట్, జగ్గయ్యపేట మండలం, ఎస్ఆర్‌ఓ జగ్గయ్యపేట, కృష్ణా జిల్లాలోని "సిద్ధార్థ టౌన్‌షిప్", ఎల్‌పినెం.49/2016/విజేఏ, ప్లాట్ నెం.31, సర్వే నెం.56లోని సైట్ యొక్క ఎక 11.50 సెంట్ల విస్తీర్ణపు మొత్తం భాగం మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులు: **సరిహద్దులు : తూర్పు:** 40అ.లవెడల్పు రోడ్డు-36 అ.లు, **దక్షిణం:** ప్లాట్ నెం.30-50 అ.లు, **పడమర:** ప్లాట్ నెం.55-36 అ.లు, **ఉత్తరం:**ప్లాట్ నెం.32లో స్థలం-50 అ.లు. ఈ సరిహద్దుల పరిధిలో 200 చదరపు గజాల ఓపెన్ ప్లాట్

క్ర సం.	రుణ ఖాతా నెం మరియు బ్రాంచ్	రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసులు / చట్టబద్ధ ప్రతినిధి / హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
14	9870408	వెంకటేశ్వర రావు మొండ్రు, మొండ్రు సునీత	రూ. 13,39,605/- (రూపాయలు పదమూడులక్షల ముప్పైతొమ్మిదివేల ఆరువందల ఐదు మాత్రమే) & 05-02-2024	రూ. 12,50,000/- (రూపాయలు పదమూడు లక్షల ఏడువేలు మాత్రమే)	రూ. 1,25,000/- (రూపాయలు ఒకలక్షా ముప్పైవేల ఏడు వంద మాత్రమే)	భౌతికంగా

స్థిరాస్తి యొక్క వివరణ: రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.896/2017 ఆధారంగా శ్రీమతి మొండ్రు సునీత వారిపేరునగల నాగవరప్పాడు గ్రామం, గుడివాడ మున్సిపల్ ఏరియా మరియు గుడివాడ మండలం, గుడివాడ సబ్-రిజిస్ట్రీ, కృష్ణా జిల్లాలోని ఆర్ఎస్ నెం.193/2లోని 145.2 చ.గ.ల విస్తీర్ణపు సైటు మొత్తం భాగం మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులు ఉన్నాయి: **సరిహద్దులు : తూర్పు:** గంటా నిర్మల కుమారికి చెందిన సైటు- 42.6 అ.లు, **దక్షిణం:** అరికిపాటి యేసుమ్మకు చెందిన ఇల్లు & స్థలం-29.6 అ.లు, **పడమర:** మున్సిపల్ రోడ్-45.0అ.లు, **ఉత్తరం:** మలిరెడ్డి విజయ రామి రెడ్డి & నాయుడుకు చెందిన సైటు-30.0అ.లు. సరిహద్దుల లోపల 145.2 చ.గ.లు లేదా 121.40 చ.మీ.ల విస్తీర్ణపు ఖాళీ స్థలం.

వేలం వద్ద, సర్వజనులను వ్యక్తిగతంగా వారి బిడ్(లు) దాఖలుచేయవలసిందిగా కోరబడుచున్నవి. రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలకు ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల్లోపు తదుపరి వడ్డీతో పూర్తి బకాయిలను చెల్లించుటకు చివరి అవకాశం ఇవ్వబడుతున్నది, విఫలం చెందితే షెడ్యూలు ప్రకారం స్థిరాస్తి విక్రయించబడును. అధీకృత అధికారికి వడ్డీ& ఖర్చులు (అమ్మకం ఖర్చులతోసహా), పై పేర్కొన్న బకాయి మొత్తాలను చెల్లించినట్లైతే లేదా వేలం తేదికి ముందు అట్టి సెక్యూర్డ్ డెట్ మొత్తాలను వడ్డీ మరియు ఖర్చులను చెల్లించినట్లు అతని సంతృప్తి మేరకు రుజువును ఇచ్చినట్లైతే ఇ-వేలం నిలిపి వేయబడుతుంది. ఈ అమ్మకంతో సంబంధించి విధులను నిర్వహించుటకు వేరే ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి లేరు, అయితే, నేరుగా లేదా నేరుగా కాకుండా స్థిరాస్తి అమ్మకంలో ఏవేని ఆసక్తి ఉన్న హాజరవచ్చును.

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో నిర్దేశించిన నియమాలు మరియు దిగువ తదుపరి షరతుల ప్రాతిపదికన అమ్మకం ఉంటుంది: గమనిక : ఇ-వేలం అనునది 22-10-2024న మ.2.00గం.లు నుండి మ.3.00గం.ల మధ్య 10 నిమిషాల చొప్పున పరిమిత పొడిగింపుతో https://bankauctions.in/ ద్వారా చేపట్టబడును.

నియమ మరియు నిబంధనలు :

1) ఇందు దిగువ షెడ్యూలులో ప్రత్యేకించి సూచించినవి క్రింది సంతకందారు యొక్క సమాచారం మేరకు వాంది, కాని ఈ ప్రకటనలో ఏవేని లోపాలు, తప్పులకు క్రింది సంతకందారు బాధ్యులు కారు. బిడ్ మొత్తంలో ఏవేని వివాదం ఏర్పడిన సందర్భంలో లేదా బిడ్డరుదారుగా, సెక్యూర్డ్ క్రెడిటర్ నిర్ణయం ప్రాతిపదికన మరొకసారి స్థిరాస్తి వేలం పెట్టబడుతుంది. **2) స్థిరాస్తిని రిజర్వు ధరకు తక్కువకు విక్రయించబడదు. 3)** బిడ్ పెంపుదల మొత్తం రూ.10,000/- (రూపాయలు పది వేలు మాత్రమే)గా ఉంటుంది. **4)** ఆస్తి కొనుగోలు కొరకు దాఖలుచేయబడిన బిడ్స్ అన్నీ **"టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్"** పేరున బ్రాంచ్ చిరునామా వద్ద చెల్లుబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో పై పేర్కొన్నట్లుగా ధరావత్తు కలిగియుండవలెను. వేలం తరువాత గెలుపొందని బిడ్డరుదారులకు డిమాండ్ డ్రాఫ్టులు తిరిగి ఇచ్చి వేయబడుతాయి. ఎన్ఇఎఫ్టీ/ఆర్టీజిఎస్/ ఐఎంపిఎస్ ద్వారా ధరావత్తు చెల్లింపుకు దయచేసి అధీకృత అధికారిని సంప్రదించండి. **5)** అత్యధిక బిడ్డరుదారును గెలుపొందిన బిడ్డరుదారుగా ప్రకటించబడును మరియు బిడ్‌కు చట్టబద్ధంగా అర్హుడైనాడని అతన్ని/ ఆమెకు సమకూర్చ బడుతుంది మరియు బిడ్ మొత్తం రిజర్వు ధరకు తక్కువగా లేదని సమకూర్చబడుతుంది. ఇది అధీకృత అధికారి నిర్ణయం మేరకు ఆఫర్‌ధర స్పష్టతలేనట్లు భావించబడి రద్దు చేయబడుతుంది. **6)** కారణాలకు రికార్డు చేయబడిన, అధీకృత అధికారి వారి నిర్ణయం మేరకు అమ్మకంనిలిపి వేయబడవచ్చు/ వాయిదా వేయబడవచ్చును. **7) ముందస్తు అనుమతితో 15-10-2024న ఉ.11.00గం.ల నుండి సా.5.00గం.ల మధ్య స్థిరాస్తి తనిఖీ చేసుకోవచ్చును. 8)** గెలుపొందిన బిడ్డరుగా ప్రకటించబడిన వ్యక్తి, ప్రకటించబడిన తరువాత వెంటనే 24 గంటల్లోగా అధీకృత అధికారికి కొనుగోలుచేసిన సొమ్ము/ బిడ్ మొత్తానికి ఇరువై-ఐదు శాతం డిపాజిట్ చేయవలసి ఉంటుంది మరియు అట్టి డిపాజిట్ చేయుటలో విఫలం చెందినట్లైతే, తాజా వేలం/ప్రైవేట్ ట్రీటి ద్వారా అమ్మకం పెట్టుటకు ఆస్తి జప్తు చేబయడుతుంది. **9)** పై విధంగా ప్రారంభ డిపాజిట్ చేసిన, కొనుగోలు చేసిన మొత్తాలు యొక్క మిగతా మొత్తాలను ఆస్తి అమ్మకం ఆమోదించబడిన తేదికి ముందు 15వ రోజున లేదా ముందుగా అధీకృత అధికారికి కొనుగోలుదారుచే చెల్లించవలసి ఉంటుంది లేదా 15వ రోజున ఆదివారం లేదా ఇతర సెలవు దినమైనచో, 15వ రోజన తరువాత మొదటి ఆఫీసు దినమున చెల్లించవలసి ఉంటుంది. **10)** పైన పేర్కొన్న కాలవ్యవధిలోగా ఏవేని చెల్లింపులు చేయుటలో డిఫాల్టిచెందిన సందర్భంలో, ఆస్తిని తాజా వేలం/ప్రైవేట్ ట్రీటి అమ్మకంకు పెట్టబడును. ధరావత్తుతోపాటు డిపాజిట్‌చేసిన మొత్తాలను **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** ద్వారా జప్తు చేయబడుతుంది మరియు డిఫాల్టి చెందిన కొనుగోలుదారు ఆస్తికి అన్ని క్లెయింలు పోగొట్టుకుందురు. **11)** ఆస్తికి సంబంధించి **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**కు తెలిసిన ఏవేని రుణభారాల వివరాలు: పై పట్టిక ప్రకారం ఉండును. క్లెయిమ్‌లు, ఏదైనా ఉంటే, ఆస్తికి మరియు దాని స్వభావం మరియు విలువకు సంబంధించిన ఏవైనా ఇతర తెలిసిన వివరాలు: పై పట్టిక ప్రకారం. ఆస్తిపన్ను, ఎలక్ట్రిసిటి బకాయిగల చట్టబద్ధమైన బాకీతోసహా ఆస్తిపైగల రుణభారాల గురించి ఆసక్తిగల బిడ్డరుదారుస్వంతగా స్వతంత్రంగా విచారణ చేసుసుకోవాల్సిందిగా సలహా ఇవ్వబడినది. **12) ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణకు విధానం కొరకు లేదా ఏవేని ఇతర వివరాలకు నిర్ణీత బిడ్డరుదారులు వీరిని సంప్రదించవచ్చు:** సర్వీస్ ప్రొవైడర్, **మెసర్స్ 4 క్లోజర్, బ్లాక్ నెం.605 ఏ, 6వ అంతస్తు, మైత్రివనం కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్-500038, దీని కోఆర్డినేటర్లు కర్ణాటక & గోవా, మొబైల్ నెం.8142000809,** srinivas@bankauctions.in **& తెలంగాణ & ఆం.ప్ర, మొబైల్ నెం.8142000064,** prakash@bankauctions.in **& ఒడిషా,వెస్ట్ బెంగాల్, చత్తీస్‌ఘడ్, ఎన్ఇ స్టేట్స్, మొబైల్ నెం.8142000030,** pradhan@bankauctions.in, **& తమిళనాడు & కేరళ, మొబైల్ నెం.8142000735,** dinesh@ bankauctions.in **& ఢిల్లీ, ఎన్‌సిఆర్, పంజాబ్, గుజరాత్, హర్యానా & నార్త్ స్టేట్స్, మొబైల్ నెం.9515160064,** prakash@ bankauctions.in **& మహారాష్ట్ర, గుజరాత్ & మధ్యప్రదేశ్, మొబైల్ నెం.8142000725,** arijit@ bankauctions.in **మరియు ఇమెయిల్:** info@bankauctions.in **లేదా మనిష్‌బన్సాల్, ఇమెయిల్ ఐడి:** Manish.Bansal @tatacapital.com, **అధీకృత అధికారి, మొబైల్ నెం:8588983696. వాట్సాప్ నెంబరు-9999078669 పై దయచేసి మీ ప్రశ్నను పంపండి. 13)** అత్యధిక ప్రకటించిన బిడ్ మొత్తంలో అత్యధిక బిడ్డరుదారుచే 1% టిడిఎస్ చెల్లించాలి. అవసరమైన చెల్లింపును యజమాని/ రుణగ్రహీతల పాన్‌లో అత్యధిక బిడ్డరుచే డిపాజిట్‌చేయాలి మరియు చలాన్ కాపీని మా కంపెనీకి సమర్పించాలి. **14)** పై పేర్కొన్న వివరాలకు దయచేసి సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్: http://surl.li/cnqgsz లో ఇవ్వబడిన దిగువ లింకును పరిశీలించవచ్చును. **15)** దయచేసి లింక్‌ను కూడాను దర్శించండి: https://www.tatacapital.com/property-disposal.html

దయచేసి గమనించండి: ఈ ఆస్తి యొక్క అమ్మకం/ వేలంకొరకు పేర్కొన్న వేలం పార్ట్‌నర్ కాకుండా ఎవరైనా బ్రోకర్/ ఏజెంట్‌ను టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ నియమించలేదు. ఈ విషయంలో అన్నిప్రశ్నలు & విచారణ కొరకు క్రింది సంతకందారు లేదా అధీకృత అధికారిని మాత్రమే ఆసక్తిగల పార్టిలు సంప్రదించాలి.

ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
తేది : 05-10-2024

సం/- అధీకృత అధికారి,
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

మీకోసం

రసం పిండేసిన నిమ్మ తొక్కలను నీటిలో ఉడికించి, అందులో స్పాంజిని ముంచి స్టవ్‌ను తుడిస్తే కొత్తదానిలా మెరుస్తుంది.

జీవన సౌరభం

అన్ని విషయాల గురించి తెలుసుకునేలా చేసేది జ్ఞానం. ఎంతవరకు గుర్తుంచుకోవాలో, ఎంతవరకు వదిలేయాలో తెలిపేది వివేకం. అయితే వివేకం లేని విజ్ఞానం వ్యర్థం.

భళా .. చీమ



అడవిలో ఒంటరిగా తిరుగుతున్న ఏనుగుకు చీమ ఎదురొచ్చింది. దానిని చూడగానే ఏనుగు గర్జించి పక్కకు తొలగమంది. చీమ ససేమిరా అన్నది. 'కాలు వేస్తే చస్తావ'ని హెచ్చరించింది. 'చంపటం తేలికే .. బతికించటం నీవల్ల అవుతుందా!' ప్రశ్నించింది చీమ. 'నన్ను, నా ఆకారాన్ని చూడు. నువ్వు ఎందులోనూ నాతో పోటీ పడలేవు' గర్వంతో అన్నది ఏనుగు. 'అయితే పోటీ పడదాం. ఎవరేంటో తెలుస్తుంది' అన్నది చీమ. 'నాతో తమాషాలు ఆడుతున్నావా! నా ముందు నిలబడలేని దానివి పోటీలో నిలుస్తావా.. గెలుస్తావా.. మర్యాదగా తప్పుకో' అన్నది ఏనుగు. 'ధైర్యముంటే పోటీ పడు' రెచ్చగొట్టింది చీమ.

'కనపడుతున్న చెరువులో ఈదుకుంటూ ఆవలి ఒడ్డుకు ఎవరు ముందు చేరితే వారే విజేత' అన్నది ఏనుగు. చీమ 'సై' అనటంతో ఏనుగు చెరువులో దిగి ఈదుకుంటూ పోసాగింది. చీమ చెరువును చూసింది. నీళ్ల వేగంగా పారుతున్నాయి. దిగితే ప్రాణాలు పోతాయని భావించింది. ఇంతలో ఒక ఆకు తేలుతూ దగ్గరగా వచ్చింది. ఒక్క ఉదుటున ఎగిరి దూకింది. ఆకు నీటి ప్రవాహానికి వేగంగా కదిలింది. అది ఏనుగును దాటుకుని ఆవలి ఒడ్డుకు చేరుకుంది. చీమ ఆకు మీద నుంచి ఒడ్డు పైకి దూకింది. ఇంతలో ఆపసోపాలు పడుతూ ఏనుగు కూడా చేరింది. ముందుగా వచ్చిన చీమను చూసి ఆశ్చర్యపోయింది. ఓటమిని ఒప్పుకుంది. చీమపై ప్రతీకారం తీర్చుకోవాలనుకుంది.

'మరో పోటీకి సిద్ధపడదామా!' ప్రశ్నించింది ఏనుగు. చీమ భయం నటిస్తూ వినమ్రంగా 'చిత్తం గజరాజా!' అన్నది. చీమను ఓడించాలనే కసి ఏనుగులో పెరిగింది. ఎదురుగా ఉన్న గుట్టను చూపిస్తూ 'ఎవరు ముందుగా అక్కడకు చేరుకుంటే వారే విజేత' అన్నది. 'నేను సిద్ధమే.. అయితే గెలుపును నిర్ణయించేది ఎవరు?' ప్రశ్నించింది చీమ. అదే సమయంలో ఒక లేడి అక్కడకు వచ్చింది. దానిని న్యాయనిర్ణేతగా ఉండమన్నాయి. అది అంగీకరించింది. లేడి 1,2,3 చెప్పేలోగా ఏనుగు పరుగుదీసింది. పాపం చీమకు ఏం చేయాలో అర్థం కాలేదు. లేడి విజేతను ప్రకటించటానికి గుట్ట మీదకు బయలుదేరింది. లేడి కాళ్ల బలం తెలిసిన చీమ చటుకున్న దాని కాలి మీదకు ఎక్కింది. లేడి చెంగుచెంగున ఎగురుతూ గుట్ట మీదకు చేరుకుంది. చీమ మెల్లగా దాని కాలి మీద నుంచి కిందకు దిగింది. లేడికి ఎదురువెళ్లి 'తాను ముందుగా వచ్చానని .. విజేతగా ప్రకటించాల'ని కోరింది. ఏనుగు ఆయాసపడుతూ గుట్ట మీదకు చేరుకుంది. చీమను చూసి ఆశ్చర్యపోయింది. లేడి చీమను విజేతగా ప్రకటించింది. ఏనుగు సిగ్గుపడుతూ ఓటమిని అంగీకరించింది. చీమ దర్జాగా ముందుకు సాగింది.

– తమ్మవరపు వెంకట సాయి సుచిత్ర,
ఖమ్మం,
94923 09100.

నేను గీసిన బొమ్మ



ఎన్.గౌతమ్ అభినవ్,
2వ తరగతి,
తిరుమల ఇంగ్లీషు మీడియం స్కూల్,
రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

సెలవుల్లో పిల్లలు..

పరీక్షలు అయిపోయాయి. దసరా సెలవులు ఇచ్చేశారు. పిల్లలంతా ఇంటికే పరిమితమయ్యారు. సెలవులకు ముందు నుండే 'ఈ సెలవుల్లో పిల్లలతో ఎలా వేగాలో' అని పెద్దలంతా తెగ దిగులుపడిపోయి ఉంటారు. అయితే ఒక్కసారి 'ఆటలు, పాటలతో సరదాగా తిరిగే బాల్యం ఎంతమంది పిల్లలు అనుభవిస్తున్నారో' ఆలోచించండి. కర్రాబిళ్ల, దొంగాట, ఒప్పులకుప్ప వయ్యారిభామ, చికుబుకురైలు, కళ్లగంతలు, మా తాత ఉత్తరం వంటి ఆటల ఊసు ఎక్కడైనా కనిపిస్తుందేమో చూడండి. అన్ని రోజులు ఎలా ఉన్నా, అసలు సెలవుల్లో ఐనా పిల్లలు ఆటలు ఆడుకుంటున్నారా. ఈ పరిస్థితి స్వేచ్ఛగా తిరుగాడే వారి బాల్యాన్ని వారికి కాకుండా చేస్తోందని ఎప్పుడైనా గమనించామా! మరి పిల్లలకు బాల్యం తాలూకు మధుర జ్ఞాపకాలు అందించడం ఎలా?

పల్లెలు, పట్టణాలు అన్న తేడా లేకుండా ఈ రోజుల్లో పిల్లలు చాలా కృతకంగా తయారయ్యారు. అయితే మొండిగా, పెంకిగా, లేకపోతే ఇంట్లోనుండి బయటికి రాకుండా ఫోన్లకి, టీవీలకి అతుక్కుపోతున్నారు. ఇలా కాదు పిల్లలు పెరగాల్సింది. బడిలో పాఠాలు వల్లెవేయడం ఒక్కటే పిల్లల దినచర్య కాకూడదు. ఆ పాఠాలతో పాటు ఆటాపాటా వారి డైరీలో ఉండాలి. అలా ఉండాలంటే పెద్దలుగా మన వంతు బాధ్యత చేయాలి.

అన్ని రోజులూ ఎలా ఉన్నా, ఇప్పుడు సెలవులు ఇచ్చారు కదా! తల్లిదండ్రులిద్దరూ ఉద్యోగాలతో బిజీగా ఉంటే మీ పిల్లలను తప్పకుండా బంధువుల ఇంటికి పంపించేయండి. అక్కడైతే అత్త, మామ, పిన్ని, బాబాయి, అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలతో గడుపుతారు. అది వీలు కాకపోతే, బంధువుల పిల్లలైనా మీ ఇంటికి పిలవండి. అలా చేస్తేనే ఆటపాటలతో పాటు బంధాలు, ఆప్యాయతలతో పిల్లలెప్పుడూ నిండుగా ఎదుగుతారు. ఎవరితో ఎలా మసలుకోవాలో అలవర్చుకుంటారు. కొత్త కొత్త విషయాలు నేర్చుకుంటారు. తమ ప్రవర్తనలోని తప్పులు, ఒప్పుల గురించి ఆలోచిస్తారు.

కొంతమంది పిల్లలు తల్లిదండ్రుల దగ్గర ఉన్నప్పుడు వారి అదుపాజ్ఞల్లో ఉన్నట్లుగా కనిపిస్తారు. అలా ఉండకపోతే ఎక్కడ అమ్మ తిడుతుందో, నాన్న కొడతాడో అన్న భయమే వారిలోని ఎన్నో భావాలను, ఆలోచనలను బయటికి రాకుండా చేస్తుంది. అలాంటి పిల్లలను కచ్చితంగా పిల్లలతో కలిసినప్పుడు గమనించండి. వారిలో మీకు కొత్త పిల్లలు కనిపిస్తారు. అసలు 'మా పిల్లలేనా ఇలా మాట్లాడుతోంది' అని తల్లిదండ్రులు ఆశ్చర్యపోయేలా ఉంటారు. అంతలా వారిలో మార్పు కనిపిస్తుంది మరి. ఈ తేడా ఎందుకు వచ్చింది?

ఈ కాలంలో కుటుంబాలు మరీ చిన్నవైపోయాయి. ఇద్దరు పిల్లల నుండి ఒక్క బిడ్డకే పరిమితమైపోయాయి. ఈ మార్పు పిల్లల పట్ల తల్లిదండ్రుల ఆంక్షలు, ఆశలు విపరీతంగా పెరిగేలా చేసింది. దీంతో తల్లిదండ్రుల అటెన్షన్ ఎప్పుడూ పిల్లలపైనే ఉంటోంది. అయితే ఇది కేవలం వారి ఉజ్వల భవిష్యత్తుకే పరిమితం. బాల్యం ఊసే ఉండదు. వాళ్లకేం ఇవ్వాలి? ఏం చదివించాలి? అందరిలోనూ మన పిల్లలను ఉన్నతంగా నిలబెట్టాలంటే ఎంత కూడబెట్టాలి? ఇదే ధోరణి నేటి విద్యావంత తల్లిదండ్రుల్లో కనిపిస్తోంది. ఈ ప్రవర్తనే పిల్లల అమూల్య బాల్యాన్ని కోల్పోయేలా చేస్తోంది. కాబట్టి ఇకనైనా పెద్దల ఆలోచనసరళి మారాలి. పిల్లలను పిల్లల్లా ఎదగనివ్వాలి. ఈ దసరా సెలవులు వారికి ఓ మధుర జ్ఞాపకంలా గుర్తుండిపోవాలి. ఈ ఒక్క పండగే కాదు.. ప్రతి పండగా కొత్త స్నేహాలు, ఆప్యాయతలు, అనుబంధాలతో నిండిపోవాలి. ఆటలు, పాటలతో పిల్లలంతా మైమరిచిపోవాలి. అది చూసి పెద్దలంతా మురిసిపోవాలి.

మెంతుల్లో పోషకాలు

వంటగదిలో ఉండే మెంతుల్లో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని అందరికీ తెలుసు. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే వీటిలో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ ఇతర ఔషధ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. అయితే వీటిని నానబెట్టి తినడం వల్ల కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.

గ్యాస్ సమస్యలు తగ్గుతాయి..

నానబెట్టిన మెంతులు తినడం వల్ల జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. వీటిలో పీచు ఎక్కువగా ఉండటం వల్ల జీర్ణక్రియ ప్రక్రియలు సాఫీగా సాగుతాయి. ఉబ్బరం, అజీర్ణం, గ్యాస్ సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. ప్రతిరోజూ ఉదయం తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

ఆకలి తగ్గి బరువు కంట్రోల్ అవుతుంది

నానబెట్టిన మెంతులు తిన్న తర్వాత చాలా సేపు కడుపు నిండిన అనుభూతి ఉంటుంది. కాబట్టి ఆకలి అదుపులో ఉండి, అతిగా తినడం తగ్గుతుంది. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల, జీర్ణవ్యవస్థ ఆహారాన్ని నెమ్మదిగా జీర్ణం చేస్తుంది, ఇది బరువు తగ్గడానికి దోహదం చేస్తుంది. క్రమంగా, ఇది శరీరంలోని కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది.

చక్కెర స్థాయిల నియంత్రణ..

నానబెట్టిన మెంతి గింజలు చక్కెర స్థాయిలను నియంత్రించడంలో బాగా సహాయపడతాయి. వీటిలో ఉండే కరిగే ఫైబర్ గెలాక్టోమనన్స్ రక్తంలో చక్కెర వేగంగా పెరగడాన్ని నిరోధిస్తుంది. ముఖ్యంగా మధుమేహ వ్యాధిగ్రస్తులకు మెంతులు మంచి సహజ ఔషధం. ఇవి రక్తంలో ఇన్సులిన్ నిరోధకతను మెరుగుపరచడంలో కూడా సహాయపడతాయి.

కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడం..

నానబెట్టిన మెంతి గింజలను ప్రతిరోజూ తినడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డిఎల్) స్థాయిలు తగ్గుతాయి. అధిక కొలెస్ట్రాల్ హృదయ సంబంధ సమస్యలకు దారి తీస్తుంది కాబట్టి ఇది గుండె ఆరోగ్యానికి మంచిది. మెంతిలోని సాపోగిన్స్ అనే పదార్థాలు శరీరంలో కొలెస్ట్రాల్‌ను గ్రహించకుండా నిరోధించి, తద్వారా గుండె సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది.

మొటిమలు, ముడతలు తగ్గించడం

మెంతులు చర్మానికి కూడా మేలు చేస్తాయి. శరీరంలోని వాపును తగ్గించి, చర్మాన్ని ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా ఉంచే యాంటీఆక్సిడెంట్లతో నిండిపోవడం వల్ల మొటిమలు, ముడతలు, చర్మ సమస్యలను తగ్గించడంలో కూడా సహాయపడతాయి.

జుట్టు రాలడం తగ్గిస్తాయి..

నానబెట్టిన మెంతులు జుట్టు ఆరోగ్యానికి కూడా అద్భుతమైనవి. ఇవి జుట్టు మూలాలను బలోపేతం చేస్తాయి. జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి. మెంతిలో ఉండే ప్రొటీన్లు, ఐరన్ జుట్టు పెరుగుదలకు సహాయపడుతుంది. జుట్టు సమస్యలతో బాధపడేవారు మెంతులు తినడంతో పాటు మెంతులను తలకు పట్టిస్తే జుట్టు రాలడం తగ్గుతుంది.

పిసిఓఎస్ సమస్యలను నియంత్రణ..

నానబెట్టిన మెంతి గింజలు హార్మోన్ అసమతుల్యతతో బాధపడుతున్న మహిళలకు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ఇది రెగ్యులర్ ఋతు చక్రాలను నిర్వహించడానికి పిసిఓఎస్ సమస్యలను నియంత్రించడంలో సహాయపడతాయి. అలాగే, పాలిచ్చే తల్లులు మెంతులు తీసుకోవడం వల్ల తగినంత పాలు ఉత్పత్తి అవుతాయి.

శరీరంలోని టాక్సిన్స్ తొలగిపోతుంది..

మెంతులు సహజమైన డిటాక్సిఫైయర్‌గా పని చేస్తాయి. ఇవి శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్‌లను బయటకు పంపి శరీరాన్ని శుభ్రంగా ఉంచుతాయి. ప్రతిరోజూ ఉదయాన్నే నానబెట్టిన మెంతి గింజలను తినడం వల్ల శరీరంలోని టాక్సిన్స్ తొలగిపోయి శరీరం ఆరోగ్యంగా ఉంటుంది.

కోలుకున్న సూపర్ స్టార్



సూపర్ స్టార్ రజనీకాంత్ మూడు రోజుల క్రితం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. చెన్నై గ్రీమ్స్ రోడ్‌లోని అపోలో ఆస్పత్రిలో అడ్మిట్ అయ్యారు. రజనీకి గుండెకు సంబంధించిన సర్జరీ జరిగింది. గుండె నుంచి బయటకు వచ్చే ప్రధాన రక్తనాళంలో వాపు ఏర్పడడం వల్ల, ట్రాన్స్కాథెటర్ పద్ధతి ద్వారా చికిత్సను అందించి, స్టంట్ వేశారు. సర్జరీ అనంతరం రజనీ పూర్తిగా కోలుకున్నారు. శుక్రవారం ఉదయం డిశ్చార్జ్ అయ్యారు. ఆస్పత్రి నుంచి ఇంటికి చేరుతోన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'రజనీ సేఫ్' అని తెలిసాక, అభిమానులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం... రజనీ నటించిన 'వెట్టయాన్' చిత్రం రిలీజ్‌కు దగ్గరగా ఉంది. తెలుగు వర్షన్‌కూ తమిళ పేరే పెట్టడంతో తెలుగు నాట అక్కడక్కడా విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ చిత్రం ఈనెల పదో తారీకు రిలీజ్ కానుంది. దీంతో పాటుగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న 'కూలీ' షూటింగ్ చివరి దశలో ఉంది.

సురేఖ వ్యాఖ్యలపై టిఎఫ్‌సిసి తీవ్ర ఖండన

అక్కినేని నాగార్జున కుటుంబం పట్ల తెలంగాణామంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు కార్యదర్శి కెఎల్.దామోదర్‌ప్రసాద్ ఒక ప్రకటన విడుదల చేశారు. 'తెలంగాణాకు చెందిన ఓ మహిళా మంత్రి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు చెందిన వ్యక్తులు, వారి వ్యక్తిగత జీవితాలపై చేసిన అభ్యంతరకరమైన, అవాస్తవమైన వ్యక్తిగత ఆరోపణలపై బాధను వ్యక్తం చేస్తున్నాం. అనేక సంవత్సరాల నుంచి జరుగుతున్నట్లుగానే వేరే ఏదైనా సమస్యను దృష్టిమరల్చటం కోసం తెలుగు చలనచిత్ర పరిశ్రమలోని వ్యక్తుల వ్యక్తిగత జీవితాలను లక్ష్యంగా చేసుకోవటం ఒక ఫ్యాషన్‌గా మారింది. గత కొన్ని సంవత్సరాలుగా తెలుగు సినీ సెలెబ్రెటీలు, ఇతర తెలుగు ఫిల్మ్ ఫ్రాటర్నిటీ సభ్యులు చాలామందికి టార్గెట్‌గా మారారు. ఇతరుల దృష్టిని ఆకర్షించటం కోసం ఇలాంటి దుర్మార్గమైన, హేయమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. తెలుగు సినిమాకు సంబంధించిన వారిపై చేసిన ఈ వ్యాఖ్యలకు వ్యతిరేకంగా మొత్తం తెలుగు సినీ పరిశ్రమ ఏకతాటిగా నిలబడుతుంది. ఇప్పటికైనా ఇలాంటి హేయమైన చర్యలను మానుకోవాలి. లేనిపక్షంలో అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నాం' అని పేర్కొన్నారు.

నవంబర్ రెండోవారంలో పుష్ప-2 ట్రైలర్

సుక్కూ, బన్నీల క్రేజీ కాంబోలో వచ్చిన పుష్ప... పాన్ ఇండియా ఇంట కలెక్షన్ల వర్షాన్ని కురింపించింది. సెన్సేషనల్ విజయాన్ని సొంతం చేసుకుంది. తర్వాత భాగం కోసం ఎప్పుడొస్తుందా? అని అభిమానులనూ, ప్రేక్షకులనూ ఎదురుచూసేలా చేసింది. ఇప్పటికే బయటికి వచ్చిన కొన్ని పాటలు ఆ ఎదురుచూపులను మరింత పెంచాయి. వీటికి తోడు షూటింగ్ ఆలస్యం కావడం వల్ల ఆగస్టులో రిలీజ్ అవ్వాల్సిన సినిమా డిసెంబర్‌కు వాయిదా పడింది. డైరక్టర్ సుకుమార్ మాత్రం 'లేట్‌గా వచ్చినా లేటెస్ట్‌గా వస్తాను' అంటున్నాడు. త్వరలోనే ఒక స్పెషల్ సాంగ్‌ను చిత్రీకరించేందుకు ప్లాన్ చేస్తున్నారట. సుక్కూ సినిమాలో స్పెషల్ సాంగ్ కోసం ఒక ప్రత్యేకమైన స్పేస్ ఎప్పుటూ ఉంటుంది. మొదటి భాగంలో సమంతాతో చేసిన స్పెషల్ సాంగ్ కూడా బాగా వర్కవుట్ అయింది. దీంతో ఈసారి ఈపాటలో ఎవరు కనిపించబోతున్నారా? అని ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ పనులన్నింటినీ పూర్తి చేసి, పుష్ప-2 ట్రైలర్‌ను నవంబర్ రెండో వారం కల్లా మన ముందుకు తీసుకురావాలని రామోజీ ఫిల్మ్ సిటీలో సుక్కూ టీమ్ అంతా హార్డ్ వర్క్ చేస్తోంది.

'మిస్టర్ సెలెబ్రెటీ'ని విజయవంతం చేయండి

పరుచూరి వెంకటేశ్వరరావు మనవడు పరుచూరి సుదర్శన్ 'మిస్టర్ సెలెబ్రెటీ' చిత్రంతో హీరోగా పరిచయం అవుతున్నారు. ఈ మూవీని బాగా ఆదరించి హిట్ మూవీగా నిలపాలని హీరో ప్రభాస్ కోరుతున్నారు. ఆర్‌పి సినిమాస్ బ్యానర్‌పై చిన్న రెడ్డయ్య, ఎన్.పాండురంగారావు నిర్మాతలు. చందిన రవికిశోర్ దర్శకత్వం వహించారు. శుక్రవారం ఈ చిత్రం విడుదలైంది. వరలక్ష్మీ శరత్‌కుమార్, శ్రీదీక్ష, నాజర్, రఘుబాబు తదితరులు ముఖ్యపాత్రలు పోషించారు. సోషల్‌మీడియా వేదికగా ప్రభాస్ 'మిస్టర్ సెలెబ్రెటీ' గురించి చేసిన పోస్టు ఇప్పుడు ట్రెండింగ్‌లో ఉంది. 'నాకు మొదటి బ్లాక్ బస్టర్ పరుచూరి వెంకటేశ్వరరావు ఇచ్చారు. ఆయన మనవడు సుదర్శన్ హీరోగా వస్తున్న 'మిస్టర్ సెలెబ్రెటీ' పెద్ద విజయాన్ని సాధించాలి. సుదర్శన్ మున్ముందు విజయాలు సాధిస్తూ మరింత ఎత్తుకు ఎదగాలి' అంటూ ఆకాంక్షించారు.

సినిమా విలన్ మోహన్‌రాజ్ కన్నుమూత

కేరళ రాష్ట్రానికి చెందిన నటుడు మోహన్‌రాజ్ కన్నుమూశారు. దక్షిణాది సినిమాల్లో ఆయన విలన్‌గా నటించి మంచిపేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారు. ఆయనకు భార్య ఉష, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మలయాళంతోపాటు తెలుగు, తమిళ భాషల్లో 200కుపైగా సినిమాలు చేశారు. మోహన్‌లాల్ హీరోగా 1989లో వచ్చిన 'కిరీడామ్' సినిమాతో మలయాళ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు. . 1990లో రాజశేఖర్ హీరోగా వచ్చిన 'రౌడీయిజం నశించాలి' అనే సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. ఆపై బాలకృష్ణ 'లారీడ్రైవర్' సినిమాలో గుడివాడ రౌడీపాత్రతో తెలుగు ప్రేక్షకులకు చేరువయ్యారు. ఈ సినిమా తర్వాత తెలుగులో ఎక్కువ సినిమాల్లో నటించారు. బాలకృష్ణ, చిరంజీవితో మోహన్‌బాబు, వెంకటేష్ వంటి టాలీవుడ్ అగ్ర హీరోల చిత్రాల్లో ప్రతినాయక పాత్రల్లో నటించి మెప్పించారు. తెలుగులో చివరగా 2004లో వచ్చిన మోహన్‌బాబు శివశంకర్ సినిమాలో నటించగా, మలయాళంలో 2022లో మమ్ముట్టి హీరోగా వచ్చిన రోర్షాచ్ సినిమాలో హీరోయిన్ తండ్రిగా కనిపించారు. ఆ తర్వాత అనారోగ్య సమస్యలతో సినిమాలకు దూరమయ్యారు. ఇటీవల గుండెపోటు రాగా కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించారు. గురువారం తుదిశ్వాస విడిచారు. ఆయన మృతివార్త తెలుసుకుని దక్షిణాదికి చలనచిత్ర ప్రముఖులు తీవ్ర సంతాపం తెలిపారు.

నిరాశపరిచిన బ్యాటర్లు

- న్యూజిలాండ్ చేతిలో టీమిండియా అమ్మాయిల ఓటమి
- సోఫీ డివైన్ అర్ధసెంచరీ

దుబాయ్: ఐసిసి మహిళల టి20 ప్రపంచ కప్ తొలి మ్యాచ్‌లోనే టీమిండియా అమ్మాయిలు నిరాశపరిచారు. తొలుత బౌలింగ్‌లో విఫలమై న్యూజిలాండ్‌కు ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు. దీంతో ఆ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 160పరుగుల భారీ స్కోర్‌ను నమోదు చేసింది. భారీ ఛేదనతో భాగంగా టీమిండియా బ్యాటర్లు కూడా ఆశించినస్థాయిలో రాణించలేకపోయారు. దీంతో 161పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో కేవలం 102 పరుగులకే ఆలౌటయ్యారు. దీంతో మెగా టోర్నీలో తొలి మ్యాచ్‌లో టీమిండియా ఓటమితో సెమీస్ ఆశలను సంక్లిష్టం చేసుకుంది. అంతకుముందు టాస్ గెలిచిన న్యూజిలాండ్‌కు కెప్టెన్ సోఫీ డివైన్(57నాటౌట్) సుడిగాలి ఇన్నింగ్స్ ఆడింది. తొలుత ఓపెనర్లు సుజీ బేట్స్(27), జార్జియా ప్లిమ్మర్(34)లు శుభారంభం ఇవ్వగా.. మిడిల్, డెత్ ఓవర్లలో సోఫీ రెచ్చిపోయింది.

బ్రూక్ హల్లిడే(16)తో నాలుగో వికెట్‌కు కీలక భాగస్వామ్యం నెలకొల్పింది. పూజా వస్త్రాకర్ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే సుజీ రెండు ఫోర్లతో తన ఉద్దేశాన్ని చాటింది. ఆ తర్వాత కూడా ఇద్దరూ బౌండరీలతో చెలరేగి స్కోర్ బోర్డును ఉరికించారు. దాంతో 3 ఓవర్లకు స్కోర్ 30కి చేరింది. అయితే.. బేట్స్ ఇచ్చిన సులువైన క్యాచ్‌ను వికెట్ కీపర్ రీచా ఘోష్ నేలపాలు చేసింది. లైఫ్ లభించడంతో మళ్లీ దంచుడు మొదలెట్టిన ఆమెను అరుంధతి రెడ్డి ఔట్ చేసి బ్రేకిచ్చింది. ఆ కాసేపటికే ప్లిమ్మర్‌ను ఆశా శోభన డగౌట్‌కు పంపింది. కెప్టెన్ సోఫీ డెవినె(57 నాటౌట్) జతగా అమేలియా ఖేర్(13) ధనాధన్ ఆడింది. వీళ్లిద్దరి జోరుతో 7కు పైగా రన్‌రేటుతో పరుగులు వచ్చాయి. ప్రమాదకరంగా మారుతున్న ఈ జంటను రేణుకా సింగ్ విడదీసింది. 15వ ఓవర్లో సోఫీ వరుసగా రెండు ఫోర్లు కొట్టడంతో స్కోర్ 100 దాటింది. బ్రూక్ హల్లిడే(16) అండగా గేర్ మార్చిన సోఫీ డెత్ ఓవర్లలో డబుల్స్, ఫోర్లతో చెలరేగింది.

నాలుగో వికెట్‌కు 46 పరుగులు జోడించడంతో న్యూజిలాండ్ 4 వికెట్ల నష్టానికి160 పరుగులు చేసింది. టీమిండియా బౌలర్లు రేణుకా సింగ్‌కు రెండు, అరుంధతి రెడ్డి, శోభనకు ఒక్కో వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సోఫీ డివైన్‌కు లభించింది. 6న జరిగే రెండో లీగ్ మ్యాచ్‌లో టీమిండియా జట్టు పాకిస్తాన్‌తో తలపడనుంది.

స్కోర్‌బోర్డు...

న్యూజిలాండ్ మహిళల ఇన్నింగ్స్: బేట్స్ (సి)శ్రేయాంక పాటిల్ (బి)అరుంధతి రెడ్డి 27, ప్రిమ్మిర్ (సి)స్మృతి మంధాన (బి)శోభన 34, అమెలీ కెర్ర్ (సి)పూజ వస్త్రాకర్ (బి)రేణుక సింగ్ 13, సోఫీ డివైన్ (నాటౌట్) 57, హల్లిడే (సి)స్మృతి మంధాన (బి)రేణుక 16, గ్రీన్ (నాటౌట్) 5, అదనం 8. (20ఓవర్లలో 4వికెట్ల నష్టానికి) 160పరుగులు. **వికెట్ల పతనం:** 1/67, 2/67, 3/99, 4/145 **బౌలింగ్:** పూజ వస్త్రాకర్ 1-0-9-0, రేణుక సింగ్ 4-0-27-2, దీప్తి శర్మ 4-0-45-0, అరుంధతి రెడ్డి 4-0-28-1, శోభన 4-0-22-1, శ్రేయాంక పాటిల్ 3-0-25-0.

ఇండియా మహిళల ఇన్నింగ్స్: మంధాన (సి)గ్రీన్ (బి)కార్సన్ 12, షెఫాలీ (సి అండ్ బి)కార్సన్2, హర్మన్‌ప్రీత్ (ఎల్‌బి)మెయిర్ 15, రోడ్రిగ్స్ (సి)గ్రీన్ (బి)తహుహు 13, రీచా ఘోష్ (సి)సోఫీ (బి)తహుహు 12, దీప్తి (సి)సోఫీ (బి)తహుహు 13, అరుంధతి (సి)బేట్స్ (బి)మెయిర్ 1, పూజ (బి)అమెలీ కెర్ర్ 8, శ్రేయాంక (సి)మొలి (బి)మెయిర్ 7, శోభన (నాటౌట్) 6, రేణుక (సి)సోఫీ (బి)మెయిర్ 0, అదనం 13. (19ఓవర్లలో ఆలౌట్) 102పరుగులు. **వికెట్ల పతనం:** 1/11, 2/28, 3/42, 4/55, 5/70, 6/75, 7/88, 8/90, 9/102, 10/102 **బౌలింగ్:** జెస్ కెర్ర్ 3-0-13-0, కార్సన్ 4-0-34-2, మెయిర్ 4-0-19-4, అమెలియా కెర్ర్ 4-0-19-1, తహుహు 4-0-15-3.

మెరిసిన లబా

వెస్టిండీస్‌పై దక్షిణాఫ్రికా ఘన విజయం

దుబాయ్:: ఐసిసి మహిళల టి20 ప్రపంచ కప్ తొలి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జట్టు మాజీ ఛాంపియన్ వెస్టిండీస్‌పై ఘన విజయం సాధించింది. వెస్టిండీస్‌పై 10 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించిన దక్షిణాఫ్రికా టైటిల్ వేటను ఘనంగా మొదలెట్టింది. శుక్రవారం దుబాయ్ క్రికెట్ స్టేడియంలో తొలుత బంతితో కరీబియన్లను వణికించిన సఫారీలు.. ఆ తర్వాత బ్యాటుతో బాదేశారు. ఓపెనర్లు లారా వొల్వార్ట్(59 నాటౌట్), తంజిమ్ బిట్స్(57 నాటౌట్), అర్ధ శతకాలతో చెలరేగారు. మెగా టోర్నీలో అద్భుత రికార్డు కలిగిన విండీస్ బౌలర్లను ఉతికేస్తూ అజేయంగా జట్టును విజయ తీరాలకు చేర్చారు. ఈ ఇద్దరి విధ్వంసంతో సఫారీలు వరల్డ్ కప్‌లో అదిరే బోణీ కొట్టారు. టాస్ నెగ్గి బ్యాటింగ్‌కు కరీబియన్ జట్టును తక్కువ స్కోర్‌కే కట్టడి చేసింది. అనంతరం 119 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని సఫారీ జట్టు ఆడుతూ పాడుతూ ఛేదించింది. దీంతో గ్రూప్-బిలో దక్షిణాఫ్రికా రెండు పాయింట్లతో మెరుగైన రన్ రేటు సొంతం చేసుకోగా.. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ లబాకు లభించింది.

తిప్పేసిన లబా...

టాస్ ఓడిన వెస్టిండీస్‌కు ఆదిలోనే షాక్. 15 పరుగులకే ఆల్‌రౌండర్ మరిజానే కాప్(2/14) ఓపెనర్ హేలీ మాథ్యూస్(10)ను బోల్తా కొట్టించింది. ఆ తర్వాత బంతి అందుకున్న నొన్కులులెకో లబా(4/29) మరో ఓపెనర్ క్వియానా జోసెఫ్(4)ను బౌల్డ్ చేసి విండీస్‌ను ఒత్తిడిలో పడేసింది. అయితే.. స్టఫానీ టేలర్(44), విధ్వంసక ఆల్‌రౌండర్ డియాంద్ర డాటిన్ (13)లు ధనాధన్ ఆడి జట్టును ఆదుకున్నారు. కానీ.. మరిజానే మరోసారి జట్టుకు బ్రేక్‌నిస్తూ డాటిన్‌ను వెనక్కి పంపింది. దాంతో.. 62 పరుగులకే విండీస్ సగం వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో టేలర్, జైదా(15 నాటౌట్)లు బౌండరీలతో విరుచుకుపడి గౌరవప్రదమైన స్కోర్ అందించారు.

ముంబయికి ఆధిక్యత

రెస్టాఫ్ ఇండియా 416ఆలౌట్

లక్నో: ఇరానీకప్‌లో ముంబయి జట్టుకు 121పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యత లభించింది. ఓవర్‌నైట్ స్కోర్ 4వికెట్ల నష్టానికి 289పరుగులతో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన రెస్టాఫ్ ఇండియా జట్టు 416పరుగులకు ఆలౌటైంది. అభిమన్యు ఈశ్వరన్(191) తృటిలో డబుల్ సెంచరీని, ధృవ్ జురెల్(93) సెంచరీలను మిస్ చేసుకున్నారు. వీరిద్దరి నిష్క్రమణ తర్వాత లోయర్ ఆర్డర్ బ్యాటర్స్ నిరాశపరిచారు. ముంబయి బౌలర్లలో శామ్ ములానీ, తనుష్ కోటియన్‌కు మూడేసి, మోహిత్ అవస్థికి రెండు వికెట్లు దక్కాయి. దీంతో ముంబయి జట్టుకు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యతను సంపాదించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ముంబయి జట్టు శుక్రవారం నాల్గోరోజు ఆట ముగిసే సమయానికి 6వికెట్ల నష్టానికి 153పరుగులు చేసింది. ఓపెనర్ పృథ్వీ షా(76) రాణించినా.. కెప్టెన్ రహానే(9), శ్రేయస్ అయ్యర్(8) నిరాశపరిచారు. తొలి ఇన్నింగ్స్‌లో డబుల్స్ సెంచరీతో మెరిసిన సర్ఫరాజ్ ఖాన్(9), తనుష్ కొటియన్(20) క్రీజ్‌లో ఉన్నారు. నాల్గోరోజు ఆట ముగిసేసరికి ముంబయి జట్టు ఇప్పటికే 274పరుగుల ఆధిక్యతలో ఉంది. రెస్టాఫ్ ఇండియా బౌలర్లు శరాణ్ జైన్‌కు నాలుగు, మానవ్‌కు రెండు వికెట్లు దక్కాయి.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68